# నినాదం

నిఖార్సైన జర్నలిజం







హైదరాబాద్ | 28 అక్టోబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00








శుభాకాంక్షలతో... సిఎండి &ఎడిటర్

నినాదం

నిఖార్సైన జర్నలిజం









# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?
# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్ధాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్ధాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?




మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలొవెరా లాంటి సహజ పదార్ధాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

## గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రొటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?







సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆంద్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, అక్టోబర్ 28, 2025 | సంపుటి - 22 | సంచిక 36 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఢిల్లీలో రోజురోజుకూ

## క్షీణిస్తున్న గాలి నాణ్యత



- తీవ్రమైన వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు
- ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు

**న్యూఢిల్లీ, నినాదం:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ`ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది.

6

## దిగివస్తున్న బంగారం ధరలు

### రూ. 1140 తగ్గుదల




**హైదరాబాద్, (నినాదం):** ఊహించినట్టుగానే సోమవారం ట్రేడిరగ్ ప్రారంభంలోనే బంగారం ధరలు మరింతగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్‌లల్లో పసిడి ధరల తగ్గుదల, అమెరికా`చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, డాలర్ బలపడుతుండటం వెరసి మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో నేడు ట్రేడిరగ్ మొదట్లో పసిడి ధరలు తగ్గాయి.

6

డిజిటల్ అరెస్ట్‌లపై

## సుప్రీం ఆందోళన

ప్రణాళిక రూపొందించాలని సిబిఐకి ఆదేశం



**న్యూఢిల్లీ, నినాదం:** డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది.

## డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

- అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి
- ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, నినాదం:** ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు.

## 4 రోజులు భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



2

**హైదరాబాద్,అక్టోబర్27(నినాదం):** తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

## సుప్రీం తదుపరి సిజెగా జస్టిస్ సూర్యకాంత్

### కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్



**న్యూఢిల్లీ,అక్టోబర్27(నినాదం):** సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక ప్రక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు.

2

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

- త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్




**న్యూఢిల్లీ,అక్టోబర్27(నినాదం):** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడిరచారు. రెండో విడతలో

▸▸తరువాయి 2లో..

2

రష్యా చమురు విషయంలో

## అమెరికా ద్వంద్వ వైఖరి

- ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కోవిధానం
- కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్



2

**కౌలాలంపూర్,అక్టోబర్27(నినాదం):** రష్యా చమురు విషయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తప్పుబట్టారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో ఒక్కో దేశం పట్ల ఒక్కో విధంగా వ్యవహరిస్తుండడాన్ని తప్పుబట్టారు. 'సెలక్టివ్'గా నిబంధనలు వర్తింపజేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. నీతులు చెప్పేవారు ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారంటూ ఆసియాన్ సదస్సులో ఆయన వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ట్రంప్ సర్కారు 25 శాతం సుంకం విధిస్తున్న సంగతి తెలిసిందే. చమురు కొనుగోళ్లను నిలిపివేయాలని భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. అదే సమయంలో ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, యూరప్ మాత్రం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం.

## దూసుకొస్తున్న మొంథా తుఫాన్

- సిఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్
- అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు
- మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



5

## పరకామణి చోరీకేసులో కీలక పరిణామం

- సిఐడి దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు
- టీటీడీ బోర్డు, అధికారుల పాత్రపై కూడా దర్యాప్తు
- ప్రధాన నిందితుడు రవికుమార్ ఆస్తులపై ఎసిబి దర్యాప్తు

**అమరావతి, నినాదం:** తిరుమల పరకామణిలో చోరీకి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం వ్యవహారం పై దర్యాప్తు చేయాలని సీఐడీని ఆదేశించింది. డైరెక్టర్ జనరల్ స్థాయికి తగ్గని అధికారిని ఐవోగా నియమించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.

# సిండికేట్లకే దక్కిన లకిక్కు!?

మెజార్టీ షాపులు వారికే కైవసం

- వందల్లో దరఖాస్తులు.. ఒకట్రెండు దక్కడంతో కొన్ని గ్రూపుల్లో నిరాశ
- ఒకే ఒక్క దరఖాస్తు.. ఇల్లందు కుర్రాడికి తగిలిన జాక్ పాట్
- డ్రాలో వచ్చిన వారికి దళారుల ఎర! షాపు డిమాండ్ ని బట్టి ఆఫర్లు?
- కలెక్టర్ సమక్షంలో సజావుగా ముగిసిన మద్యం షాపుల టెండర్ల డ్రా
- డిసెంబరు 1 నుండి కొత్త మద్యం పాలసీ..రెండేండ్ల పాటు కొత్త వ్యాపారులు

అంతా ప్లాన్ ప్రకారమే సిండికేట్లు తమ పంథా కొనసాగించారు. గ్రూపులుగా ఏర్పడి ఒక్కో మద్యం షాపునకు పదుల సంఖ్యలో దరఖాస్తులు చేసి ఎట్టకేలకూ సక్సెస్ ఫుల్ గా చేజిక్కించుకున్నారు. కొన్ని గ్రూపులు మాత్రం వందల సంఖ్యలో దరఖాస్తులు దాఖలు చేసినా ఒకట్రెండు డ్రాలో దక్కడంతో తీవ్ర నిరాశ చెందారు. అయితే ఇల్లందుకు చెందిన యువకుడు వేసిన ఒకే ఒక్క దరఖాస్తు డ్రాలో తగలడంతో అతని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. షాపులు సక్కించుకున్న వారితో దళారులు రంగంలోకి దిగి బేరసారాలు దిగినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. షాపు డిమాండ్ ని బట్టి ఆఫర్లు ఇస్తూ తమ వైపునకు లాక్కునే పనిలో సిండికేట్లు బిజీ అయ్యారన్న వార్తలు వినిపిస్తున్నాయి. కొత్తగూడెం క్లబ్ లో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి ఎస్.జానయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలో ఉన్న 88 మద్యం షాపులకు గాను 3922 దరఖాస్తులు దాఖలు కాగా, సోమవారం వీటికి డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తుదారులు అధిక సంఖ్యలో పాల్గొనగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ ప్రక్రియ ప్రశాంతంగా ముగియగా, డిసెంబరు 1 నుండి కొత్త మద్యం పాలసీ అమలులోకి రానున్నది. రెండు సంవత్సరాల పాటు షాపులు నిర్వహించనున్నారు.



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్27(నినాదం)**

**వందల్లో దరఖాస్తులు.. ఒకట్రెండు దక్కడంతో కొన్ని గ్రూపుల్లో నిరాశ..**

రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారులు, ఎప్పటి నుంచో మద్యం వ్యాపారంలో ఉన్న వారితో పాటుగా ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, నల్గొండ తదితర జిల్లాల నుండి, ఏపీ నుండి కూడా కొందరు ఈ మద్యం షాపులకు దరఖాస్తులు చేశారు. అయితే ఖమ్మానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దాదాపు 154 దరఖాస్తులు దాఖలు చేయగా, కేవలం 4 షాపులు డ్రాలో రావడంతో నిరాశ చెందారు. భద్రాచలం పట్టణానికి చెందిన కొందరు సిండికేట్ గా ఏర్పడి దాదాపు 182 దరఖాస్తులు చేయగా, వారికి మంచి డిమాండ్ ఉన్న 7 షాపులు దక్కడంతో ఫుల్ ఖుషీగా ఫీలయ్యారు. ఇలా జిల్లాలో డిమాండ్ ఉన్న మద్యం దుకాణాలకు

▸▸తరువాయి 2లో..

తక్కువ వ్యయంతో

# ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

- ప్రభుత్వం పరిశీలనలో ఉందన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సుందిల్లా లింక్‌తో 12 శాతం వ్యయం తగ్గే అవకాశం
- సుమారు రూ.1,600 కోట్లు ఆదా : మంత్రి




**హైదరాబాద్,అక్టోబర్27(నినాదం):**

2

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశర చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

## బిఆర్ఎస్ చర్చిల్లో ప్రచారం

- నిబంధనల ఉల్లంఘనలతో మోసం
- ఆధారాలతో ఇసికి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్,అక్టోబర్27(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణెశిష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టిలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్టే.. ఇప్పుడు కూడా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో..

## మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

- బిజెపి స్కూల్లో శిక్షణ పొందిన రేవంత్
- బిఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది
- మేమూ కొన్ని పొరపాట్లు చేసినా.. మేలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

2



## నాలుగు రోజులు భారీ వర్షాలు

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడిరచాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడిరట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్‌ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002`2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్`2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ ప్రక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవుతుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

## రష్యా చమురు విషయంలో అమెరికా ద్వంద్వ వైఖరి

ఈ నేపథ్యంలో ఆసియాన్ సదస్సులో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియోతో భేటీ అనంతరం జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు సరఫరా గొలుసులు క్షీణిస్తున్నాయని, మరోవైపు ఇంధన మార్కెట్లు కుచించుకుపోతున్నాయని జైశంకర్ అన్నారు. మరోవైపు టెక్నాలజీ, సహజ వనరుల కోసం పోటీ వంటి కఠిన సమయాన్ని ప్రపంచం చూస్తోందని పేర్కొన్నారు. మార్కెట్‌లో నెలకొన్న అసాధారణ పరిస్థితుల కారణంగా ఇంధన వాణిజ్యం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో కొందరికి మాత్రమే నిబంధనలు వర్తింపజేయడం, ఇతరులకు నీతులు చెప్పేవారు వాటిని పాటించడం లేదంటూ పరోక్షంగా ట్రంప్ సర్కారుకు జైశంకర్ చురకలటించారు. అంతకుముందు మార్క్ రూబియోతో సమావేశమైన ఆయన ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు.

## తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

సుమారు రూ.1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొ?న్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడిరచారు. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెల్‌లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్ హౌస్ 30మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు.విద్యుత్ వినియోగం తగ్గి,నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర క్యాబినెట్ ముందుకు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు, హైదరాబాదుకు తాగునీరు సరఫరా అందించడమ తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.




## మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

**హైదరాబాద్,అక్టోబర్27(నినాదం):**

రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బడ్జెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్`బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారని ఫైర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారాని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్‌లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.

## బిఆర్ఎస్ చర్చిల్లో ప్రచారం

బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పొంగనాలు కొడుతున్నారాని ఫైర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుందని.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజాయితీగా ఎన్నికల్లో గెలిస్తే హర్షిస్తామని.. బీఆర్ఎస్ నేతలు సునీత మంచి కోసం పని చేయాలన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణెలిష్ మాట్లాడుతూ.. 'ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం సరికాదు. చర్చిలలో ప్రచారం చేయడం తప్పు. పోల్ స్లిప్స్ పంచితే చర్యలు తీసుకోవాల్సిందే. జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దొంగ దారిలో గెలిస్తే చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరించారు.

## తాగొచ్చి వేధించే భర్త

**మెడకు తాడు బిగించి కడతేర్చిన భార్య**
**దర్యాప్తులో వెల్లడైన మీర్‌పేట మర్డర్ కేసు**

**హైదరాబాద్,అక్టోబర్27(నినాదం):**

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న అనుమానాస్పద మరణం కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. భర్తను తానే గొంతు బిగించి చంపినట్లు భార్య ఒప్పుకుంది. భర్త ప్రతీ రోజూ తాగి వచ్చి హింసిస్తుండటంతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిపింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అక్టోబర్ 20వ తేదీన ప్రగతి నగర్ కాలనీ, జిల్లెలగూడకు చెందిన అలంపల్లి సత్యమ్మ అనే మహిళ తన పెద్ద కుమారుడు అలంపల్లి విజయ్ కుమార్ (42) అనుమానాస్పద స్థితిలో చనిపోయాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్య కోణంలో కూడా విచారణ చేశారు. పోస్టుమార్టం రిపోర్టులో మెడపై లిగేచర్ గుర్తులు కనిపించడంతో హత్య అనుమానం నిజమైంది. ఈ నేపథ్యంలోనే మృతుడి తమ్ముడు అలంపల్లి విజయ్ భాస్కర్ తన అన్న మరణానికి అన్న భార్య అలంపల్లి సంధ్య కారణమని పోలీసులకు తెలిపాడు. మర్డర్ గురించి ఆమే తనకు స్వయంగా చెప్పిందని అన్నాడు. దీంతో పోలీసులు సోమవారం సంధ్యను అరెస్ట్ చేశారు. విచారణలో సంధ్య తెలిపిన వివరాల ప్రకారం.. భర్త మద్యం మత్తులో తరచూ ఆమెను కొట్టేవాడు. ఇతరులతో సంబంధం అంటకట్టి వేధించేవాడు. అక్టోబర్ 19వ తేదీ రాత్రి విజయ్ కుమార్ మద్యం మత్తులో ఇంటికి వచ్చాడు. సంధ్యతో గొడవపెట్టుకున్నాడు. తీవ్ర ఆగ్రహానికి గురైన సంధ్య చున్నీతో భర్త గొంతు బిగించి చంపింది. మర్డర్ కేసు నుంచి తప్పించుకోవడానికి భర్త అపస్మారక స్థితిలో ఉన్నట్లు నటించి ఆసుపత్రికి తీసుకెళ్లింది. వైద్యులు విజయ్ కుమార్ చనిపోయినట్లు ధ్రువీకరించారు. అతడి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. భర్తను హత్య చేయడానికి సంధ్య ఉపయోగించిన చున్నీ, తాడును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

## సిండికేట్లకే దక్కిన లకిక్కు!?

మొదటిపేజీ తరువాయి

సిండికేట్ గా ఏర్పడి అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసి మద్యం షాపులను కైవసం చేసుకున్నారు. ఇల్లందుకు చెందిన ఓ యువకుడు మూడు సార్లు ఒక్కో టెండర్ దాఖలు చేయాగా, ఈ సారి జాక్ పాట్ తగిలింది. అంతేకాకుండా పలువురు మహిళలకు సైతం షాపులు దక్కడంతో కేకలతో సంబురాలు చేసుకున్నారు.

దళారుల ఎర.. రూ.లక్షల్లో ఆఫర్లు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ కావడంతో 88 షాపులలో 44 ఎస్టీలకు కేటాయించారు. దీంతో వారి పేరున కొందరు దళారులు దరఖాస్తులు చేశారు. అయితే కొంతమంది సొంతంగా దరఖాస్తు చేసి షాపులు దక్కించుకోగా, వారికి పెట్టుబడి పెడతామంటూ కొందరు సిండికేట్ వ్యాపారులు బేరసారాలు చేస్తున్నట్లు వినికిడి. అంతా మేమే చూసుకుంటాం... మీకు ఏరియా డిమాండ్ ని బట్టి రూ.90లక్షల నుండి రూ.కోటిన్నర వరకు కూడా చెల్లిస్తామంటూ ఆఫర్లు ఇస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే వీరిలో చాలా మంది సిండికేట్ ని కాదని అటు ఎక్సైజ్ శాఖ మామూళ్లు, పొలిటికల్ ప్రెజర్స్, వివిధ సంఘాల నాయకుల ఒత్తిడి, బెల్టు షాపుల నిర్వహణ వంటి వాటిని తట్టుకుని వ్యాపారులు చేయడం సాధ్యం కాదని భావించి ఆఫర్లకు "ఓకే" చెబుతున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి.

సజావుగా ముగిసిన ప్రక్రియ..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు కోసం నిర్వహించిన డ్రా కార్యక్రమం సోమవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి, మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ విధానంలో డ్రా నిర్వహించామని, ప్రతి దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటలకు ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ వివరించారు. ఎంపికైన అభ్యర్థులు నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్స్ ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్ట్ షాపులు, నకిలీ మద్యం తయారీ కేంద్రాలపై ప్రత్యేక దాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరంచంద్, సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093,

**అనుబంధము-4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు కంపెనీ యొక్క అధీకృత అధికారి అయిన సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులు పూర్తి అయిన తరువాత నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలిసిందిగా డిమాండ్ నోటీసు జారిచేసినారు. రుణగ్రహీతలు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు మరియు ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సంగం రాజశేఖర్ .....రుణగ్రహీత 2. శ్రీమతి సంగం అన్నపూర్ణ .....సహ రుణగ్రహీత 2-5-1-బి, పెద్ద వాల్గోట్, పెద్ద వాల్గోట్ సిరికొండ నిజామాబాద్, పెద్ద వాల్గోట్ సిరికొండ నిజామాబాద్, రూరల్,సిర్కొండ, ఇండియా, భారతదేశం-503165. **లోన్ ఖాతా నం. AP-WGL-NZBD-A000000267** | 17.06.2025 Rs.7,86,148/- | 25-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) :** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా భీమ్‌గల్, జిల్లా పరిషత్ నిజామాబాద్ జిల్లా, మండల పరిషత్ సిరికొండ, గ్రామ సచివాలయం పెద్దవాల్‌గట్, నిజామాబాద్ జిల్లా, సిరికొండ మండలం పెద్దవాల్‌గట్ గ్రామంలో గల జి.పి. డి.నం. (2-5/1/బి) గల ఖాళీ స్థలంతో పాటు ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్డ్ నివాస ఇల్లు యావత్తు. ఆర్‌సిసి రూఫ్డ్ బిల్టప్ ఏరియా 647.83 చ.అ.లు., మొత్తం సైట్ విస్తీర్ణం 1983.33 చ.అ.లు. లేదా 220.37 చ.గ.లు లేదా 184.32 చ.మీ.లు. **సరిహద్దులు: ఉత్తరం:** అబ్బనఓయిన గంగాధర్ ఇల్లు, **దక్షిణం:** జి.పి. రోడ్డు. **తూర్పు:** జి.పి. రోడ్డు. **పడమర:** సంఘం రంజిత్ కుమార్ ఇల్లు. | | |

తేది: 28.10.2025, ప్రదేశము : తెలంగాణ,
అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, అన్న శాలై, సైదాపేట్, చెన్నై-600015. CIN U65922TN2015PLC10093. ww.hindujahousingfinance.com

**డిమాండ్ నోటీసు**

మీరు అనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సదుపాయములపై గృహరుణాలు/ రుణం HHFL నుండి పొందియున్నారు. అనంతరం బకాయి తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీ రుణము/లను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు. కావున రావలసిన బకాయిలు వసూలు చేసుకొనుటకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు పంపగా, అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినవి. కావున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం ప్రత్యామ్నాయ సేవలుగా నోటీసులోని విషయములను ప్రచురించడమైనది.
రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, రావలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం వివరములు క్రింది విధంగా ఉన్నవి

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ LAN/రుణ మొత్తం/ బ్రాంచ్ | NPA తేది | డిమాండ్ నోటీసు తేది & రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **1) ఎంఎస్ కొట్టగట్టు లావణ్య ...రుణగ్రహీత 2) శ్రీ కొట్టగట్టు కోటేశ్వర్ ...సహ-రుణగ్రహీత,** ఇం.నెం.3-28/1, ఊకల్, ఊకల్, గీసుగొండ అర్బన్, గీసుగొండ, తెలంగాణ, ఇండియా-506330. మరియు ఇం.నెం.5-23, ఊకల్ (గ్రామం) గీసుగొండ (మండలం) వరంగల్ (జిల్లా), గీసుగొండ అర్బన్, గీసుగొండ, తెలంగాణ, ఇండియా-506330, **రుణ మొత్తం : రూ. 5,00,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000916.** | 06-10-2025 | 16-10-2025 09-10-2025 నాటికి **రూ.5,00,240/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రార్, వరంగల్ జిల్లా, గీసుకొండ మండలం, ఊకల్ గ్రామం వద్ద గల మొదటి అంతస్తు, 358 చ.అ.లకు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 237 చ.అ.లకు ప్లింత్, ఆర్‌సిసి రూఫ్ 62.00 చ.గ.ల విస్తీర్ణం జి.పి.హెచ్.నెం.5-23 గల ఖాళీ స్థలంతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు గల ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ భవనము. సరిహద్దులు : తూర్పు : దనకంటి పుల్లచారి యొక్క ఇల్లు, పడమర : 15' వెడల్పు రోడ్, ఉత్తరం : 10' వెడల్పు రోడ్, దక్షిణం : దనకంటి బిక్షపతి ఇల్లు. | | |
| 2 | 1) శ్రీ అశోక్ రవిరాకుల ...రుణగ్రహీత 2) శ్రీమతి రవిరాకుల స్నేహలత...సహ-రుణగ్రహీత ఇం.నెం.4-33/1 పైడిపల్లె, పైడిపల్లె, పైడిపల్లె వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506006 మరియు ఇం.నెం.47-4-53, పైడిపల్లి గ్రామం వరంగల్ మండలం మరియు జిల్లా, వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506002. **రుణ మొత్తం రూ. 9,00,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000882.** | 06-10-2025 | 16-10-2025 09-10-2025 నాటికి **రూ.9,12,365/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** హన్మకొండ జిల్లా, హన్మకొండ ఎస్ఆర్‌వో పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు వరంగల్ జిల్లా, వరంగల్ మండలం, పైడిపల్లి గ్రామం వద్ద గల 334.00 చ.అ.ల ప్లింత్ ఏరియా ఎసి షీట్స్ కలిగియుండి 361.33 చ.గ.లు లేదా 302.10 చ.మీ.ల మొత్తం విస్తీర్ణం 63.33 చ.గ.ల కామన్ ప్యాసెజ్ ఏరియా (ముగ్గురు వ్యక్తులు ఉపయోగించే 190.00 చ.గ.ల. మొత్తం ఉమ్మడి ప్యాసెజ్ విస్తీర్ణంలో) 298.00 చ.గ.లు లేదా 224.7 చ.మీ.ల విస్తీర్ణం జిడబ్ల్యుఎంసి ఇం.నెం.47-4-53/బి (పాత నెం.47-4-53 (భాగము)) గల ఖాళీ స్థలంతో ప్రస్తుతమున్న ఎసి షీట్ రూఫ్ ఇల్లు యావత్తు. సరిహద్దులు : తూర్పు : ఆర్. ప్రసాద్ భూమి, పడమర : ఆర్. యాకుబ్/ సిక్స్ పార్టీకి కేటాయించిన ఇం.నెం.47-5-53 (భాగము), ఉత్తరం : పార్టీ నెం.లు : 3, 6, 7 కొరకు ఉపయోగించబడే 8'-0" వెడల్పు కామన్ ప్యాసెజ్ మరియు ఆతరువాత ప్రభాకర్ & సోదరుల భూమి, దక్షిణం : ప్రసాద్ & సోదరుల భూమి. | | |
| 3 | 1) శ్రీమతి అనిత ఇత ...రుణగ్రహీత 2) శ్రీ ఇత రాజు ...సహ-రుణగ్రహీత, ఇం.నెం.5-97 ఊరుగొండ, ఊరుగొండ, హన్మకొండ మండలం ఊరుగొండ గ్రామం, రూరల్, ఆత్మకూర్, తెలంగాణ, ఇండియా-506342 మరియు ఇం.నెం.5-97, ఊరుగొండ గ్రామం హనమకొండ మండలం హనమకొండ జిల్లా, రూరల్, హనమకొండ మండలం, తెలంగాణ, ఇండియా- 506342, **రుణ మొత్తం : రూ.10,00,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000767.** | 06-10-2025 | 16-10-2025 09-10-2025 నాటికి **రూ.9,97,933/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** హన్మకొండ జిల్లా, పరకాల ఎస్ఆర్‌వో పరిధిలో తెలంగాణ- 506342, టి.ఎస్. హన్మకొండ జిల్లా, పిన్-506342, దామేర మండలం, ఊరుగొండ గ్రామం, వార్డు నెం.5, 673.00 చ.అ.ల ఎంటి రూఫ్ ప్లింత్ ఏరియా, డోర్ నెం.జి.పి.హెచ్. నెం.5-97, నివాస భూమి, 283.12 చ.గ.లు లేదా 236.72 చ.మీ.ల విస్తీర్ణం గల ఎంటి రూఫ్ ఇల్లు, మరియు భూమి యావత్తు. సరిహద్దులు : తూర్పు : డి.నాగేష్, డి. స్వామి & డి. రమేష్ యొక్క ఇల్లు, ఇం.నెం.5-112, 5-112/1, పడమర : రోడ్, ఉత్తరం : పి. రవి ఖాళీ స్థలం, దక్షిణం : రోడ్డు. | | |
| 4 | **1) శ్రీ వీరన్న బత్తుల ...రుణగ్రహీత, 2) శ్రీ బత్తుల రమణ ...సహ-రుణగ్రహీత,** ఇం.నెం. 1-67/16/4, కిష్టాపురం, కేసముద్రం, రూరల్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 506112. మరియు ఇం.నెం.1-67/16/4, సర్వే నెం. 229/11/1/1/1 కేసముద్రం- స్టేషన్ (మండలం) మహబూబాబాద్ (జిల్లా), కేసముద్రం, మెట్రో వరంగల్, తెలంగాణ, ఇండియా- 506112, **రుణ మొత్తం : రూ.7,30,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000581** | 06-10-2025 | 16-10-2025 09-10-2025 నాటికి **రూ.6,86,227/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ మరియు మహబూబాబాద్ ఎస్ఆర్‌వో పరిధిలో మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం స్టేషన్ & మండలం వద్ద సర్వే నెం.229/11/1/1/1 లో 123.74 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడి ఇం.నెం.1-67/16/4తో గల ఆర్‌సిసి భవనము మరియు భూమి యావత్తు. సరిహద్దులు : తూర్పు : వల్లెపు భద్రమ్మ ఇల్లు, పడమర : గండికోట స్వరూప ఇల్లు, ఉత్తరం : కెనాల్ రోడ్, దక్షిణం : జి.పి. రోడ్డు. | | |
| 5 | **1) శ్రీ సింగరపు సతీష్ ...రుణగ్రహీత 2) శ్రీమతి సింగరపు స్వప్న ...సహ-రుణగ్రహీత,** ఇం.నెం.3-3 చెర్లపాలెం తొర్రూర్ వరంగల్, చెర్లపాలెం, వరంగల్, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, ఇండియా-506163 మరియు ఇం.నెం. 3-3/1 చెర్లపాలెం గ్రామం, తొర్రూర్ మండలం, మహబూబాబాద్ జిల్లా, చెర్లపాలెం, తొర్రూర్, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, ఇండియా-506163, **రుణ మొత్తం: రూ.8,40,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000492.** | 06-10-2025 | 15-10-2025 09-10-2025 నాటికి **రూ.7,82,256/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** మహబూబాబాద్ ఎస్ఆర్‌వో పరిధిలో తెలంగాణ, మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, చెర్లపాలెం గ్రామం వద్ద గల నివాస డోర్ నెం.3-3/1 గల భూమి యొక్క 186.31 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావత్తు. **సరిహద్దులు : తూర్పు** : 15' ప్రతిపాదిత రోడ్డు, **పడమర** : మోతే గోవర్ధన్ ఇల్లు, **ఉత్తరం** : సింగారం రోషయ్య ఇల్లు, **దక్షిణం** : 40'-0" ప్రతిపాదిత రోడ్డు. | | |
| 6 | **1) శ్రీ కటిక సంపత్ ...రుణగ్రహీత 2) శ్రీమతి కటిక హర్షిత** ...సహ-రుణగ్రహీత, ఇం.నెం.2-23, చౌడారం, చల్లకోడూర్, వరంగల్, జనగాం, ఆంధ్ర ప్రదేశ్ 506167, జనగాం, మెయిన్ రోడ్ దగ్గర, గ్రామీణ, వరంగల్, తెలంగాణ, ఇండియా- 506167. మరియు జి.పి. ఇంటి నెం.1-78/2, చౌడారం గ్రామం, జనగాం మండలం, జనగాం జిల్లా, తెలంగాణ, ఇండియా- 506167. **రుణ మొత్తం: రూ.6,50,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000388.** | 06-10-2025 | 15-10-2025 09-10-2025 నాటికి **రూ.5,88,990/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** జనగామ ఎస్ఆర్‌వో పరిధిలో తెలంగాణ- 506167, జనగామ జిల్లా, జనగామ మండలం, చౌడారం గ్రామపంచాయతీ చౌడారం గ్రామం వద్ద గల ఇం.నెం.1-78/2, నివాస భూమి (అసిస్‌మెంట్ నెం.437) 258-39 చ.గ.లు / 216-01 చ.మీ.ల విస్తీర్ణం 739-40 చ.అ.ల బిల్టప్ ఏరియాతో నిర్మించబడిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావత్తు. **సరిహద్దులు : తూర్పు** : ఎర్ర ఆంజనేయులు ఇల్లు మరియు 11' వెడల్పు రోడ్, **పడమర** : కర్ల వసంత ఇల్లు, **ఉత్తరం** : గజ్జుల యాదయ్య ఇల్లు, **దక్షిణం** : ప్రభుత్వ పాఠశాల. | | |
| 7 | 1) శ్రీ సత్యనారాయణ గాజుల ...రుణగ్రహీత 2) శ్రీమతి జయలక్ష్మి గాజుల ...సహ-రుణగ్రహీత ఇం.నెం.3-166/8, భూపాలపల్లి, భూపాలపల్లి, భూపాలపల్లి, సెమిఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా -506169. **రుణ మొత్తం : రూ.15,00,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/WRNG/A000000311** | 06-10-2025 | 16-10-2025 09-10-2025 నాటికి **రూ.20,93,257/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** జయశంకర్‌పల్లి భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి గ్రామం & మండలం వద్ద గల సర్వే నెం.317/ఏ లో 93.33 చ.గ.లు లేదా 78.036 చ.మీ.ల విస్తీర్ణం, ఇం.నెం.3-166/8 గల ఖాళీ స్థలం ఇల్లు, **సరిహద్దులు : తూర్పు** : బసని శ్యామ్ కుమార్ ప్లాట్, **పడమర** : ఆర్.వేణుగోపాల్ రెడ్డి ప్లాట్, **ఉత్తరం** : నగర పంచాయతీ రోడ్, **దక్షిణం** : మసీదు ప్రహారీగోడ. | | |
| 8 | 1) శ్రీ మాధవ్ తనుగుల ...రుణగ్రహీత 2) శ్రీమతి లలిత తనుగుల ..సహ రుణగ్రహీత, ఇం.నెం.4-100/1, శివాలయం వీధి, పెరుమాండ్ల సంకీస, మెయిన్ రోడ్, రూరల్, కురవి, తెలంగాణ, ఇండియా-506381. మరియు ఇం.నెం.4-100/1, పెరుమాండియాసంకీస, మెయిన్ రోడ్, రూరల్, డోర్నకల్, తెలంగాణ, ఇండియా- 506381, **రుణ మొత్తం : రూ.8,10,000/- రుణ దరఖాస్తు నెం. AP/WGL/KMAM/A000000365** | 06-10-2025 | 15-10-2025 09-10-2025 నాటికి **రూ.8,27,496/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** సూర్యాపేట జిల్లా, చివ్వేంల మండలంలోని ఎ.సి. క్యాట్ మున్య నాయక్ తండా రెవెన్యూ గ్రామంలో 225.00 చ.అ.లు మరియు ఆర్‌సిసి 299.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 357.77 చ.గ.లు- 299.13 చ.మీ.ల విస్తీర్ణం, ప్లాన్ ప్రకారం మొత్తం విస్తీర్ణం కలిగియుండి నెం.3-391 గల కూలగొట్టిన మరియు కొత్తగా నిర్మించబడిన ఇల్లు యావత్తు. **సరిహద్దులు : తూర్పు** : 12'-0" రోడ్డు, **పడమర** : ధరావత్ బిక్షం ఇల్లు, **ఉత్తరం** : ధరావత్ కోట ఇల్లు, **దక్షిణం** : కె. వెంకన్న ఇల్లు. | | |
| 9 | 1) శ్రీ దారావత్ కృష్ణ ..రుణగ్రహీత 2) శ్రీమతి ధరావత్ అచ్చమ్మ ..సహ-రుణగ్రహీత ఇం.నెం.11-86 మున్యానాయక్ తాండా, చివ్వేంల మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, ఇండియా- 508213 మరియు ఇద్దరి నివాసం : అసిస్మెంట్ నెం.391, ఇం.నెం.3-391, మున్యానాయక్ తాండా, చివ్వేంల మండలం, సూర్యపేట జిల్లా, తెలంగాణ, ఇండియా- 508213. **రుణ మొత్తం: రూ.5,00,000/- రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000107.** | 06-10-2025 | 15-10-2025 10-10-2025 నాటికి **రూ.4,83,722/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** సూర్యాపేట జిల్లా, చివ్వేంల మండలంలోని ఎ.సి. క్యాట్ మున్య నాయక్ తండా రెవెన్యూ గ్రామంలో 225.00 చ.అ.లు మరియు ఆర్‌సిసి 299.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 357.77 చ.గ.లు- 299.13 చ.మీ.ల విస్తీర్ణం, ప్లాన్ ప్రకారం మొత్తం విస్తీర్ణం కలిగియున్న భూమి, నెం.3-391 గల కూలగొట్టిన మరియు కొత్తగా నిర్మించబడిన ఇల్లు యావత్తు. **సరిహద్దులు : తూర్పు** : 12'-0" రోడ్డు, **పడమర** : ధరావత్ బిక్షం ఇల్లు, **ఉత్తరం** : ధరావత్ కోట ఇల్లు, **దక్షిణం** : 12'-0" వెడల్పు రోడ్. | | |
| 10 | 1) శ్రీమతి గండమల్ల సావిత్రి ..రుణగ్రహీత 2) శ్రీ గండమల్ల జానకిరాములు ...సహ-రుణగ్రహీత, ఇం.నెం.-1-77, తుంగతుర్తి, కేతేపల్లి, చర్చి సమీపంలో, అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508211 మరియు నివాసం : ఇం.నెం.3-64, తుంగతుర్తి గ్రామం, కేతేపల్లి మండలం, నల్గొండ జిల్లా. అర్బన్, తుంగతుర్తి , తెలంగాణ, ఇండియా- 508211, **రుణ మొత్తం : రూ. 11,50,000/- రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000056.** | 06-10-2025 | 15-10-2025 10-10-2025 నాటికి **రూ.11,39,426/-** |
| | **ఇంటరెస్ట్ కల్పించబడిన సంబంధిత సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** నల్లగొండ జిల్లాలోని కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి రెవెన్యూ గ్రామం ప్లాన్ ప్రకారం 176.00 చ.గ.లు లేదా 147.15 చ.మీ.ల విస్తీర్ణం కలిగియున్న భూమి, నెం.3-64 కూలగొట్టిన మరియు కొత్తగా నిర్మించి ఇంటి యావత్తు. **సరిహద్దులు : తూర్పు** : గండ్రమల్ల రాజు ఇల్లు, 10' వెడల్పు రోడ్, **పడమర** : బయ్యా దేవయ్య ఇల్లు, **ఉత్తరం** : కుకుట్ల నాగయ్య ఇల్లు, **దక్షిణం** : చింతమల్ల వెంకన్న ఇల్లు. | | |

కావున పైన తెలిపిన రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించాల్సిందిగా కోరడమైనది. లేనిచో సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం పైన తెలిపిన తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోనబడును.

**తేది : 28.10.2025, ప్రదేశం : తెలంగాణ,** సం/- అధీకృత అధికారి- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


## పదేళ్ల పాటు బందిపోట్ల లాగా తెలంగాణ దోపిడీ

### బావా,బామ్మర్దుల తీరుపై మండిపడ్డ అద్దంకి

**హైదరాబాద్,అక్టోబర్27(నినాదం):**

బావ, బామ్మర్దుల నస భరించాల్సిన దుస్థితి తెలంగాణ ప్రజలకు పట్టిందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్న పదేళ్లు బందిపోట్ల లాగా దోచుకున్నారని ఆయన విమర్శించారు. 'బీఆర్ఎస్ నాయకులు ఇంత దిగజారి మాట్లాడతారా? బీఆర్ఎస్ మంత్రులకు సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండే. బీఆర్ఎస్ మంత్రుల్లో వెన్నెముక ఎవరికీ లేకుండే. ముఖ్యమంత్రిపై ఎక్కువ మాట్లాడే దరిద్రులను హెచ్చరిస్తున్నా. ఆటో కార్మికులు చనిపోయిన రోజు బీఆర్ఎస్ నేతలు ఎక్కడ ఉన్నారు? మంత్రి వర్గాన్ని కించపరిచిన వారిపై కార్యాచరణ ప్రకటిస్తాం.' అంటూ అద్దంకి తిట్ల దండకం అందుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పారిపోయిన హరీశ్.. ఇప్పుడు అడ్లూరిని చూసి పారిపోయారని అద్దంకి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు అమ్మపాలు తాగి రొమ్ము గుద్దే రకం అంటూ ఆరోపించారు. సొంత మనిషి కవిత.. తనకి అన్యాయం జరిగిందని చెప్పినా పట్టించుకోవడం లేదని అద్దంకి అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ ను ప్రజలు గెలిపించడం.. తెలంగాణను దోచుకోవడానికి బీఆర్ఎస్ పార్టీకి లైసెన్స్ ఇచ్చినట్టు అయింది అని అద్దంకి తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఇక, క్రియాశీల రాజకీయాలకు వస్తాడో లేదో తెలియదంటూ కూడా అద్దంకి కామెంట్ చేశారు.

# రైతులు మోసపోవద్దు

### మెదక్ ఎంపి రఘునందన్ రావు



**సిద్దిపేట, నినాదం:** రైతులు పండించిన పత్తిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని బయట దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం తొగుట మండలంలోని ఎల్లారెడ్డిపేటలో శ్రీ వెంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్‌లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పండించిన రైతులు తమ పత్తిని సిసిఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ద్వారా పొందాలని సూచించారు. రైతులు ముందుగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసి పత్తిని అమ్ముకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ప ప్రసాద్ రావు, దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ చైర్మన్, తహశీల్దారు సిపిఓ రైతులు పాల్గొన్నారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా **శ్రీమతి కొండ మల్లేశ్వరి భర్త కెవెన్ శివకుమార్** గారు ఈ క్రింద కనబరచిన ఆస్తిని రి. దస్తావేజు నెం. 7107/2018 తేది: 08.06.2018 ద్వారా కొనుగోలు చేసినారు మరియు వారు ఇట్టి ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం. 2326/1993 తేది: 17.08.1993 పోగొట్టుకోవడం జరిగింది. కావున ఇట్టి దస్తావేజు ఎవరికైన దొరికినచో ఈ క్రింది చిరునామాకు తెచ్చి ఇవ్వగలరు లేదా ఎవరికైన ఏదేని, ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో ఈ క్రింది చిరునామాకు తగిన ఆధారాలతో 7 రోజులలో సంప్రదించగలరు. తరువాత వచ్చు అభ్యంతరాలు, ఆక్షేపణలు చెల్ల నేరవు, మరియు బ్యాంకు వారు ఇట్టి దస్తావేజు యొక్క నకలు కాపీతో రుణ ప్రక్రియ ప్రారంభించెదరు.

**ఆస్తి షెడ్యూల్**

ప్లాట్ నెం. 21, సర్వే నెం. 152, వైశాల్యం: 240 చ॥గ॥లు, ఎనుగొండ, మహబూబ్‌నగర్‌లో కలదు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 20, పడమర: గృహము నెం. 6-7, ఉత్తరం: గృహము నెం. 6-6/1, ప్లాట్ నెం. 10 పై నిర్మించినది, దక్షిణం: 50 అడుగుల రోడ్డు.

సం/- **అబ్దుల్ ఖదీర్,** B.Com, L.L.B.
న్యాయవాది,
ఇంటి నెం. 4-2-16/6/హెచ్/2/5,
రామయ్యబౌలి, మహబూబ్‌నగర్-509001.
సెల్: 9849894232


# బాలికల కోసమే..

# కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు

### ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన

### పదవ తరగతి పరీక్షలలో జిల్లాను అగ్రగామిలో నిలపాలి

### రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు) (నినాదం):** బాలికలు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఏర్పాటు ఏర్పాటు చేసి విద్యార్థినిలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రతి బాలిక ఉన్నత చదువులు చదవాలని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని మాధవరావుపల్లి గ్రామంలో రూ.2 కోట్ల 30 లక్షల నిధులతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయ తరగతి గదులు, ప్రయోగశాలలను కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో బాలికలకు విద్య అవసరం లేదనే సనాత ధర్మం పాటిస్తూ వంటగదిలకే పరిమితం చేశారని, నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని వివరించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి విద్యా బోధన చేశారని, అప్పటి నుండి ఇప్పటి వరకు మహిళలు విద్యను బోధిస్తున్నారని తెలిపారు. బాలికలకు ప్రత్యేక పాఠశాలలు ఉండాలని ఉద్దేశంతో మహాత్మా గాంధీ సతీమణి కస్తూరిబా గాంధీ పేరుతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఎంత నేర్చుకున్నామనేది ముఖ్యం కాదని నేర్చుకున్న ప్రజ్ఞానాన్ని పదిమందికి తెలపడమే గొప్ప విషయమని అన్నారు. తాను సైతం ప్రభుత్వ హాస్టల్లో ఉండి విద్యను అభ్యసించానని, ప్రతి బాలిక తమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేశామని, నేడు బాలికలకు నూతన భవన నిర్మాణంతో తరగతి గదులు, ప్రయోగశాలలు అన్ని సమస్యలు తీరిపోయాయని తెలిపారు. విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయులు తమ స్వంత పిల్లల లాగానే విద్యను అభ్యసిస్తున్న బాలికలను చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఎడ్యుకేషన్ ఇంజనీర్ అరుణ్ కుమార్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మహిళా అధికారులను

# ఇంటికి పిలిపించుకుని అవమానిస్తారా?

### తక్షణమే సీఎం విచారణ జరిపించాలి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, అక్టోబర్ 27(నినాదం):** సర్దార్ వల్లభాయిపటేల్ 150 ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపు,ప్రతి ఒక్కరూ సర్దార్ పటేల్ చరిత్ర తెలుసుకోవాలని విజ్ఞప్తి, సర్దార్150 యూనిటీ మార్చ్' పోస్టర్ ను విడుదల చేసిన కేంద్ర మంత్రి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. అలాంటి మంత్రులను కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను చంపినా, హత్యాయత్నం చేసే స్థాయికి పెట్రేగిపోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందన్నారు. జూబ్లీహిల్స్ లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోకి రావాలంటే యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని మేరా యువ భారత్ కార్యాలయంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్ జన్మించి ఈనెల 31 నాటికి 150 ఏళ్లు. సర్దార్ వల్లభాయి పటేల్ ఆనాడు దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేశారు. భారత్ తోనే కాదు... తెలంగాణకూ ఉన్న అనుబంధం గురించి ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం కూడా ఉంది. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణ పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసింది. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది. ఆది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను ప్రపంచానికి విస్తరింపజేయాలనే ఉద్దేశంతోనే దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు సర్దార్150 ఐక్యతా మార్చ్ పేరిట అనేక కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించింది. ప్రతి జిల్లాలో విద్యార్థులు, యువతతో కలిసి పాదయాత్రలు చేయాలని సంకల్పించింది. సర్దార్ పటేల్ జన్మస్థలమైన కరంసాద్ నుండి స్టాచ్యూ ఆఫ్ యూనిటీ (కేవడియా) వరకు మొత్తం 152 కి.మీ.ల మేరకు జాతీయ పాద యాత్ర నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు నిర్వహిస్తారు. ప్రధానమంత్రి మోదీ ఒకరోజు జాతీయ పాదయాత్రలో పాల్గొంటారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో "సర్దార్@150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో నేను పాల్గొంటాను. సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతతో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా. రాష్ట్ర కేబినెట్ లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను రాత్రి పూట ఇండ్లకు, ఆఫీసులకు పిలిపించుకుని వేధిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విచారణ జరిపించి నివేదిక తెప్పించుకోవాలి. బాధ్యులైన మంత్రులను బర్తరఫ్ చేయాలి. ఇప్పటికే కాంగ్రెస్ పాలన అంటేనే మహిళలు అసహ్యించుకునే పరిస్థితి ఉంది. అవినీతి, అరాచకాలు జరుగుతున్నాయి. ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారన్నారు.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.

సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఆరోకియస్వామి శౌరి రాజన్ మేరీ .....రుణగ్రహీత, 2. శ్రీమతి సునీత మేరీ ...సహ-రుణగ్రహీత నివాసం: ఇంటి నెం: 5-10-48, గ్రౌండ్ ఫ్లోర్, బ్యాండ్‌లైన్‌లు, సౌనాథ్ పహాడ్ దగ్గర, ఎల్. బి. స్టేడియం ఎదురుగా, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500004. **రుణ మొత్తం: రూ. 30,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000280 & CO/CPC/CPCO/A000000006.** | 06-10-2025 | 10-09-2025 రూ. 22,69,512/- 09-09-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా, తెలంగాణ, హైదరాబాద్, చింతల్‌బస్తీ, ఎ.సి. గార్డ్స్ వద్ద 464 చ॥గ॥లలో 30 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి కామన్ ఏరియాలు కలుపుకొని మొత్తం విస్తీర్ణము 777 చ॥అ॥ల "రోజ్ హౌస్" నందు 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 201, మున్సిపల్ నెం. 10-1-834/201 (పిటిఐఎన్ నెం. 1071015386) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: స్టెయిర్‌కేస్ మరియు కారిడార్, తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 202, పడమర: ఖాళీ ప్రదేశం | | |
| 2 | 1. శ్రీ శ్రీశైలం నీరటి .....రుణగ్రహీత, 2. శ్రీమతి మహేశ్వరి ఎన్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 5-37, నర్సప్ప గూడ గ్రా॥, నందిగామ మం॥, రంగారెడ్డి, కొత్తూర్, తెలంగాణ, ఇండియా - 509325. **రుణ మొత్తం: రూ. 1500000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000963.** | 06-10-2025 | 15-10-2025 రూ. 1484475/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం-509228, రంగారెడ్డి జిల్లా, కొత్తూరు, నందిగా మం॥, నర్సప్పగూడ గ్రా॥ వద్ద సర్వే నెం. 657 లో 241 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇంటి నెం. 4-44 (పాతది), 5-37 (కొత్తది) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కె. మల్లేశం కు చెందిన ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: గోవిందు కు చెందిన ఇల్లు. | | |
| 3 | 1. శ్రీ వర్తావత్ బిచ్య .....రుణగ్రహీత, 2. వి. మంగమ్మ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 29, పి నెం. 42, 1వ లేన్, ఆర్‌కె నగర్, మల్కాజ్‌గిరి, మెట్రో, మల్కాజ్‌గిరి, తెలంగాణ, ఇండియా - 500047. **రుణ మొత్తం: రూ. 700000/-. రుణ దరఖాస్తు నెం. AP/VNS/VNSM/A000000245.** | 06-10-2025 | 15-10-2025 రూ. 728918.00/- 10-09-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ-501359, మహేశ్వరం, వాటర్ ట్యాంకు ప్రక్కన, రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మం॥, దావుద్‌గూడ తాండ, పులిమామిడి గ్రా॥, వీధి పేరు: బ్లాక్ నెం. 2, ఎన్‌ఓ: ఇంటి నెం. 2-12 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: రెడ్య ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, తూర్పు: సిసి రోడ్డు, పడమర: సిసి రోడ్డు. | | |
| 4 | 1. శ్రీ అవులమంద నాని .....రుణగ్రహీత, 2. శ్రీమతి భూతరాజు వెంకట సునంద ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 29, పి నెం. 42, 1వ లేన్, ఆర్‌కె నగర్, మల్కాజ్‌గిరి, తెలంగాణ, ఇండియా, హైదరాబాద్ - 500047. **రుణ మొత్తం: . రుణ దరఖాస్తు నెం. AP/KPL/KMPL/A000000048 & CO/CPC/CPOF/A000008362** | 06-10-2025 | 15-10-2025 రూ. 4856724/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 500056, తెలంగాణ, మల్కాజ్‌గిరి, పాత నేరేడ్‌మెట్, బ్లాక్ నెం. 27 వద్ద సర్వే నెంలు. 116, 117 మరియు 123 లలో 266.66 చ॥గ॥లు లేదా 222.92 చ॥మీ॥ల విస్తీర్ణములలో 33.33 చ॥గ॥లు లేదా 27.86 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ఆవరణముల ఫ్లాట్ నెం. 86లో కూల్చివేసిన ఇంటి నెం. 27-64/7/2/86, పిటిఐఎన్ నెం. 1280769469, పాత నెం. 27-256/86, రామ్స్ ఫర్చ్యూన్ నందు 950 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలు కలుపుకొని మరియు కార్ పార్కింగ్ కలిగిన 3వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 402 యావదాస్తి. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్, లిఫ్ట్ మరియు స్టెయిర్‌కేస్. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇంటి ప్లాట్ నెం. 85, దక్షిణం: పొరుగువారి ఇంటి ప్లాట్ నెం. 87, తూర్పు: ప్లాట్ నెం. 74, పడమర: 25'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ జయరాం హోసూర్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి స్వాతి హోసూర్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 17-127-31, ఈస్ట్ కళ్యాణ్‌పురి, ఉప్పల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కమ్యూనిటీ హాల్ ప్రక్కన, తెలంగాణ, ఇండియా - 500039. **రుణ మొత్తం: రూ. 42,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/TRKP/A000000098.** | 06-10-2025 | 15-10-2025 రూ. 41,72,451/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 500039, తెలంగాణ, ఉప్పల్, మెట్రో, ఉప్పల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మం॥, ఉప్పల్ సర్కిల్, జిహెచ్‌ఎంసి క్రింద, ఉప్పల్ కలాన్, స్వరూప్‌నగర్ వద్ద సర్వే నెం. 56లో ప్లాట్ నెం. 22, ఆవరణ నెం. 4-154/22, మొత్తం భూమి విస్తీర్ణము 400 చ॥గ॥లు లేదా 334.4 చ॥మీ॥లలో 36 చ॥గ॥లు లేదా 30.09 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి అంగులూరి హైట్స్ లోని 1150 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు 100 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ ఏరియా కలిగి 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 401 యావదాస్తి. సరిహద్దులు: భవనము సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 21, దక్షిణం: ప్లాట్ నెం. 23, తూర్పు: 30'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 09, భవనము సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: లిఫ్ట్, కారిడార్ మరియు స్టెయిర్‌కేస్. | | |
| 6 | 1. శ్రీ మొహ్మద్ అలీమ్ ఖాన్ తండ్రి ఎండి జాన్ ఖాన్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి మొహ్మద్ పర్వీన్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 7-865, బంగారిగడ్డ, మిర్యాలగూడ, తెలంగాణ, ఇండియా - 508207. **రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000243 & CO/CPC/CPOF/A000007670.** | 06-10-2025 | 15-10-2025 రూ. 26,38,728/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 508207, తెలంగాణ, మిర్యాలగూడ, బంగారిగడ్డ వద్ద సర్వే నెం. 961లో మొత్తం 121 చ॥గ॥లు లేదా 101.16 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 7-865 గల ఆస్తి యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మల్లయ్య పిచ్చయ్య ఇల్లు, తూర్పు: రాపోలు బిక్షం ఇల్లు, పడమర: గౌరు నాగభూషనం ఇల్లు. | | |
| 7 | 1. శ్రీ దాచేపల్లి అమర్ కుమార్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి దాచేపల్లి శైలజ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 6-2-90, హౌసింగ్ బోర్డ్ కాలనీ, నల్గొండ, తెలంగాణ, ఇండియా - 508001. **రుణ మొత్తం: రూ. 1300000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000219.** | 06-10-2025 | 15-10-2025 రూ. 1274781.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 508001, తెలంగాణ, సబ్ రిజిస్ట్రార్ నల్గొండ మరియు నివాస ఏరియా జిల్లా పరిధిలోని నల్గొండ మున్సిపాలిటీ క్రింద, శ్రీ వెంకటేశ్వర కాలనీ, సర్వే నెం. 1498 & 1506 లలో 1205 చ॥గ॥లలో 27.30 చ॥గ॥లు గల 675 చ॥అ॥ల విస్తీర్ణములో ఎండి శ్రీ వెంకటేశ్వర బిల్డర్స్ నిర్మించిన వెంకటేశ్వర టవర్ల వద్ద మూడవ అంతస్తులోని గృహము మున్సిపల్ డోర్ నెం. 6-2-1230/309 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఎపి ఆగ్రోస్ భూమి, దక్షిణం: ఇతరుల ప్లాటు & 50'0 వెడల్పు రోడ్డు, తూర్పు: 24'0 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 24'0 అడుగుల వెడల్పు రోడ్డు. 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. జి3 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం & ఫ్లాట్ నెం. 302, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: స్టెయిర్‌కేస్ & కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. | | |
| 8 | 1. శ్రీ తులుమ ప్రేమ్ కుమార్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి తులుమ సుగుణమ్మ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 7-3-25, పానగల్, నల్గొండ, తెలంగాణ, ఇండియా - 508001. **రుణ మొత్తం: రూ. 1040000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000144.** | 06-10-2025 | 15-10-2025 రూ. 902957.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 508001, తెలంగాణ, నల్గొండ, నల్గొండ, రిజిస్ట్రార్ జిల్లా నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ నల్గొండ, జిల్లా పరిషత్ నల్గొండ, మండల పరిషత్ నల్గొండ, గ్రామపంచాయతీ పానగల్, ప్రణాళిక ప్రకారం మొత్తం ఏరియా 222.00 చ॥గ॥లు = 185.86 చ॥మీ॥లు, నివాస ఇంటి మున్సిపల్ నెం. 7-3-41 యావదాస్తి, ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: తులుమ జంగయ్య ప్లాటు, దక్షిణం: రోడ్డు, తూర్పు: డి. నారాయణ ఇల్లు, పడమర: డి. విశ్వనాథం ఇల్లు. | | |
| 9 | 1. శ్రీ యాదగిరి వరికుప్పల .....రుణగ్రహీత, 2. శ్రీమతి పద్మ వరికుప్పల ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ కిరణ్ కుమార్ వరికుప్పల ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 2-86, కాటేపల్లి, మొతకొండూరు, చందా యాదగిరి, ఆత్మకూర్, తెలంగాణ, ఇండియా - 508001. **రుణ మొత్తం: రూ. 760000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000773.** | 06-10-2025 | 15-10-2025 రూ. 782545.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ - 508286, యాదాద్రి భువనగిరి జిల్లా, మోతకొండూర్ మం॥, చాడ గ్రా॥, కాలేపల్లి హెచ్/ఓ. వద్ద 146 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 122.056 చ॥మీ॥ల విస్తీర్ణములో 576 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 2-86, అసెస్‌మెంట్ నెం. 181 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: 12'0 వెడల్పు రోడ్డు, దక్షిణం: అంగడి నర్సయ్య భూమి, తూర్పు: 12'0 వెడల్పు రోడ్డు, పడమర: ఆర్. రాజనర్సయ్య ఇల్లు. | | |
| 10 | 1. శ్రీ వెంకటేష్ ఇ .....రుణగ్రహీత, 2. శ్రీమతి పుల్లమ్మ ఇ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 2-2జి175, ఎస్‌సి కాలనీ, కోతులాపురం, నారాయణపూర్, యాదాద్రి భువనగిరి, తెలంగాణ, ఇండియా - 508253. **రుణ మొత్తం: రూ. 1000100/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000723.** | 06-10-2025 | 15-10-2025 రూ. 1018557.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 508253, తెలంగాణ, నారాయణపురం రిజిస్ట్రేషన్ సబ్ క్రింద, జెడ్.పి. యాదాద్రి భువనగిరి, మండల పరిషత్ నారాయణపూర్, కోతులాపురం గ్రామ పంచాయతీ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపూర్ మం॥, కోతులాపురం గ్రా॥ వద్ద మొత్తం ఏరియా (బిల్టప్ ఏరియా కలుపుకొని మరియు ఖాళీ ప్రదేశం): 92 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 76.91 చ॥మీ॥లు, ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా: గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్‌తో 364 చ॥అ॥లతో కవర్‌చేయబడి, ఇటుక గోడలతో నిర్మించబడిన ఇంటి నెం. 2-2-జి175, అసెస్‌మెంట్ నెం. 175 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు:ఉత్తరం: ఎరగడిండ్ల లచ్చయ్య ప్లాటు, దక్షిణం: 15'0 వెడల్పు రోడ్డు, తూర్పు: ఎరగడిండ్ల లక్ష్మణ్ ప్లాటు, పడమర: 25'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 11 | 1. శ్రీ భాస్కర్ జూపల్లి .....రుణగ్రహీత, 2. శ్రీమతి కనకమ్మ జూపల్లి ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ యాదగిరి తునికి తండ్రి బిక్షపతి ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 1-37, తిరుమలాపూర్, తుర్కపల్లి, భువనగిరి, తెలంగాణ, ఇండియా - 508116. **రుణ మొత్తం: రూ. 1500000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000616.** | 06-10-2025 | 15-10-2025 రూ. 1553603.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 508116, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, ఎం. తుర్కపల్లి మం॥, తిరుమలాపూర్ గ్రా॥ వద్ద 90 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో 802 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్‌తో గ్రామకంఠం ఇంటి నెం. 1-116, అసెస్‌మెంట్ నెం. 349 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: సిసి రోడ్డు, పడమర: యు. ఉప్పాలయ్య ఇల్లు. | | |
| 12 | 1. శ్రీ అజీమ్ మొహమ్మద్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి సమీర బేగం ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 7-36/1, భవాని కాలనీ, పాల్మాకుల గ్రా॥, శంషాబాద్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా - 509325. **రుణ మొత్తం: రూ. 800000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000001093.** | 06-10-2025 | 15-10-2025 రూ. 818515.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 509325, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మం॥, పాల్మాకుల గ్రా॥ వద్ద మొత్తం 51.5 చ॥గ॥లు లేదా 43.09 చ॥మీ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న గృహము ఇంటి నెం. 7-36/పడమటి భాగము, అసెస్‌మెంట్ నెం. 789 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: పాల్మపల్లి 33'0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 16, తూర్పు: ప్లాట్ నెం. 14, పడమర: 25'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 13 | 1. శ్రీ శ్రీనివాస్ జెట్ట .....రుణగ్రహీత, 2. శ్రీ శైలు జెట్ట ...సహ-రుణగ్రహీత, నివాసం: పాత ఇంటి నెం: 1-88, కొత్త ఇంటి నెం. 1-7, ఎన్ఎ, పోరాండ్ల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, మహేశ్వరం మం॥, రంగారెడ్డి జిల్లా, గ్రామపంచాయతీ కార్యాలయము దగ్గర, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా - 501359. **రుణ మొత్తం: రూ. 820000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000602.** | 06-10-2025 | 15-10-2025 రూ. 751455.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా - 501359, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మం॥, పోరాండ్ల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 140 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణములో 600 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ బిల్టప్ ఏరియా కలిగిన గృహము ఇంటి నెం. 1-7 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఎర్ర సాయిలు ఇల్లు, దక్షిణం: జిపి రోడ్డు, తూర్పు: జిపి రోడ్డు, పడమర: జిపి రోడ్డు. | | |
| 14 | 1. శ్రీ కొండూటి సంజీవ .....రుణగ్రహీత, 2. శ్రీమతి కొండూటి శశికళ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 9-20, కొత్త కాలనీ, షాబాద్ గ్రా॥ & మం॥, రంగారెడ్డి జిల్లా, దేవాలయం దగ్గర, తెలంగాణ, ఇండియా - 509217. **రుణ మొత్తం: రూ. 10,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000572.** | 06-10-2025 | 15-10-2025 రూ. 990873.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం, పిన్ కోడ్-509217, రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల సబ్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, షాబాద్ మం॥, షాబాద్ గ్రా॥ & గ్రామపంచాయతీ వద్ద ఇంటి నెం. 8-61 & 8-60 కలిగిన ఆస్తి యావదాస్తి. ఆస్తి-1 సరిహద్దులు: ఉత్తరం: ఎం. బాలకృష్ణ & వెంకటయ్య ప్లాటు, దక్షిణం: సిసి రోడ్డు, తూర్పు: తొంట సులోచన ఇల్లు, పడమర: కొండూటి లక్ష్మమ్మ ప్లాటు. ఆస్తి -2 సరిహద్దులు: ఉత్తరం: ఎం. జంగమ్మ ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, తూర్పు: కొండూటి పోచమ్మ ప్లాటు, పడమర: సిసి రోడ్డు. | | |
| 15 | 1. శ్రీ జయప్రకాష్ పిన్నిబోయిన .....రుణగ్రహీత, 2. కుమారి వరలక్ష్మి పిన్నిబోయిన ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 2-46 పాతది, ఆర్‌సి పురం, జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ ఎదురుగా, రామచంద్రాపురం, మెదక్ జిల్లా, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 502032. **రుణ మొత్తం: రూ. 25,00,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000317.** | 06-10-2025 | 15-10-2025 రూ. 1749567.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఇండియా-502032, తెలంగాణ, హైదరాబాద్, మెట్రో, ఆర్ కె నగర్ కాలనీ, తెలంగాణ రాష్ట్రం 502032, మెదక్, పటాన్‌చెరు, ఇంద్రేశ్యామ్, ఆర్‌కె నగర్ కాలనీ, సర్వే నెం. 148 & 165, మొత్తం 166.6 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 70 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 69, దక్షిణం: ప్లాట్ నెం. 71, తూర్పు: ప్లాట్ నెం. 91, పడమర: 30'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 16 | 1. శ్రీ రామలింగేశ్వర్ శీలం .....రుణగ్రహీత, 2. శ్రీమతి కావేరి పాడి ...సహ-రుణగ్రహీత, 3. శోభ శీలం ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం: 2-9-29, భరత్ నగర్, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500039. **రుణ మొత్తం: రూ. 19,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/BVGR/A000000035.** | 06-10-2025 | 15-10-2025 రూ. 1875399.00/- 09-10-2025 |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** టిజి, ఇండియా-500039, తెలంగాణ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ఉప్పల్ బగాయత్, హెచ్‌ఎండిఏ లేఅవుట్, మొత్తం భూమి విస్తీర్ణము 500 చ॥గ॥లు లేదా 418 చ॥మీ॥లలో 60 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 325లోని 1200 చ॥అ॥లు గల శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్, 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 33, దక్షిణం: 80'0 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పైనున్న ట్యాంకు, పడమర: ప్లాట్ నెం. 326. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

**తేది: 28.10.2025,**
**ప్రదేశం: తెలంగాణ**

సం/- అధీకృత అధికారి,
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# పాలీషింగ్ గోదాములో రేషన్‌బియ్యం

**వికారాబాద్, అక్టోబర్ 27(నినాదం):** పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణి చేస్తున్న చౌక ధరల దుకాణం బియ్యంను జిల్లా కాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం దాడులు చేసి స్వాదీనం చేసుకున్న సంఘటన సోమవారం జిల్లా పరిధిలోని తాండూర్ పట్టణంలో చోటు చేసుకుంది. బాణాపూర్‌కు చెందిన మహేష్ అనే వ్యక్తి బషీర్ మియా తాండాకు వెళ్ళే రోడ్డు కమాన్ సమీపంలో యాసన్ అర్షత్ అనే వ్యక్తికి సంబంధించిన పాలీసింగ్ యూనిట్ గదుల్లో బియ్యం నిలువ చేశారు, ఈ విషయం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసిన బియ్యం నిలువలను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు తాండూర్ ఉప తహసీల్దార్ ఫిర్యాదు మేరకు మహేష్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## FEDBANK FINANCIAL SERVICES LIMITED

FEDBANK

**స్వాధీనతా ప్రకటన**

నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నెం.71ఎ, పొవై, పాస్‌పోలి, ముంబయి-400087

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్, యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **డిమాండ్ నోటీసు** జారీచేసి దిగువ తెలిపిన రుణగ్రహీతను సదరు నోటీసులో తెలిపిన మొత్తమును సదరు డిమాండ్ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీత నోటీసులో తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారం వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిలను క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకున్నారని దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణ ఖాతా నెంబర్/ రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) |
|---|
| **రుణ ఖాతా నెం. FEDBPP0HL0529749, 1) శ్రీమతి శెర్పల్లి పద్మ (రుణగ్రహీత) (2) శ్రీ శెర్పల్లి యెల్లేష్ (సహ- రుణగ్రహీత) డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం : 16.01.2025, 11.01.2025 నాటికి రూ.27,03,298.43 (రూపాయలు ఇరవై ఏడు లక్షల మూడు వేల రెండు వందల తొంభై ఎనిమిది మరియు పైసలు నలభై మూడు మాత్రమే)/ స్వాధీనతా తేది & రకము : 22.10.2025 & భౌతిక స్వాధీనతా. తనఖా ఆస్తి వివరణ : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, బాబాగూడ గ్రామం మరియు గ్రామపంచాయతీలో గల గ్రామకంఠంలో గ్రౌండ్‌ఫ్లోర్‌పై 540 చ.అ.ల (ఆర్‌సిసి) ప్లింత్ ఏరియాతో 195 చ.గ.లు లేదా 163.02 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీ స్థలంలో నిర్మించిన నెం.7-92/1 (అసెస్‌మెంట్ నెం.52) గల నివాస ఇంటి యావత్తు. సరిహద్దులు : తూర్పు : రోడ్, పడమర : కెందాడి రాంరెడ్డి ఇల్లు, ఉత్తరం : రోడ్డు మరియు ఖాళీ స్థలం, దక్షిణం : నార్మల సుగుణ ఇల్లు.** |

కావున ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా దిగువ తెలిపిన ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఒకవేళ జరిపినట్లయితే ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారికి చెందవలసిన పైన తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం లోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)ను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

ప్రదేశం : మల్కాజిగిరి
తేది : 28.10.2025,

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



## Chola చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600 032, తమిళనాడు

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు)లలోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ఈ నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర.సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/లు ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు).: HL25NKN000085672<br>1. శ్రీ/శ్రీమతి బొక్క రంజిత్<br>2. శ్రీ/శ్రీమతి బొక్క సత్యనారాయణ<br>3. శ్రీ/శ్రీమతి నాగమణి నాగమణి<br>**చిరునామా:** ప్లాట్ నెం. 31, ఏనుగొండ, మహబూబ్‌నగర్, హనుమాన్ టెంపుల్ వెనుక వైపు దగ్గర, నగర్, తెలంగాణ - 509001 **ఇంకా ఇక్కడ కూడా:** ఇంటి నెం. 9-4-19/3, ప్లాట్ నెం. 31, లక్ష్మీ నగర్ కాలనీ/మౌలాలి గుట్ట, ఏనుగొండ, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్, తెలంగాణ 509001, లక్ష్మీనగర్ కాలనీ దగ్గర, కమ్యూనిటీ హాల్, సర్వే నెం. 324, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509001. | రూ. 19,50,000/- | 15.10.2025 **తేది: 14.10.2025** నాటికి రూ. 20,50,651/- (రూపాయలు ఇరవై లక్షల యాభై వేల ఆరు వందల యాభై ఒక్కటి మాత్రమే) | తెలంగాణ, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఏనుగొండ పరిధి వద్ద సర్వే నెం. 324 లో 150 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 31లోని నివాస ఇంటి నెం. 9-5-19/3 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 33 అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 40, **ఉత్తరం:** ప్లాట్ నెం. 32, **దక్షిణం:** ప్లాట్ నెం. 30. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 2. | రుణ ఖాతా నం.(లు).: HL05BIR000062086<br>1. శ్రీ/శ్రీమతి రాజు పాలకుర్ల, 2. శ్రీ/శ్రీమతి పాలకుర్ల అనిత,<br>3. శ్రీ/శ్రీమతి హరి పాలకుర్ల<br>4. శ్రీ/శ్రీమతి పాలకుర్ల ముత్తయ్య<br>**చిరునామా:** ప్లాట్ నెం. 10, రాజిరెడ్డి నగర్ కాలనీ, హస్తినాపురం తూర్పు, కె. వి. రంగారెడ్డి, రిలయన్స్ డిజిటల్ దగ్గర, హయత్‌నగర్, తెలంగాణ - 500070 **ఇంకా ఇక్కడ కూడా:** ఖాళీ ప్లాట్ నెం. 9, 186 చ॥గ॥ల విస్తీర్ణంలో సర్వే నెం. 1181 ^ A5/^B1, ఇంటి నెం. 11-129, ప్లాట్ నెం. 9, మున్ని కాలనీ, ఇర్విన్, మద్గుల్, రంగారెడ్డి, తెలంగాణ, మున్ని కాలనీ, ఇర్విన్ గ్రామం, మద్గుల్ మండలం, రంగారెడ్డి జిల్లా, జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్, అమంగల్ - 509321. | రూ. 20,00,000/- | 15.10.2025 **తేది: 14.10.2025** నాటికి రూ. 21,24,494/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల తొంభై నాలుగు మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మెద్గుల్ మం॥, ఇర్విన్ గ్రా॥ & గ్రామపంచాయతీ, మున్ని కాలనీ వద్ద సర్వే నెం. 1181/ఎ5/బి1లో 186 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 9 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రహీముద్దీన్ భూమి, **పడమర:** ప్లాట్ నెం. 8, **ఉత్తరం:** 20 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 10. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 3. | రుణ ఖాతా నం.(లు).: HL05KRM000052405<br>1. శ్రీ/శ్రీమతి పెసరి కనకయ్య<br>2. శ్రీ/శ్రీమతి పెసరి పద్మ<br>**చిరునామా:** ఇంటి నెం. 11-33-8ఏ, రావుస్ కాలనీ, హుస్నాబాద్, యూనియన్ బ్యాంక్ దగ్గర, చిగురుమామిడి, తెలంగాణ - 505467 **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం 1189/బి/ ఇంటి నెం. 11-52/1 దగ్గర, ఇంటి నెం. 11-52/1 దగ్గర, హుస్నాబాద్ టౌన్ & మండలం, సిద్దిపేట జిల్లా - 505467 ఆర్‌సిసి (ఫేమ్డ్ స్ట్రక్చర్ హుస్నాబాద్ టౌన్, హుస్నాబాద్ మండలం, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం, హుస్నాబాద్ పట్టణం, హుస్నాబాద్ మండలం, సిద్దిపేట జిల్లా - 505467, తెలంగాణ రాష్ట్రం. | రూ. 30,00,000/- | 15.10.2025 **తేది: 14.10.2025** నాటికి రూ. 31,24,131/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ఇరవై నాలుగు వేల నూట ముప్పై ఒక్కటి మాత్రమే) | తెలంగాణ, సిద్దిపేట్ జిల్లా, హుస్నాబాద్ మం॥ వద్ద సర్వే నెం. 1189/బి లో 181.25 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** కె. మల్లా రెడ్డి భూమి, **ఉత్తరం:** డి. లక్ష్మి ప్లాటు, **దక్షిణం:** ఎం. వెంకట్ రెడ్డి ప్లాటు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 4. | రుణ ఖాతా నం.(లు).: LAP1HBD000067543<br>1. శ్రీ/శ్రీమతి కొత్తపల్లి కవిత<br>2. శ్రీ/శ్రీమతి కొత్తపల్లి అంజిరెడ్డి<br>**చిరునామా:** ఇంటి నెం. 3-92/1, ఓసి కాలనీ, కమ్మదనం, ఫరూఖ్ నగర్ మం॥, షాద్‌నగర్, ఓసి కాలనీ దగ్గర, ఫరూఖ్‌నగర్, తెలంగాణ - 509216 **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం. 1 భాగము & 65 భాగము/ ఫ్లాట్ నెం. 403, 2, నాల్గవ అంతస్తులో వార్డ్ నం. 12, బ్లాక్ నెం. 1 ఫతుల్లాగూడ, శ్రీ రెసిడెన్సీ, ఫతుల్లగూడ, ఉప్పల్ మం॥, మేడ్చల్, తెలంగాణ, వసంత్ విహార్ ఫంక్షన్ హాల్, హయత్‌నగర్, మల్కాజ్‌గిరి జిల్లా - 500068. | రూ. 19,80,000/- | 15.10.2025 **తేది: 14.10.2025** నాటికి రూ. 20,36,302/- (రూపాయలు ఇరవై లక్షల ముప్పై ఆరు వేల మూడు వందల రెండు మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, కందం గ్రా॥ వద్ద 213.00 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణములో 1452.50 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ ఏరియా కలిగిన ఆర్‌సిసి ఇంటి నెం. 3-92/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** భోపాల్ ఇల్లు, **పడమర:** రాజు ఇల్లు, **ఉత్తరం:** సి.సి. రోడ్డు, **దక్షిణం:** తజుద్దీన్ ఖాళీ స్థలం.పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 5. | రుణ ఖాతా నం.(లు).: HL25HBD000121631<br>1. శ్రీ/శ్రీమతి సరేష్ కుమార్ జంజిరాల<br>2. శ్రీ/శ్రీమతి జంజిరాల మంగమ్మ<br>**చిరునామా:** ఫ్లాట్ నెం. 224, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, వెంకటరమణ నగర్, సూరారం, బచ్‌పన్ స్కూల్, హైదరాబాద్, తెలంగాణ - 500055 **ఇంకా ఇక్కడ కూడా:** సర్వే నెం. 43 మరియు 44, ప్లాట్ నెం. 67, గాజులరామారం గ్రామం, నా, గాజులరామారం గ్రామం, సెయింట్ లూకెస్ గ్రామర్ హైస్కూల్, కుత్బుల్లాపూర్ మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ - 500055. | రూ. 25,00,000/- | 15.10.2025 **తేది: 14.10.2025** నాటికి రూ. 26,11,465/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల పదకొండు వేల నాలుగు వందల అరవై ఐదు మాత్రమే) | తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, గాజులరామారం గ్రా॥ వద్ద సర్వే నెం. 43 & 44 లలో 100 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 67 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 66, **పడమర:** ప్లాట్ నెం. 68, **ఉత్తరం:** 15 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 70. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేదీ వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి వారి స్థిరాస్తి/ఆస్తులపై పొందిన సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా పూర్తిగా రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టం క్రింద మరియు అందులోని నిబంధనల క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు తమకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

ప్రదేశం: మహబూబ్‌నగర్/రంగారెడ్డి/సిద్దిపేట/మేడ్చల్ మల్కాజ్‌గిరి, తెలంగాణ
తేది: 15.10.2025

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున



## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ నర్సింగోజు నాగ చారి (రుణగ్రహీత), 2. నర్సింగోజు అశ్విని (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి నర్సింగోజు రాజమ్మ (సహ-రుణగ్రహీత),** అందరి నివాసం: ఇంటి నెం. 4-88, కిష్టాపురం, మిర్యాలగూడ, తెలంగాణ, ఇండియా - 508207. **రుణ ఖాతా నెంలు. AP/HDB/SRPT/A000000234.** | 26.06.2025 రూ. 9,04,071/- | 23-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నల్గొండ జిల్లా రిజిస్టర్, మిర్యాలగూడ సబ్ రిజిస్టర్, నల్గొండ, నల్గొండ జిల్లా పరిషత్, మిర్యాలగూడ మండల పరిషత్ నల్గొండ జిల్లా మరియు మిర్యాలగూడ మండల రెవెన్యూ, కిష్టాపురం గ్రామపంచాయతీ ఏరియా విస్తీర్ణం చదరపు గజాలు = 188 = చదరపు మీటర్లు = 157.16 మరియు ఇంటి నెం. 4-88 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్డు, దక్షిణం: పల్లా సీతారాములు ఇల్లు, తూర్పు: నేతినేని నాగయ్య ఇల్లు, పడమర: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం గ్రామ పంచాయతీ రోడ్డు. | | |
| 2 | **1. శ్రీమతి నేతినేటి విజయ (రుణగ్రహీత), 2. కుమారి నేతినేటి పావని (సహ-రుణగ్రహీత), 3. శ్రీ నేతినేటి నాగరాజు (సహ-రుణగ్రహీత),** అందరి నివాసం: ఇంటి నెం. 5-104, కిష్టాపురం, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ, ఇండియా - 508207. **రుణ ఖాతా నెంలు. AP/HDB/SRPT/A000000215.** | 26.06.2025 రూ. 7,17,021/- | 23-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా, తెలంగాణ, మిర్యాలగూడ, ఎస్‌ఆర్‌ఓ మిర్యాలగూడ, మిర్యాలగూడ మం॥, గూడూరు రెవెన్యూ గ్రా॥ వద్ద 181.5 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఇంటి నెం. 6-129 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నేతినేటి కనకమ్మ ఇల్లు, తూర్పు: ఆర్ & బి గుంటూరు రోడ్డు, పడమర: రోడ్డు. | | |
| 3 | **1. శ్రీ కోటబోయిన సిద్దయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి కోటబోయిన నాగలక్ష్మి (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-49, కిష్టాపురం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ - 508207. **రుణ ఖాతా నెంలు. AP/HDB/SRPT/A000000281.** | 26.06.2025 రూ. 6,68,063/- | 23-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** జిల్లా రిజిస్టర్ నల్గొండ, సబ్ రిజిస్టర్ మిర్యాలగూడ, నల్గొండ జిల్లా పరిషత్, మిర్యాలగూడ మండల పరిషత్, కిష్టాపురం గ్రామం విస్తీర్ణంలో చదరపు గజాలు = 97 & చదరపు మీటర్లు = 81.09, మిర్యాలగూడ, అర్బన్, మిర్యాలగూడ, తెలంగాణ, ఇండియా - 508207లో ఉన్న ఇంటి నెం. 4-73 కలిగిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు, దక్షిణం: నేతినేటి వెంకాయమ్మ స్థలం, తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు, పడమర: వీరబోయిన రాంబాయమ్మ ఇల్లు. | | |
| 4 | **1. కుమారి కట్ల ఉపేంద్ర (రుణగ్రహీత), 2. శ్రీ కట్ల గణేష్ (సహ-రుణగ్రహీత),3. కుమారి కట్ల మౌనిక (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-51, కూడలి సర్వారామ్ మోతె, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా - 508212. **రుణ ఖాతా నెంలు. AP/HDB/SRPT/A000000273.** | 26.06.2025 రూ. 5,35,938/- | 24-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సబ్-రిజిస్ట్రార్ సూర్యాపేట అధికార పరిధి, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ మోతే రెవెన్యూ గ్రామం కూడలి వద్ద భూమి ఏరియా 254.00 చ॥గ॥లు దానికి సమానమైన 212.37 చ॥మీ॥ల విస్తీర్ణములో 326.4 చ॥అ॥ల బిల్టప్ ఏరియా మరియు 326.4 చ॥అ॥ల ఎసిసి బిల్టప్ ఏరియా కలిగిన ఇంటి నెం. 2-126 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మక్త కొత్తగూడెం నుండి సూర్యాపేట రోడ్డు, దక్షిణం: ఈసరం సుధాకర్ స్థలం, తూర్పు: ఈసరం సుధాకర్ ఇల్లు, పడమర: 15 అడుగుల రోడ్డు. | | |
| 5 | **1. శ్రీ ధరావత్ చంపులాల్ తండ్రి హరిలాల్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ధరావత్ సక్కుభాయి భర్త చంపులాల్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 1-9-61/293, వస్రం తాండ, వార్డు నెం. 13, సూర్యాపేట, టౌన్ & జిల్లా, తెలంగాణ, ఇండియా - 508213. **రుణ ఖాతా నెంలు. AP/HDB/SRPT/A000000269.** | 17.06.2025 రూ. 12,08,823/- | 25-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా -508213, తెలంగాణ, సూర్యాపేట మున్సిపాలిటీ & టౌన్, మూసి కెనాల్ నుండి హైవే రోడ్ వద్ద 192.33 చ॥గ॥లు విస్తీర్ణములో 378 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన ఇంటినెం. 1-9-61/293 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ధరావత్ హరి & ద్వరి ఇల్లు, దక్షిణం: 200 అడుగుల నేషనల్ హైవే నెం. 65, తూర్పు: జక్కులి విజయ్ భూమి, పడమర: 20 అడుగుల రోడ్డు & ధరావత్ ద్వరి ఇల్లు. | | |
| 6 | **1. శ్రీ ఇర్లాల లలిత రావ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి ఇర్లాల అరుణ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 2-57, రఘునాథపాలెం, రఘునాథపాలెం, రూరల్, ఖమ్మం, తెలంగాణ, ఇండియా - 507002. **రుణ ఖాతా నెంలు. AP/WGL/KMAM/A000000345.** | 10.06.2025 రూ. 6,17,123/- | 24-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఖమ్మం జిల్లా మరియు రఘునాథపాలెం గ్రా॥ మరియు మం॥ వద్ద 256.00 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో నిర్మించబడిన ఇంటి నెం. 2-58 (పాత నెం. 2-8) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కె. చిరంజీవి ఇల్లు, దక్షిణం: జిపి రోడ్డు, తూర్పు: ఇ. సువర్ణ ఇల్లు (ఇంటి నెం. 2-59), పడమర: ఇ. ప్రభు ఇల్లు. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 28.10.2025

సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# జిల్లా జైలులో తేనెటీగల పెంపక కేంద్రం

**"నివృత్తి" డీ-అడిక్షన్ సెంటర్ ప్రారంభించిన జైళ్ల శాఖ డీజీ**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం) :** తెలంగాణ కారాగార శాఖ ప్రధాన అధికారి డాక్టర్ సౌమ్య మిశ్రా నిజామాబాద్‌ను జిల్లా జైలును సందర్శించారు. తెలంగాణ కారాగార శాఖ చేపట్టిన పునరావాసకార్యక్రమాల భాగంగా నిజామాబాద్ సెంట్రల్ జైలులో అపికల్చర్ (తేనెటీగల పెంపక కేంద్రం), "నివృత్తి" డీ-అడిక్షన్ సెంటర్‌ను తెలంగాణ కారాగార శాఖ ప్రధాన అధికారి డాక్టర్ సౌమ్య మిశ్రా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ఖైదీలకు తేనెటీగల పెంపకం పైన శిక్షణ ఇవ్వడంతో పాటు, స్వీయ ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ లక్ష్యమన్నారు.తేనెటీగల పెంపకం సహజసిద్ధమైన, ప్రశాంతతనిచ్చే కార్యక్రమమని, ఇది సహనం, జట్టు పని, బాధ్యతను నేర్పిస్తుందన్నారు. ఖైదీలు బయటకు వచ్చిన తరువాత కూడా ఈ వృత్తిని కొనసాగించవచ్చని, ప్రభుత్వం నుండి సహాయం పొందే అవకాశాలు ఉన్నాయి" అని తెలిపారు. ప్రభుత్వం డ్రగ్ వ్యసనాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని, మన కారాగార శాఖ ఈ లక్ష్యానికి తోడ్పడుతోందన్నారు. 'నివృత్తి' అనే పేరు మనం ఎన్‌జీఓలతో సంప్రదించి పెట్టామని దీని అర్థం వ్యసనాల నుండి విముక్తి, శాంతి, కొత్త జీవితం" అని వివరించారు. అలాగే, "ఈ ప్రాజెక్టు నశా ముక్త్ భారత్ నిధుల ద్వారా అమలవుతోందన్నారు. సిబ్బంది ఎంపికను చాలా జాగ్రత్తగా చేసామని, వారి నైపుణ్యం, కరుణ, క్రమశిక్షణను దృష్టిలో ఉంచాము. ఎన్‌జీఓలు అందిస్తున్న సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగాలని కోరుకుంటున్నాము" అన్నారు. ఈ కార్యక్రమానికి పోలీసు కమిషనర్ సాయి చైతన్య, ఐజి ఆఫ్ ప్రిజన్స్ ఎన్. మురళి బాబు, డిఐజి ఆఫ్ ప్రిజన్స్ కల్పన, ఎస్.ఎం. ఖలీద్ అక్తర్, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎ.డి.ఐ కె. ఆనందరావు, టెరిటరీ మేనేజర్ (రిటైల్) శ్రవణ్ కుమార్, బీపీసీఎల్ సేల్స్ ఆఫీసర్ వెంకట కార్తిక్ తదితరులున్నారు.

# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

**పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు**





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం) :** మద్యం దుకాణాల లైసెన్సుల జారీకోసం సోమవారం నిజామాబాద్ నగర శివారులోని భారతీ గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో వైన్‌షాపుల కేటా యింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ టి.విన య్ కృష్ణారెడ్డి నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సైజ్ పాలసీనియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 102 మద్యం షాపులకు గాను మొత్తం 2786 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీడ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారుచేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్‌లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రానిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భారతీ గార్డెన్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసుబందో బస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించే దుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమి రెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.

# ఫలించిన మంత్రి తుమ్మల కృషి..

ఖమ్మం నగరానికి
మంచినీటికి శాశ్వత పరిష్కారం
రూ.200 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
8 నెలలు మున్నేరు నుంచి సురక్షిత నీరు,
4 నెలలు పాలేరు జలాశయం నుంచి..
గతంలో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా
ఖమ్మం త్రీ టౌన్‌కు మంచినీరు.
ఖమ్మానికి లకారం నుంచి నీటి సరఫరా







**ఖమ్మం, అక్టోబర్ 27(నినాదం):** అపర భగీరథుడు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది.... ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆయన సంకల్పంకు అడుగులు పడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేసింది.ఈమేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖ G.O no.747 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.ఈప్రాజెక్టు రూపకల్పనతో ఖమ్మం కార్పొరేషన్ ప్రజల కల సాకారం చేసిన అపర భగీరథుడిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖ్యాతి పెరిగింది. ఖమ్మం నగర పరిధిలో పెరుగు తున్న జనాభా అవసరాలను దృష్టిలోఉంచుకొని ఖమ్మం నగరానికి అద్భుత స్థాయిలో నీటి సరఫరా వ్యవస్థను రూపొందించారు. మున్నే రు, పాలేరు నుంచి నీటిసరఫరా.నగరానికి సంవత్సరమంతా నిరంతరంగా మంచినీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు. మున్నేరు నది నుంచి ఎనిమిది నెలలపాటు నీటి సరఫరా జరుగుతుండగా, వేసవి నెలల్లో పాలేరు జలాశయం నుంచి నీరు అందించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ విధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి నిరాటంకంగా రక్షిత నీటి సరఫరా జరిగేలా ముందు చూపుతో ప్రణాళికలు చేశారు.గతంలో నగరంలోని త్రీ టౌన్ ప్రాంతాలకు దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించబడేది. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునిక సదుపాయాలతో అప్‌గ్రేడ్ చేయనున్నారు.ఖమ్మం నగరానికి ప్రధాన వనరుగా లకారం ఇప్పటివరకు ఖమ్మం నగరానికి ప్రధానంగా లకారం ట్యాంకు నుంచే నీటి సరఫరా కొనసాగుతోంది. అయితే, నగర విస్తరణతోపాటు జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్నవనరులు పూర్తిస్థాయిలో సరిపోవడం లేదు.దీనికిపరిష్కారంగా కొత్త పైపు లైన్ వ్యవస్థలు, ఫిల్టర్‌బెడ్‌లు, పంప్‌హౌ స్‌లు నిర్మించే ప్రణాళిక సిద్ధమవుతోంది.ఖమ్మం అభివృద్ధికి పునాది.రక్షిత మంచినీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్‌లో ఖమ్మం నగర అభివృద్ధికి పునాది వేయనుం ది. మౌలిక సదుపాయాల విస్తరణతోపాటు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలో కూడా ఈ ప్రణాళిక కీలకపాత్ర పోషించనుంది.మంత్రి తుమ్మల సంకల్ప ఫలితంగతంలో మంత్రిగా ఉన్నప్పటి నుంచే ఖమ్మం నగరఅభి వృద్ధి పట్ల తుమ్మల నాగేశ్వరరావు చూపిన చిత్తశుద్ధి,నిరంతర కృషిఈరోజు ఫలితాలుగా మారాయి.ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని తీర్చేదిశగా ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల చూపిన చొరవ, కృషి ఫలితంగా కాంగ్రెస్ సర్కారు 200 కోట్లు కేటాయించిందని,ఖమ్మం నగం ప్రజలు ముఖ్యమంత్రికి, మంత్రి తుమ్మలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## సీపీని కలిసిన పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 27(నినాదం):** తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పది మంది నిజామాబాద్‌పోలీస్ కమిషనర్ పి. సాయిను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.గత కొంతకాలంగా ప్రమోషన్ గురించి ఎదురు చూస్తున్న పీసీలకు హెచ్‌సీలుగా ప్రమోషన్ రావడంతో నిబంధనల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన పీసీలను పోలీస్ కమి షనర్ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఎ.లింబాద్రి రెంజల్ పీఎస్ నుంచి, కె.చిన్నయ్య కోటగిరి పీఎస్ నుంచి, పి.గణేష్ నిజామాబాద్ రూరల్ పీఎస్ నుంచి, కె.యాదవ్ మాక్లూర్ పీఎస్ నుంచి, ఎ.వరప్రసాద్ కమ్మర్ పల్లి పీఎస్ నుంచి, ఎండీ.ఆరీఫుద్దీన్ నిజామాబాద్ టౌన్ పీఎస్ నుంచి, సీహెచ్ శేఖర్ నిజామాబాద్ పీసీఆర్ నుంచి, డి.శ్రీనివాస్ రావు నవీపేట్ పీఎస్ నుంచి, జి.శ్రీనివాస్ భీంగల్ పీఎస్ నుంచి, రాంచందర్ ఇంటెలిజెన్స్ ఓడీ నుంచి జగిత్యాల జిల్లాలకు పదోన్నతిపై వెళ్లారు.

# లక్కీ డ్రా ద్వారా మద్యం షాపుల కేటాయింపు పూర్తి

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం):** జిల్లాలో మద్యం షాపుల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో నిర్వహించినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో జరిగిన ఎ-4 మద్యం షాపుల కేటాయింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 (ఎ4) మద్యంషాపులలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గౌడకులస్తులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీలకు 8రిజర్వ్ చేసి, మిగతా 76 షాపులను ఓపెన్ గా అలాట్ కేటాయించినట్లు వివరించారు. అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు జరిపినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 మద్యం షాపులకు గాను మొత్తం 4430 దరఖాస్తులు అందాయి. వీటిలో గెజిట్ సీరియల్ నంబర్ 27కి అత్యధికంగా 75, గెజిట్ నంబర్ 73, 75లకు తక్కువగా 24 చొప్పున దరఖాస్తులు అందాయి. దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీడ్రా తీస్తూ పారదర్శకంగా కేటాయింపులు చేశామని ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయించామన్నారు. లక్కీ డ్రాలో ఎంపికైన వారు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, లైసెన్స్ ఫీజులను నిర్ణీత గడువులో చెల్లించాలని కలెక్టర్ సూచించారు. కేటాయింపు కార్యక్రమానికి హాజరైన దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సంఖ్యలో దరఖాస్తు దారులు, మద్య తుదారులు హాజరయ్యారు. టోకెన్ కలిగి ఉన్న వారినేలోనికి అనుమతించి,తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం వంటి సదుపాయాలు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్దన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెం డెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సీఐ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**ఎమ్మెల్యే జారె**



**దమ్మపేట, అక్టోబర్ 27(నినాదం):** మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల నాణ్యతను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లైటింగ్ పనులు త్వరగా పూర్తయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించిందని పనుల నాణ్యతతో చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. లైటింగ్ పనుల్లో నిర్లక్ష్యం వహించిన నాణ్యత తగ్గించినా సహించేది లేదని ఎమ్మెల్యే జారె స్పష్టం చేశారు.

## ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి

**పోలీస్ కమిషనర్ సాయిచైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం) :** పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 11 అర్జీలను స్వీకరించారు. వారి సత్వర పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల యొక్క ఎస్.ఐ, సీ.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# ఖమ్మం నగరానికి కొత్త శోభ..

**1.20 కోట్లతో క్లాక్ టవర్‌కు ఏర్పాట్లు**



**ఖమ్మం, అక్టోబర్ 27(నినాదం):** ఖమ్మం నగరాలకి కొత్త శోభ రానుంది. దేశంలో పెద్ద నగరాలకే పరిమితమైన పెద్ద క్లాక్ టవర్లు నేడు ఖమ్మం నగరంలో ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోబోతున్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం క్లాక్ టవర్కు కావలసిన నిధులు సైతం 1.20 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. కాగా ఖమ్మం జిల్లా ఖ్యాతిని భవిష్యత్ తరా లు గుర్తుంచుకునే విధంగా ఖమ్మం ఖిల్లా, స్తంభాద్రి నరసింహస్వామి, ఇతర చారిత్రిక అంశాలు ఉండే విధంగా ఈ క్లాక్ టవర్ పై రూపకల్పన చేయనున్నారు. ఈటవర్ కోసం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బ్లాక్ గ్రెనేట్ రాయని ఉపయోగించు విధంగా అధికారులు ఏర్పాటు చేయు టకు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ టవర్ నిర్మాణం పూర్తయితే, దేశవ్యాప్తంగా ఆయన నగరాల్లో ఈ టవర్లు ల్యాండ్ మార్క్ గా ఉన్నాయో, అదేవిధంగా ఖమ్మం ఇల్లందు క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేయబోతున్న ఈ టవర్ కూడా అదే పేరు వస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

## రోడ్ల మరమ్మతుల నిర్వాహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్**



**గుండాల, అక్టోబర్ 27 (నినాదం):** రోడ్ల మరమ్మత్తుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమయిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి సోమవారం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పిలుపు మేరకు గుండాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులందరితో ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గుంతలు పడ్డ రోడ్డులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి నోచుకోవడం లేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఈ 22నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రోడ్డు పోసిన దాఖలాలు లేవని గత ప్రభుత్వంలో మంజూరై మొదలుపెట్టిన పనులు సైతం సగంలోనే వదిలేశారని అన్నారు. వర్షాల కారణంగా రోడ్డుపై గుంతలు ఏర్పడుతాయనీ వాటిని పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వనిదైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ ప్రజలకు,ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు చేయకపోయినా అధికారులైన స్పందించి గుంతలమయమైన రహదారులను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు అజ్జు, పార్టీ సీనియర్ నాయకులు వట్టం రవి, గడ్డం వీరన్న, కుంజ సుధాకర్, ఇర్ప వెంకటయ్య, బొమ్మెర్ల సతీష్, కల్తీ లింగయ్య, జీవన్, జాడి శ్రీను, కుంజా రవి తదితరులు పాల్గొన్నారు.

# రహదారులపై గుంతలను పూడ్చండి.. ప్రజల ప్రాణాలను రక్షించండి

**రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే**



**మణుగూరు అక్టోబర్ 27 (నినాదం):** జిల్లా వ్యాప్తంగా రోడ్లు పరిస్థితి అధ్వానంగా మారిందని, రోడ్లపై పడ్డ పెద్దపెద్ద గుంతలను పూడ్చండి ప్రజలను వాళ్ల ప్రాణాలను రక్షించండి అంటూ మణుగూరులో బైఠాయిం చిన బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు సోమవారం మణుగూరులో ప్రధాన రహదారిపై బైఠాయించారు. జిల్లాలో ప్రధాన రహదారులనినరక కూపాలుగా మారిపోయాయని అయినా కాంగ్రెస్‌పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లా ఎమ్మెల్యేలు జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు ప్రజలకు అక్కరకు రాని చుట్టాలుగా మారిపోవడం జరిగిందని ఆయన ఆరోపించాడు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గంలో ప్రధాన రహదారులన్నీ గుంతల మయంగా మారిపోయి నిత్యం వాహనాలు ప్రమాదాలు గురవుతున్నాయని ఆయన ఆరోపించారు. గుంతల్లో పడిపోయిన వాహనాలకుభారీ నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై నిత్యం ఇసుక లారీలు బొగ్గు లారీలు తిరుగుట వలన ప్రజలు ప్రాణాలు అరి చేతులు పెట్టుకొని ప్రధాన రహదారిపై ప్రయాణించాల్సి వస్తుందని అని ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు నుండి నిత్యం బి టి పి ఎస్ కు బొగ్గు రవాణా చేసే లారీలతో రహదారులన్ని ధ్వంసం అయిపోతున్నాయని పట్టించుకునే నాధుడే లేడని ఆయన ఆరోపించారు. నిత్యం ఈ రహదారిపై జరిగే ప్రమాదాలతో ప్రతిరోజు ఇద్దరూ లేక ముగ్గురు మనుషులు ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయని అయినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చీమకుట్టినట్టు కూడా లేదని ఆయన ఆరోపించారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అంతా ఎస్ బాస్ లు గాని తయారయ్యారని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్ననిధులు బండి సున్నా అని ఆరోపించారు. రేపటి నుంచి బీటీపీఎస్ వెళ్లే బొగ్గు లారీలను అడ్డుకుంటామని అరెస్టు చేసిన కేసులు పెట్టిన లెక్క చేసే ప్రశ్న లేదనీ ఆయన సవాల్ విసిరారు.మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలన చతి కల పడిందని ఆయన ఆరోపించారు.జిల్లాలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు తోలుబొమ్మలుగా మారిపోవటం జరిగిందని ఆయన ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి, బి టి పి ఎస్, ఐ టి సి లాంటి పెద్దపెద్ద సంస్థలు సి ఎస్ ఆర్ నిధులు కింద వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం విచ్చేస్తున్నారని వాటిని అభివృద్ధి పనులకు వినియోగించుకోకుండా, కేవలం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి తరలిస్తున్నారని ఆయన ఆరోపించా రు. జిల్లాకి వచ్చే నిధులు 100నుంచి 200 కోట్లు నిధులు ప్రతి సంవత్సరం వస్తున్నాయని వాటిని అభివృద్ధి పనులకు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వము తీవ్ర వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. అనంతరం మణుగూరులో భారీర్యాలీ నిర్వహి స్తూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రహదారులు పై ఉన్న గుంతలను పూడ్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తులో పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి...

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేయవద్దు**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 27: (నినాదం):** మొంథా తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండి, రానున్న రెండు మూడు రోజుల పాటు పంట కోతలు చేయవద్దని జిల్లా కలెక్టర్ రైతులను కోరారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, మొంథా తుఫాన్ దృష్ట్యా ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేపట్టవద్దని తెలిపారు. పంట నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంట కోతలను రైతులు 3 రోజులు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

**రామలింగేశ్వర స్వామి ఆలయంలో**

## ఎంపీ రఘురాంరెడ్డి ప్రత్యేక పూజలు



**ఖమ్మం, అక్టోబర్ 27(నినాదం):** నగరంలోని సువర్ణ యంత్ర సహిత శ్రీపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహా యం రఘురాంరెడ్డి సోమవారం ప్రత్యేకపూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వచనాలు పొందారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేంద్ర, నూతన శివాలయ నిర్మాణ కమిటీ బాధ్యులతో కలిసి.. ప్రాంగణంలో కలియ తిరిగి నిర్మాణ వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాం గ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీల కోసమే పునరావాస ఉపాధి కేంద్రాలు

**జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం) :** వివిధ నేరాలలో జైలులో శిక్ష అనుభవించి విడుదలైన ఖైదీల కోసమే పునారావాస ఉపాధి కేంద్రాలు అని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా పేర్కొన్నారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల కోసం రాష్ట్రవ్యాప్తంగా 31 పెట్రోల్ బంక్‌లను జైళ్లశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ నగర శివారులోని మల్లారం ప్రాంతంలో జిల్లా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నూతన పెట్రోల్ బంక్ ను ఆమె సోమవారం ప్రారంభిం చారు. జైలు శిక్షకు గురై సత్ప్రవర్తన కలి గిన పురుష ఖైదీలకు పెట్రోల్ బంకుల్లో, మహిళా ఖైదీల కోసం కుట్టుమిషన్లు ఇతర స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈఅవకాశాన్ని విడుదలైన ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో టీఎం రిటైల్ బీపీసీఎల్ శ్రావణ్ కుమార్, ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పర్సన్ వెల్ఫేర్ తెలంగాణ అధికారి మురళిబాబు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ పర్సన్ వరంగల్ రేంజ్ అధికారి సంపత్, సూపరిం టెండెంట్ ఆఫ్ జైల్స్ ఆనందరావు కూన తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనతో యుద్ధం చేయాలి...

**కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ**

**ముందే గుర్తిస్తే ప్రాణహాని ఉండదు... డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ క్యాన్సర్ పై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహణ**







**ఖమ్మం,అక్టోబర్27(నినాదం):** దేశంలో వున్న వ్యక్తి తప్పనిసరిగా ఏదోఒకవయసులో క్యాన్సర్‌పై అవగాహన చేసుకొని కాన్సర్ రోగంపై యుద్ధం చేస్తేనే ఆమహమ్మారి నిర్మూలన జరుగుతుంది అని కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, నగర ప్రముఖులు వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్ తెలిపారు. నగరంలో ప్రముఖ విద్యాసంస్థ అభినవ్ హై స్కూల్ ఆవరణలో స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్, ఎన్.ఆర్.ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా సంయుక్త సౌజన్యంతో క్యాన్సర్ ఉచిత టెస్ట్ వైద్య శిబిరం విజయవంతంగాజరిగింది.హైదరాబాద్ బస వతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది సహాయంతో దాదాపు 300మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమం ప్రారంభం సభలో పలువురు ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. గూడూరు సత్యనారాయణ, యలమంచిలి రవీంద్రనాథ్ మాట్లాడుతూ నేటి సమాజంలో పెరుగుతున్న ఫాస్ట్ ఫుడ్, జింక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ ఆహారం తీసుకోవడం ఫలితంగా క్యాన్సర్ విస్తరణ ఈమధ్య కాలంలో బాగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్లాస్టిక్ ద్వారా టీలు కాఫీలు ఎక్కువగా తాగటం, పార్సిల్ ద్వారా ఫుడ్ డెలివరీ లాంటి నూతన ఆహార పోకడలు కూడా ఒక కారణం అని తెలిపారు. చిన్న, పెద్ద వయసు అని లేకుండా ఈవ్యాధి బారిన పడుతున్నారు అని, ఇది ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ ముందుస్తు చెకింగ్ ద్వారా గుర్తించవచ్చు అని తెలిపారు. మనం తినే ఆహారంలో మరింతగా పోషక విలువలు వున్న ఆహారం తీసుకోవాలి అని కోరారు. ఆహారం పూర్తిగా నమిలి తినడం, సరైన టైంకి తగిన మోతాదులో ఆహారం తీసుకోవాలి అని కోరారు. మానిసిక ఒత్తిడి తగ్గించుకోవడం, వ్యాయామం చేయడం లాంటివి మనిషి జీవితంలో తప్పనిసరి అని పేర్కొన్నారు.ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ద్వారా లేదా హాస్పిటల్‌లో ముందుగానే వైద్య పరీక్షలు ద్వారా కాన్సర్‌ను అరికట్టేందుకు ప్రయత్నం చేయాలని కోరారు.

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అభినవ్ హై స్కూల్ యాజమాన్యం పారుపల్లి రమణ,స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కుమారి మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్యాసేవలు నిరంతరం చేస్తున్నాం అని,పేద ప్రజలకు మరింతగా ఉచితంగా వైద్య సేవలు అందించాలని నేడు క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశాం అని తెలిపారు. రాబోయే కాలంలో తమ స్కూల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అవ కాశం వున్న మేరకు అందిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు వైద్య సేవలు అందించారు. దాదాపు 300 మందికి హైదరాబాద్ నుంచి వచ్చిన కాన్సర్ బస్సులో వైద్య సేవలు అందించారు. కార్య క్రమం ప్రారంభం సందర్భంగా ముందు అక్టోబర్ నెల క్యాన్సర్ నెల అవడంతో స్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో బోడేపూడి విజ్ఞాన కేంద్రం మేనేజర్ వై శ్రీనివాసరావు, ఎన్.ఆర్.ఐ సంఘం నాయకులు సామినేని నాగేశ్వరావు, బండారు రమేష్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన

**వేలేరుపాడు మండలానికి నూతన సర్వీస్ ప్రారంభం..**







**దమ్మపేట, అక్టోబర్ 27(నినాదం):** అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పర్యటించారు. ఈ క్రమంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు కొత్త పనిముట్లు అందజేశారు. కూలీలు తక్కువ కష్టంతో ఎక్కువ పని చేయగలిగేలా ఈ పనిముట్లు ఉపయోగపడతాయని తెలిపారు. కూలీల కష్టానికి విలువ ఇవ్వడం వారికి సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత అన్నారు. అనంతరం అశ్వారావుపేట బస్టాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వేలేరుపాడు మండల కేంద్రానికి కొత్త బస్సు సర్వీస్‌ను జెండా ఊపి బస్సును ప్రారంభించి ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ప్రజలకు రవాణా సౌకర్యం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా అవసరం ఉన్న చోట ఇలాంటి సర్వీసులు మరిన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ దిశలోనే మండల కేంద్రంలో కేశిబోయిన వీరాంజనేయులు రమాదేవి దంపతుల కుమార్తె చదరంగంలో నేషనల్ స్థాయికి ఎంపికైన నేపథ్యంలో విద్యార్థిని భవ్యశ్రీ ని ప్రత్యేకంగా అభినందించి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. గుమ్మడవల్లి కొత్తూరు గ్రామంలో ఇటీవల ఐటీడీఏ పరిధిలో అశ్వారావుపేట నియోజకవర్గానికి అదనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్టీసీ యాజమాన్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.


# దూసుకొస్తున్న మొంథా తుఫాన్

**సిఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్**

**అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ**

**లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు**

**మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**



**అమరావతి,అక్టోబర్27(నినాదం):** మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్య మంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధి ,కారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**మొంథా తుఫాన్ ప్రభావం**

**-పలుచోట్ల కురుస్తున్న వర్షాలు**

**-ఆయా జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు**

మొంథా తుఫాన్ దూసుకొస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు జిల్లాల్లోని పాఠశాలలకు, కాలేజీలకు అధికారులు సెలవులు ప్రకటించారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో విశాఖ జిల్లాలో సోమవారం,మంగళవారం రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ హరేందిర ప్రసాద్ తెలిపారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనకాపల్లి జిల్లాలో కూడా కలెక్టర్ విజయ కృష్ణన్ మూడు రోజులు సెలవులు ప్రకటించారు. మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అన్ని విద్యాసంస్థలను మూసివేసినట్లు పేర్కొ న్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ విజయ కృష్ణన్ హెచ్చరించారు. మరోవైపు.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా నదులు, వాగులు, వంకలు, కాలువలు పొంగి పొర్లుతున్నాయి. సోమశిల డ్యాంలో 70aTzఅలు, కండలేరు జలాశయంలో 60aTzఅలకు నీరు చేరుకుంది. వెయ్యి హెక్టార్లలో పంటలు నీటి మునిగాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో చేపల వేట, చేనేత పనులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి విపత్తులు ఎదురైనా సిద్ధంగా ఉండాలని అధికారులకి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నారు

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ సునీత కోట ...రుణగ్రహీత, 2. శ్రీ అచ్యుత్ కోట ...సహ-రుణగ్రహీత,** ఇరువురి నివాసం: 4-104, ఎస్‌సి కాలనీ, మధిర, ఖమ్మం, అర్బన్, ఖమ్మం, తెలంగాణ, ఇండియా - 507203. **రుణ నెం. AP/VWD/BENZ/A000000384 & AP/VWD/VJDA/A000000223** | 31-03-2021 | 10/10/2025 & 08.10.2025 నాటికి రూ. 13,60,144/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** ఖమ్మం జిల్లా, ఎస్.ఆర్.ఓ. మధిర పరిధిలో ఉన్న ఆస్తి 97 చ॥గ॥లు లేదా 81.10 చ॥మీ॥ల విస్తీర్ణము. ఖమ్మం జిల్లా, మధిర మం॥, మధిర మున్సిపల్ ఏరియా, డి.నెం. 4-104 వద్ద ఉన్న ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: జి యేసు ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు. దానికి సాక్ష్యంగా, మొదటి భాగం పార్టీ పైన మొదటగా వ్రాయబడిన రోజు, నెల మరియు సంవత్సరం మొదటగా తన చేతిని ఉంచారు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నంబరులోలో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా గుర్తుచేసుకుంటున్నాము". | | |
| 2 | **1. శ్రీ నాగేంద్ర శివరామకృష్ణ పోలన ...రుణగ్రహీత, 2. శ్రీ పెద్ది కాళేశ్వర రావ్ పోలన ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి పోలన పద్మావతి ...సహ-రుణగ్రహీత,** అందరి నివాసం: డి.నెం. 12-3, తాడిగడప డొంక రోడ్డు, ఎనమలకూదూరు, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520007, ఎనమలకూదూరు, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా -520007. **రుణ నెం. AP/VWD/BENZ/A000000133 & AP/VWD/VJDA/A000000220 .** | 28-02-2020 | 10/10/2025 & 08.10.2025 నాటికి రూ. 30,39,309/- |
| | **ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** షెడ్యూల్ 'ఎ': పటమట సబ్ రిజిస్ట్రీ, కృష్ణ జిల్లా, పెనమలూరు మం॥, ఎనమలకూదూరు గ్రా॥ & గ్రామపంచాయతీ లోని సర్వే నెం. 73/9లో 421.11 చ॥గ॥లు లేదా 352.10 చ॥మీ॥లలో 33 చ॥గ॥లు లేదా 27.592 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి "ఎస్.ఎస్. రెసిడెన్సీ" నందు గల డోర్ నెం. 4-20 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: షేక్ ఇమామ్ ఆస్తి, పడమర: రామలింగేశ్వర స్వామి దేవాలయం ఆస్తి, ఉత్తరం: బి. షణ్ముఖి ఆస్తి. షెడ్యూల్ 'బి': "ఎస్.ఎస్. రెసిడెన్సీ" నందు 80 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 100 కార్ పార్కింగ్ పాటు 580 చ॥అ॥ల ప్లింత్ ఏరియా విస్తీర్ణములో సగం పూర్తైన మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 204, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. పైన తెలిపిన షెడ్యూల్ 'ఎ' ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 202, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. దానికి సాక్ష్యంగా, మొదటి భాగం పార్టీ పైన మొదటగా వ్రాయబడిన రోజు, నెల మరియు సంవత్సరం మొదటగా తన చేతిని ఉంచారు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 28.10.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# విశాఖలో జోరుగా తుఫాన్ వర్షం

**తాండవ జలాశయంలో పెరిగిన నీటిమట్టం**



**విశాఖపట్నం,అక్టోబర్27(నినాదం):** మొంథా తుపాను ప్రభావంతో విశాఖ నగరంలో భారీ వర్షం కురుస్తోంది. పలు చోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. కైలాసపురంలో గాలుల ప్రభావానికి చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల రోడ్డుపైకి వరదనీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చెట్లు, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని జీవీఎంసీ అధికారులు ప్రజలను సూచించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి తుపాను పరిస్థితిని ప్రత్యేకాధికారి అజయ్‌జైన్ పర్యవేక్షిస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను స్థానిక అధికారుల ద్వారా అప్రమత్తం చేయాలని సూచించారు. మరోవైపు అనకాపల్లి జిల్లాలోని పలు జలాశయాల వద్ద అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల వద్ద ఏఈలతో కూడిన బృందం 24 గంటలూ విధుల్లో ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. తాండవ జలాశయంలో నీటిమట్టం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని పలు తీర ప్రాంత గ్రామాల్లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని రేవు పోలవరం, బంగారంపేట, బోయపాడు, రాజయ్యపేట, పెంటకోట, పాల్మన్‌పేట తదితర చోట్ల మత్స్యకారులను వేటకు వెళ్లకుండా మెరైన్ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతాలకు పర్యాటకులు రావద్దన్నారు. తీర ప్రాంతంలో సోమవారం ఉదయం నుంచి జల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. తుపాను కారణంగా పెంటకోట, పాల్మన్‌పేట తీరాల్లో అలలు ఎగసిపడుతున్నాయి. పాయకరావుపేట పరిధిలో ఉన్న తాండవ రిజర్వాయర్ నుంచి 310 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. తాండవ పరివాహక ప్రాంతాలైన కోటనందూరు, నాతవరం, పాయకరావుపేట పట్టణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిపారుదలశాఖ అధికారులు సూచించారు.

## తుఫాన్ ప్రభావంపై
# ప్రత్యేకాధికారి ఆమ్రపాలి సమీక్ష

**మంగినపూడి బీచ్ సందర్శన**

**ప్రజల తరలింపు**



**విజయవాడ,అక్టోబర్27(ఆర్ఎన్ఎ):** మొంథా తుఫాను ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నారు. తుఫాను నేపథ్యంలో అప్రమత్తమైన మంత్రులు, అధికారులు.. ఎలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటారు. ఇక మొంథా తుఫాన్ నేపథ్యంలో కృష్ణా జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి.. వెంటనే రంగంలోకి దిగారు. ఆమ్రపాలి రాకతో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తమైంది. జిల్లాకు వచ్చిన మరుక్షణమే ఫీల్డ్ విజిట్‌తో అధికారులను ఆమ్రపాలి పరుగులు పెట్టించారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాలను సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆమ్రపాలికి జాయింట్ కలెక్టర్ నవీన్ వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇక మంగినపూడి బీచ్ లోకి ఎవ్వరినీ వెళ్లనీయవద్దని ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం మచిలీపట్నం మంగినపూడి బీచ్‌ను ఆమ్రపాలి సందర్శించారు. బీచ్ వద్ద నెలకొన్న తాజా పరిస్థితులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సముద్రంలో అలల ఉధృతి అధికంగా ఉండటంతో బీచ్‌లోకి ఎవ్వరినీ అనుమతించవద్దని స్పష్టం చేశారు. పోలీస్, మెరైన్ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ప్రత్యేక అధికారి ఆమ్రపాలి ఆదేశించారు. కాగా.. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం.. ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. వర్షాలు తగ్గే వరకు రిలీఫ్ రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్స్‌ను సర్కార్ ఆదేశించింది.

# కర్నూలు బస్సు దగ్ధం ఘటన

**తమిళనాడుకు చెందిన ప్రశాంత్ అస్తికల అప్పగింత**

**కర్నూలులోనే దహన క్రియలు పూర్తి చేసిన బంధువులు**

**కర్నూలు,,అక్టోబర్27(నినాదం):** కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో మృతదేహాల అప్పగింత పూర్తి అయ్యింది. సోమవారం ఉదయం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ (29) మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అధికారులు అప్పగించారు. కర్నూలు ఎమ్మార్వో ఆంజనేయులు, పోలీసుల సమక్షంలో కర్నూలు స్మశాన వాటికలో ప్రశాంత్ మృతదేహానికి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈనెల 24న జిల్లాలో జరిగిన బస్సు దగ్ధం ఘటనలో 19 మంది సజీవదహనం అయిన విషయం తెలిసిందే. మృతదేహాలను డీఎన్ఏ నివేదిక ఆధారంగా కుటుంబసభ్యులకు అధికారులు అప్పగించారు. ఆదివారం వరకు 18 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించారు. శుక్రవారం ప్రమాదం జరుగగా అదే రోజు అర్ధరాత్రి రెండు గంటల వరకు డాక్టర్లు 16 బృందాలుగా ఏర్పడి డెడ్‌బాడీస్‌కు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. బంధువుల డీఎన్ తీసుకుని అదే రోజు పరీక్ష నిమిత్తం మంగళగిరి ల్యాబ్‌కు పంపించారు. ఆదివారం ఉదయం డీఎన్ఏ రిపోర్టులు రావడంతో మృతదేహాలను బంధువులకు అప్పగించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. డీఎన్ఏ రిపోర్టుల మ్యాచింగ్ ప్రకారం మృతదేహాలను వారివారి కుటుంబసభ్యులకు హ్యాండోవర్ చేశారు. మృతదేహాలతో పాటు డీఎన్ఏ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టులను కూడా ఇచ్చారు. నిన్ననే 18 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించేశారు. ఇక బీహార్‌కు చెందిన మృతుడి అంత్యక్రియలను కుటుంబసభ్యుల అభ్యర్థనతో కర్నూలులోనే పూర్తి చేశారు. అలాగే ఈరోజు 19వ మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షాలు ప్రారంభం

**ఈదురుగాలులతో వర్షాలు**

**అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**



**అమరావతి,అక్టోబర్27(నినాదం):** మొంథా తుఫాను రాష్ట్రం వైపు వేగంగా దూసుకొస్తోంది. ఇప్పటికే తుఫాన్ ప్రభావం ప్రారంభమైంది. కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురుస్తున్నాయి. తుఫాను దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం పడనుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 18 కిలో మీటర్ల వేగంతో మొంథా తుఫాన్ కదిలింది. ప్రస్తుతానికి చెన్నైకి 520 కి.మీ, కాకినాడకు 570 కి.మీ, విశాఖపట్నానికి 600 కి.మీ దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తున్నాయి. అయితే వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధగా ఉండవద్దని.. అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. తుఫాను ప్రభావం నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎస్పీలతో సమీక్ష జరిపారు. తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉన్నందున ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. కాకినాడ జిల్లాలో 6 మండలాల్లో ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని.. కాకినాడ జిల్లాలో ఎక్కువ రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు బ్లాక్ అయితే డైవర్షన్స్ ముందే మ్యాప్ చేసుకోవాలని.. జిల్లా, మండల కంట్రోల్ రూమ్ నెంబర్లు ప్రతి ఒక్కరికి చేరవేయాలని సూచించారు. చెట్లు, స్తంభాలు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందన్నారు. ముందుగానే ట్రాన్స్ ఫార్మర్లు, పోల్స్ సిద్ధంగా ఉంచాలని అధికారులకు తెలిపారు. జేసీబీలు, జనరేటర్స్ సిద్ధం చేయాలని.. భారీ హోర్డింగ్స్‌ను తొలగించాలని ఆదేశించారు. డెలివరీ దగ్గరలో ఉన్న గర్భిణీల కుటుంబాలను అలర్ట్ చేయాలన్నారు. మెడికల్ ఎమర్జెన్సీ కోసం అంబులెన్సులు ఏర్పాటు చేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు హోంమంత్రి అనిత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పరకామణి చోరీకేసులో కీలక పరిణామం

**సిఐడి దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు**

**టీటీడీ బోర్డు, అధికారుల పాత్రపై కూడా దర్యాప్తు**

**ప్రధాన నిందితుడు రవికుమార్ ఆస్తులపై ఎసిబి దర్యాప్తు**



**అమరావతి,అక్టోబర్27(నినాదం):** తిరుమల పరకామణిలో చోరీకి సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై ఏపీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం వ్యవహారం పై దర్యాప్తు చేయాలని సీఐడీని ఆదేశించింది. డైరెక్టర్ జనరల్ స్థాయికి తగ్గని అధికారిని ఐవోగా నియమించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. పరకామణి కేసు రాజీ వ్యవహారంలో టీటీడీ బోర్డు, అధికారుల పాత్ర పై కూడా దర్యాప్తు చేయాలని ధర్మాసనం ఆదేశించింది.పరకామణిలో చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తుల పై దర్యాప్తు చేయాలని డైరెక్టర్ జనరల్ ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రవికుమార్, కుటుంబ సభ్యుల స్థిర,చర ఆస్తులతో పాటు బ్యాంక్ ఖాతాలను పరిశీలించాలని స్పష్టం చేసింది. వారికి సంబంధించిన ఆస్తులను రిజిస్ట్రేషన్ ద్వారా వేరే వారికి ఏమైనా బదలాయించారా? అనే విషయం పై కూడా దర్యాప్తు చేపట్టి.. నివేదికను తదుపరి విచారణలోగా కోర్టు ముందు ఉంచాలని ఏసీబీ, సీఐడీకి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా వేసింది. తితిదే పరకామణి వ్యవహారంపై సీఐడీ దర్యాప్తునకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. చోరీపై నమోదైన కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై ఉన్నత న్యాయస్థానం కీలక ఉత్తర్వులు ఇచ్చింది. చోరీకి పాల్పడిన రవికుమార్ ఆస్తులపై దర్యాప్తు చేయాలని ఏసీబీని ఆదేశించింది. కేసు రాజీ వ్యవహారంలో తితిదే బోర్డు, అధికారుల పాత్రపై దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. రవికుమార్, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలు పరిశీలించాలంది. ఆస్తులు బదలాయించారా? అనే అంశంపైనా దర్యాప్తు చేయాలని పేర్కొంది. నివేదికను తదుపరి విచారణలోగా అందించాలని సీఐడీ, ఏసీబీని ఆదేశించింది. వైకాపా ప్రభుత్వ హయాంలో 2023లో తిరుమల పరకామణిలో చోరీ కేసు నమోదైంది. ఈ ఘటనపై 2023లోనే తితిదే విజిలెన్స్‌కు ఫిర్యాదు అందింది. ఉద్యోగి రవికుమార్ పెద్దఎత్తున పరకామణిని కొల్లగొట్టారని అందులో పేర్కొన్నారు. దీనిపై అప్పటి తితిదే అధికారులు సమగ్ర దర్యాప్తు జరపకుండా లోక్ అదాలత్‌లో రాజీ చేయించారు. ఈ ఘటనపై పిటిషన్ దాఖలు కావడంతో హైకోర్టు విచారణకు స్వీకరించింది.

## గేట్లు, స్యూయిజ్‌లు, సక్రమంగా
# పనిచేసేలా చూడండి



**ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**సచివాలయం నుంచి సమీక్షించిన మంత్రి నిమ్మల**

**అమరావతి, అక్టోబర్ 27(నినాదం):** తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఈ స్థాయి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు. గేట్లు, స్యూయిజ్‌లు, సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. చెరువులు, కాల్వగట్లు కోతకు గురైతే తక్షణమే మరమ్మతులు చేయాలని ఆజ్ఞాపించారు. దిగువకు నీరు విడుదల చేసే ముందు, సమీప నీటి ప్రవాహ ప్రాంత ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు మార్గనిర్దేశర చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షకు కడా స్పెషల్ కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకి తుపాను నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో వర్షపాతాన్ని దృష్టిలో పెట్టుకొని, బుడమేరు డైవర్షన్ ఛానెల్‌పై నిరంతర నిఘా ఉంచాలని దిశానిర్దేశర చేశారు. వెలగలేరు రెగ్యులేటర్ నుంచి ఎనికేపాడు యూటీ వరకు విజయవాడ నగర పరిధిలో.. పాత బుడమేరు సమీప ప్రాంతంలో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. ఎర్ర కాలువ, యనమదురు డ్రైన్, బురద కాలువ, సుద్ద వాగు, ఏలేరు రిజర్వాయర్, రైవాడ కాలువ వంటి వాటిపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పోలీస్, విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖలతో ఎప్పటికప్పుడూ సమన్వయం చేసుకోవాలని మంత్రి నిమ్మల రామానాయుడు సూచనలు చేశారు.

# కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుఫాన్

**అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి**

**జిల్లా అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష**



**అమరావతి,అక్టోబర్27(నినాదం):** మొంథా తుపాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.మొంథా తుపాను కాకినాడ ప్రాంతంలో తీరం దాటనుందని తెలిపారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కళ్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పి. నారాయణ, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో అధికారులకి పలు కీలక సూచనలు చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లాలో 12 మండలాలపై మొంథా తుపాను ప్రభావం ఉంటుందని తెలిసిన క్రమంలో ముందస్తు చర్యలు పకడ్బందీగా ఉండాలని సూచించారు పవన్ కళ్యాణ్. ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడంతోపాటు వారికి అవసరమైన ఆహారం, రక్షిత తాగునీరు, పాలు, ఔషధాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు, గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ప్రజలకి తెలియ జేయాలని సూచించారు పవన్ కళ్యాణ్. ప్రజలు ఎలాంటి ఆందోళనకి గురికాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొంథా తుపాను తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యుత్ స్తంభాలు పడిపోయే అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాను దృష్ట్యా విద్యుత్ స్తంభాలు ఒకవేళ పడిపోతే వాటి పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల వివరాలు తెలుసుకొని.. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని దిశానిర్దేశర చేశారు. 24 గంటలూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

## తీరు మార్చుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎడిటోరియల్

ఎలుకతోలు తెచ్చి ఎన్నేళ్లు ఉతికినా...నలుపునలుపేగాని తెలుపు గాదయా అని సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. కెసిఆర్‌పై అసహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం..కుటుంబ పాలనా పెత్తనం వంటివన్నీ సహించలేక బిఆర్ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి సంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కారణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచనల నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చు కున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామపంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పిసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరిగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోచింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42 శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన రాహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడనట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగ్రెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

## ఢిల్లీలో రోజురోజుకూ క్షీణిస్తున్న గాలి నాణ్యత

### తీవ్రమైన వాయుకాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు
### ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు

**న్యూఢిల్లీ,అక్టోబర్27(నినాదం):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది.గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవు తోంది. సోమవారం ఉదయం ఢిల్లీ- ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. లఅశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణెళిశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయు కాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్రఇబ్బం దులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు.ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించ వచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఏక్యూఐ 100-200 మధ్య ఉంటే



గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఏక్యూఐ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఏక్యూఐ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పా ట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ- కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈప్రాజెక్టుకు ఐఎండీ, ఐఐటీ ఎమ్-పుణె తోడ్పాటును అందిస్తు న్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇం దుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

## కార్తీక సోమవారంతో శైవాలయాల్లో భక్తుల రద్దీ

### వేకువ జామునే పుణ్యస్నానాలతో ఆలయాలకు చేరిక
### పాదగయ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు


**కాకినాడ,అక్టోబర్27(నినాదం):** కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా పంచారామ క్షేత్రాల్లో భక్తుల ర ద్దీ పెరిగింది. ఉదయం నుంచే పరమేశ్వరుడికి అభిషేకాలు జరిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం పాదగయ క్షేత్రంలో శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుండి పాదగయ పుష్కరినిలో పవిత్ర స్నానమాచరించి.. కార్తీక దీపాలు వెలిగిస్తూ.. ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పాదగయ క్షేత్రంలో కార్తీక మాస మొదటి సోమవార వైభవం.. పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలోని పాదగయ క్షేత్రం, త్రిగయా క్షేత్రాల్లో ముఖ్యమైనదిగా ప్రసిద్ధి చెందిన పవిత్ర స్థలం.



ఇక్కడి శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయం, శ్రీ పురుహూతికా దేవి శక్తిపీఠంతో కలిసి ఉన్న ఈ పుణ్యక్షేత్రాన్ని అత్యంత పవిత్రమైన ప్రాంతంగా స్థానిక భక్తజనం నమ్ముతారు. ఈ ఆలయం శ్రీ గురు దత్తాత్రేయ స్వామి ప్రథమ అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ మహారాజు జన్మభూమిగా కూడా ప్రసిద్ధి. పురాణాల ప్రకారం, గయాసురుడి యజ్ఞాన్ని కుక్కుట (కోడి) రూపంలో భంగం చేసిన శివుడు ఇక్కడ కుక్కుటేశ్వరుడిగా స్థిరపడ్డారని ప్రతీతి. తెల్లని లింగస్వరూపంలో దర్శనమిచ్చే స్వామివారు, పితృముక్తి కోసం భక్తులకు మొదటి గయాగా ప్రసిద్ధి చెందారు. కార్తీక మాసం మొదటి సోమవారంసందర్భంగా, ఈ పవిత్ర క్షేత్రం భక్తులతో అలరారుతోంది. తెల్లవారుజాము నుండే పాదగయ పుష్కరిణిలో పవిత్ర స్నానం చేసిన భక్తజనం, కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్పిస్తున్నారు. ఈ కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతికరమైనదని పురాణాలు చెబుతున్నాయి. సూర్యోదయానికి ముందు నిద్రలేచి, నదీ స్నానం చేసి, మహామృత్యుంజయ మంత్రాలు జపించడం, ఆవునేతి లేదా నువ్వుల నూనెతో దీపారాధన చేయడం వంటి ఈ నియమాలు పాటించినవారు పుణ్యఫలం పొందుతారని పండితులు చెబుతున్నారు. పాదగయ పుష్కరిణి ప్రాంతంలో ఇప్పుడు దేవదీపాల జ్యోతి, 'హర మహాదేవ' గానాలు, భక్తుల భక్తిభావనలు కలిసి ఒక దైవిక వాతావరణం కనిపిస్తోంది.

### డిజిటల్ అరెస్టులపై
## సుప్రీం ఆందోళన
### ప్రణాళిక రూపొందించాలని సిబిఐకి ఆదేశం

**న్యూఢిల్లీ,అక్టోబర్27(నినాదం):** డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జరగాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది.వరుసగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గుం వుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది.ఈసందర్భంగా సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు



కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది.

## దిగివస్తున్న బంగారం ధరలు

### రూ. 1140 మేర తగ్గుదల నమోదు



**హైదరాబాద్,అక్టోబర్27(నినాదం):** ఊహించినట్టుగానే సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలోనే బంగారం ధరలు మరింతగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లల్లో పసిడి ధరల తగ్గుదల, అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం, డాలర్ బలపడుతుండటం వెరసి మల్టీ కమోడిటీ ఎక్సేంజ్‌లో నేడు ట్రేడింగ్ మొదట్లో పసిడి ధరలు తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర గతంతో పోలిస్తే రూ. 1140 మేర తగ్గి రూ. 1,24,480కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1050 మేర తగ్గి రూ.1,14,100 వద్ద తచ్చాడుతోంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లల్లో కూడా పసిడి ధరలు తిరోగమనంలో పయనిస్తున్నాయి. ఔన్స్ బంగారం (24 క్యారెట్) స్పాట్ ధర రూ.0.7 శాతం మేర క్షీణించి 4,082.77 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర కూడా 1 శాతం మేర తగ్గి 4,095.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది.
నేటి ట్రేడింగ్ ముగిసే సమయానికి ధరలు మరింత తగ్గే ఛాన్సుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.అమెరికా, చైనా మధ్య సాను కూల వాతావరణంలో వాణిజ్య చర్చలు జరుగు తుండటంతో సురక్షిత పెట్టుబడి సాధనాలైన పసిడి, వెండికి డిమాండ్ తగ్గు తోందని నిపుణులు చెబుతున్నారు. ప్రామా ణిక వడ్డీ రేట్ల కోత విషయంలో ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తీసుకునే నిర్ణయం గురించి మార్కెట్ వర్గాలు ఎదు రుచూస్తున్నాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం కాస్త నెమ్మదించతో కేంద్ర బ్యాంకు ఫెడ రల్ రిజర్వ్.. వడ్డీ రేట్లల్లో 25 బేసిస్ పా యింట్ల మేర కోత విధించే అవకాశం ఉంది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ జపాన్ మాత్రం వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించే అవకాశం ఉంది.


## బాల సాహిత్యంలో ధృవతార అవసరాల

### అవసరాల రామ కృష్ణారావు వర్థంతి

అవసరాల రామకృష్ణారావు ప్రముఖ సాహితీవేత్త, నవలా రచయిత. తెలుగు సాహిత్యం బతికి బట్టకట్టినంతకాలం గుర్తుంచుకునే కథా భీష్ముడు. ఆయన 1931, డిసెంబర్ 21న చెన్నైలో జన్మించి న రామ కృష్ణారావుకు బాల సాహిత్యంలో అజరామరం గా నిలిచిన చందమామతో ఆయనకు గల బంధం, అనుబంధం విడదీయరానిది.

ఏడు పదుల ఏళ్ళకిందట తన 15 సంవత్సరాల తొలి సంధ్య లో చందమామ 1947 జూలై సంచిక 'లో 'పొట్టిపిచిక కథ'తో ప్రారంభించింది మొదలు మలి సంధ్యలో 80ఏళ్ళ వయసు వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన విశిష్ట కథా రచయిత. పొట్టి పిచిక కథ ప్రారంభ, ముగింపులు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయి.

'పొట్టి పిచిక కథ' రచనే తన విజయ సూత్రం అవుతుందని ఆనాడు, ఏనాడూ అనుకోలే దని చెప్పేవారు. పదిహేనేళ్ల ప్రాయంలో రాసిన, ఈ కథ ఇచ్చే సందేశం నిజంగా అద్భుతం. వెయ్యికి పైగా రచనలు చేసి, తల వంచక, కలం దించక తెలుగు కథకుడిగా కొనసాగి సుదీర్ఘ సాహితీ వ్యాసంగంలో పక్షులతో జంతువులతో మనుషుల్ని కలిపి సామాజికాంశాల్ని అలవోకగా కథా వస్తువులుగా చేసు కోవడానికి చందమామ పత్రికనే భూమిక అని



చెప్పేవారు. చందమామ కథ ఇచ్చిన ఊపుతో తాను రాసిన సుప్రసిద్ధ పిల్లల రచనల్లో 'కేటూ డూప్లికేటూ,' 'మేథ మేట్రిక్స్,' మూడు భాగాలూ, 'ఆంగ్రేజీ మేడీజీ,' 'ఆంగ్రేజీ యమ ఈజీ వంటి అరడజను రచనలు భాగమని కూడా ఆయన ఘనంగా చెప్పుకున్నారు. తెలుగులో నవలలు, కథలు వెయ్యికి పైగా రాసి వన్నెకెక్కి న కథా రచయితగా పేరు తెచ్చు కున్నారు. ఆయన తుని ఎస్సార్ ఉన్నత పాఠశాలలో లెక్కలు, సైన్సు బోధించారు. ఒరిస్సాలో ఇంగ్లీషు రీడర్ గా పని చేశారు. విశాఖ పట్నంలో ఇంగ్లీషు లెక్చరర్ గా పని చేశారు. వృత్తి జీవితమంతా ఆంగ్ల భాష బోధించినా, తెలుగు భాష పై ఉన్న వ్యామోహం తోనే దశాబ్దాల కాలంలో వెయ్యికి పైగా రచనలు మాతృ భాష లోనే చేశారు. ఆధునిక సమాజం తెస్తున్న మార్పుల్లో కొన్నింటికి దూరంగానే ఉన్నా నని అంగీకరించారు.

మనం మనుష్యులం, సహ జీవన సౌభాగ్యం, ఇంకానా అంతరాలు? అడుగో మావయ్య, ఆ వెనకే మేరీ, సంపెంగలూ, సన్నజాజులూ, మేం చేసిన తప్పు మీరూ చేస్తారా?, అది ప్రశ్న, ఇది జవాబు, హెడ్మిస్ట్రెస్ హేమ లత, పేక ముక్కలు, కథా వాహిని, గణిత విశారద, కేటూ, డూప్లికేటూ, అర్థమున్న కథలు, రామ చిలుక, మోహన రాగం, మేథమే ట్రిక్స్ 1, మేథ మేట్రిక్స్2 మేథమే ట్రిక్స్3, అంగ్రేజీ మేడీజీ "తదితర రచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం (1969), తెలుగు విశ్వ విద్యాలయం హాస్య రచయిత పుర స్కారం (1994), జ్యేష్ఠ లిటరరీ అవార్డు (1998), కొలసాని చక్రపాణి అవార్డు (1999), ఢిల్లీ తెలుగు ఎకాడమీ ఉగాది పురస్కారం (2000). ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వైభవం పురస్కారం (2004) తదితర అవార్డులు, పుర స్కారాలు ఆయన కు లభించాయి. అవసరాల 2011, అక్టోబర్ 28న హైదరాబాదులో తుది శ్వాస విడిచి, ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

### టెక్నాలజీ చేరికతో ఊపందుకున్న
## ఆనిమేషన్ కళ
### (28 అక్టోబర్ 'అంతర్జాతీయ ఆనిమేషన్ దినోత్సవం' సందర్భంగా)

మనకు సుపరిచితమైన స్పైడర్ మాన్, మిక్కీ మౌస్, డొనాల్డ్ డక్, టామ్ అండ్ జెర్రీ, ఫిలిమ్ అవతార్, బాహుబలి సినిమా, పౌరాణిక గాథల ఆనిమేషన్ చిత్రాలు లాంటి పాత్రల ప్రభావం మన మనసుల్లో సుస్థిరంగా నాటుకున్నా యి. షార్ట్ వాణిజ్య ప్రకటనలతో మొదలు పూర్తి నిడివిగల చలన చిత్రాల వరకు ఆనిమేషన్ కళకు సృజన జోడించి వినియోగించేస్థాయికి టెక్నాలజీ చేరడం సంతోషదాయకం. సమాజ శ్రేయస్సు కోరే పలు అంశాలను ఆనిమేషన్ కళలో ప్రత్యే కతలుగా, సరళంగా, స్పష్టంగా, అర్థవంతంగా, ఆకర్షణీ యంగా తక్కువ సమయంలో గొప్ప భావాలను వ్యక్తం చేయవచ్చు.

**ఇంటర్నేషనల్ ఆనిమేటెడ్ ఫిలిమ్ అసోసియేషన్ చొరవ:**
28 అక్టోబర్ 1892లో తొలి సారి పారిస్‌లో ఆనిమేషన్ చిత్రం ప్రదర్శించడం జరిగింది. దీనికి గుర్తుగా ఆనిమేషన్ కళకు పెరిగిన అపార ఆదరణను దృష్టిలో ఉంచుకొని వాణిజ్య, చలనచిత్రరంగాల్లో దాని ప్రాముఖ్యతను వివరించే సదుద్దేశ్యంతో "ఇంటర్నేషనల్ ఆనిమేటెడ్ ఫిలిమ్ అసోసియేషన్" నేతృత్వంలో 2002 నుండి ప్రతియేటా 28 అక్టోబర్ రోజున 'అంతర్జాతీయ ఆనిమేషన్ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఆనిమేషన్ డే)' పాటించుట జరుగుచున్నది. ఆనిమేషన్ కళకు సృజనను జోడించి నూతనత్వాన్ని ఆపాదిం చడం, ఆనిమేషన్ కళ వైపుకు యువతను ఆకర్షించడం, ఆనిమేషన్‌లో వినూత్న భావాలను జోడించడం, ఆనిమేషన్ ఆర్ట్ గూర్చి కార్యశాలలు నిర్వహించడం, ప్రఖ్యాత ఆనిమేషన్ ఫిలిమ్‌లను ప్రదర్శించడం, ఆనిమేషన్ కళ వెనుక దాగిన వైజ్ఞానికశాస్త్రాన్ని వివరించడం, ఆనిమేషన్ కళలో నిష్ణా తులను సన్మానించడం లాంటి అంశాలను చర్చించేం దుకు అంతర్జాతీయ ఆనిమేషన్ దినోత్సవ వేదికలను వినియోగించుకుంటారు.

**బహుళ ప్రచారం పొందుతున్న కళ:**
ప్రపంచవ్యాప్తంగా ఆనిమేషన్ ప్రక్రియకు విద్య, వినోదం, వాణిజ్యం, మార్కెటింగ్, శాస్త్రీయ అవగాహన, సృజనశీల కళ, గేమింగ్, సిమ్యులేషన్, సినిమా, షార్ట్ ఫిల్మ్, మెడికల్, రిటైల్, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ లాంటి రంగాల్లో అనంతమైన అవకాశాలు, ప్రయోజనాలు ఉన్నా యి. నిజ జీవితాన్ని నకలు చేస్తూ బొమ్మల కదలికలతో చిత్రాలు తీయడాన్ని ఆనిమేషన్ నైపుణ్య కళ అంటారు. వాస్తవికతకు ఊహను జోడించి అందరికీ అర్థం అయ్యేలా సరళ, వినోదాత్మక చిత్రాల ద్వారా సందేశాన్ని ఇవ్వడం ఆనిమేషన్ ప్రత్యేకత. స్వల్ప వ్యవధిలో అధిక ప్రభావం చూపగల సామర్థ్యం ఆనిమేషన్ కళకు ఉంటుంది. ఆనిమేషన్‌లో సంప్రదాయ, 2డి, 3డి, మోషన్ గ్రాఫిక్స్, స్టాప్ మోషన్, కటౌట్ అండ్ కల్లాజ్, రోటోస్కోపింగ్, సెల్ ఆనిమేషన్ మొదలగు రకాలు ఉన్నాయి. సాధారణ జనాలతో కాకుండా



వ్యాపారవర్గాలలో కూడా ఆనిమేషన్ కళ ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది. డిజిటల్ విప్లవం, అంతర్జాల ప్రభంజనం నేపథ్యంలో ఆనిమేషన్ కళకు అపార ఆదరణ లభించింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ముఖ్యంగా సినిమాలు, టీవీల్లో ఆనిమేషన్ కళ ప్రవేశంతో ఆ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి.

**ఆనిమేషన్ కళ ప్రయోజనాలు:**
అన్ని వర్గాల, వయసుల ప్రజలను ఆనిమేషన్ కళ ఆకర్షిస్తున్నది. ఆనిమేషన్ వీడియోలతో సందేశాలను సులభంగా ఇవ్వడం, ఊహాత్మక పరిధికి అవధులు లేక పోవడంతో సృజనశీలత పెరగడం, వైద్యరంగంలో వినియో గపడడం, ఆకర్షనీయంగా ఉండడం, సులభంగా అవగా హనకు రావడం, వాణిజ్య ప్రకటనలతో ఆకర్షించడం, తేలికగా వేగంగా ప్రజలకు చేరడం, కంటికి ఇంపైన రంగుల చిత్రాలు తీయగలగడం లాంటి ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. 1906లో స్టువార్ట్ బ్లాక్టన్ మొదటి ఆనిమేషన్ చిత్రం 'హ్యూమరస్ ఫేజెస్ ఆఫ్ ఫన్నీ ఫేసెస్' తీయడం జరిగింది. 1928లో వాల్ట్ డిస్నీ 'స్టీంబోట్ విల్లీ' అనబడే ప్రథమ ఆనిమేటెడ్ కార్టూన్ ఫిల్మ్ తీయడం జరిగింది. 1937లో మొదటి పూర్తి నిడివిగల ఆనిమేటెడ్ 'స్నోవైట్' అనే చలనచిత్రాన్ని వాల్ట్ డిస్నీ తీశారు. 1993లో 3డి ఆనిమేషన్ సాఫ్ట్ వేర్ అందుబాటులోకి వచ్చింది.
ఆధునిక డిజిటల్ యుగపు యువత ఆనిమేషన్ కళ పట్ల ఆసక్తిని పెంచుకొని, ఆ రంగాన్ని తమ వృత్తిగా ఎంచుకొని, మరింత సృజనను జోడించి ప్రపంచ మానవాళికి నవ్య ఆనిమేషన్ దృశ్య రుచులను చూపుతారని ఆశిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

### విద్యుత్ రంగ వెలుగులతో దూసుకెళ్తున్న
## తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు


**ఏ రాష్ట్ర అభివృద్ధి అయినా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఉన్న అనేక రంగాల అభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. ము ఖ్యంగా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, సేవా రంగం అనే మూడు రంగాల అభివృద్ధి ప్రత్యక్షంగా రాష్ట్ర అభివృద్ధి పై ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఈ రంగాలు అభివృద్ధి చెందాలంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ అవసరమ వుతాయి. ఈ సౌకర్యాలు రెండు రకాలు ఆర్థిక అవస్థాపన సౌకర్యాలు, సాంఘిక అవస్థాపన సౌకర్యాలు ఆర్థిక అవ స్థాపన సౌకర్యాలనగా శక్తి,(విద్యుత్) నీరు, రవాణా, బ్యాం కింగ్, భీమా, సమాచార వ్యవస్థ ,సాంఘిక అవస్థాపన సౌక ర్యాలు అనగా విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం, నివాసం మొదలైనవి. ఈ అవస్థాపన సౌకర్యాలు అత్యంత ప్రధానమై నది. శక్తి అంటే ఇంధనం విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా వ్యవసాయానికి పరిశ్రమలకు సేవలకు ఇంధనాన్ని అంది స్తారు. ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ ఆధారితం కావడం వల్ల భారతదేశంలో అధిక విద్యుత్ శక్తిని వినియోగించే రాష్ట్రాల్లో తెలంగాణ ఒక రాష్ట్రంగా చెప్పవచ్చు.**

తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు. 1. జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ రామగుండం (ఎన్టిపిసి) 2. కొత్తగూడెం థర్మల్ పవర్ కార్పొరేషన్ పాల్వంచ, ( కేటీపిసి) 3. కాకతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్ భూపాలపల్లి. వీటిలో ఎన్టిపిసి కేంద్ర ప్రభుత్వ సంస్థ కాగా మిగిలిన రెండు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు. ఇవన్నీ కూడా బొగ్గు ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తే సంస్థలు. ఇవేకాకుండా నాగార్జునసాగర్, నిజాంసాగర్, పోచంపాడు, సింగూరు, పులిచింతల సాగునీటి సరఫరా ప్రాజెక్టుల వద్ద హైడ్రో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా 2014 బి2017 ఆర్థిక సంవత్సరంలో లభ్యమయ్యే విద్యుత్ 45,795 మిలియన్ యూనిట్లు. అయితే విద్యుత్ ఉత్పత్తికి డిమాండ్ కు ఎంతో వ్యత్యాసం ఉంది. అంటే విద్యుత్ లోటు ఉంది. ఈ లోటును అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2000 యూనిట్లను చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి కొనుగోలు చేయడానికి ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఎన్టీపీసీ నుంచి మన వాటా ఇంకా 4000 మెగావాట్లు




పొందవలసి ఉంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన టీఎస్ జెన్కో ద్వారా 6000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఉత్పత్తి చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యను అధిగమించడానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి కొత్తగూడెంలలో 14 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి అవసరమైన కార్యాచరణ చేపట్టింది. అంతేకాకుండా పులిచింతల జూరాల జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో జల విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి అనేక చర్యలను చేపట్టింది. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు. 1. తెలంగాణ రాష్ట్ర ఉత్తర మండల విద్యుత్ పంపిణీ కార్పొరేషన్ లిమిటెడ్ 2. తెలంగాణ రాష్ట్ర దక్షిణ మండల విద్యుత్ పంపిణీ కార్పొరేషన్ లిమిటెడ్. ఈ రెండు విద్యుత్ సంస్థలు రాష్ట్రంలో సుమారుగా 1.2 కోట్ల వినియోగదారుల విద్యుత్ అవసరాలను తీరుస్తున్నాయి. తెలంగాణలో గృహ వినియోగదారులు 73% వ్యవసాయ వినియోగదారులు 17% వాణిజ్య వినియోగదారులు 8 శాతం పారిశ్రామిక మరియు ఇతర వినియోగదారులు దాదాపు ఒక శాతం చొప్పున ఉన్నారు. తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు: 1. థర్మల్ విద్యుత్ కేంద్రాలు, 2. సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలు. 3. అల్ట్రా థర్మల్ విద్యుత్ కేంద్రాలు.
థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు. (ఎన్ టి పి సి) ఎన్ టి పి సి: నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ఇది కరీంనగర్ జిల్లా రామగుండంలో 1983లో ఏర్పాటు పూర్తయింది. ఇది పూర్తిగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రం. ఇది మహారత్న కంపెనీ హోదాని కలిగి ఉంది. దీని సామర్థ్యం 2,600 మెగావాట్లు. ఇది దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ. దీనికి అవసరమైన బొగ్గు సింగరేణి క్యాలరీస్ నుంచి నుంచి నీరు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి సరఫరా అవుతుంది. ఈ కేంద్రం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు కేరళ గోవా రాష్ట్రాలకు విద్యుత్ అవసరాలను తీరుస్తుంది. దీనిని కేంద్ర ప్రభుత్వ స్థాపించింది. ఇందులో తెలంగాణ వాటా 580 మెగావాట్లు. ఈ కేంద్రంలో మొత్తం 7 యూనిట్లలో వివిధ ఉత్పత్తిని చేస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి సంస్థ. దేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దీని శాతం 27.2. రామగుండం థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఆర్టిపిసి): ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విద్యుత్ ఉత్పత్తి సంస్థ. దీని సామర్థ్యం 62.5 మెగావాట్లు. 1971 నుండి ఈ కేంద్ర విద్యుత్ ఉత్పత్తిని చేస్తుంది. 3. కొత్తగూడెం దర్బార్ పవర్ కేంద్రం ( కే టి పి సి): దీనిని ఖమ్మం జిల్లాలోని పాల్వంచలో 1966లో స్థాపించారు. దీని మొత్తం సామర్థ్యం 1721 మెగావాట్లు. ఇది కూడా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కేంద్రం. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కార్పొరేషన్ టిఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఇది పనిచేస్తుంది. 4. కాకతీయ థర్మల్ పవర్ కేంద్రం: దీనిని వరంగల్ జిల్లా గణపురం మండలం చల్పూరు గ్రామంలో 2006 శంకుస్థాపన చేశారు 5. హుస్సేన్ సాగర్ థర్మల్ పవర్ స్టేషన్ (హెచ్టిపిఎస్): హైదరాబాద్ రాష్ట్రానికి పరిపాలించే నిజాం 1920లో ఏ ప్రాజెక్టును హుస్సేన్ సాగర్ తీరంలో గల మింట్ కాంపౌండ్ లో 22.5 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్ అవసరాలు తీర్చడానికి నెలకొల్పారు. తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మొదటి విద్యుత్ కేంద్రం ఇది .అయితే ఈ ప్రాజెక్టును కొన్ని అనివార్య కారణాలవల్ల 1992లో మూసివేసి ఆ ప్రదేశంలో ప్రస్తుతం ఉన్న ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ ఎన్టీఆర్ గార్డెన్ నెలకొల్పారు. ఇవే కాకుండా తెలంగాణలో ఏర్పాటు చేయబోయే థర్మల్ పవర్ ప్రాజెక్టులు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, యాదాద్రి స్టేషన్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, మరియు శంకర్పల్లి గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం. ఈ విధంగా తెలంగాణలో విద్యుత్ రంగం స్వావలంబన దిశగా అభివృద్ధి చెంది ప్రస్తుతం విద్యుత్ వెలుగులతో విద్యుత్పత్తి రంగంలో, పంపిణీ రంగంలోనూ తన సత్తాను చాటుతుందనంలో సందేహం లేదు.

**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ),**
**బీఈడీ, ఎంసీజే( జర్నలిజం),**
**పిజిడిసిజే (జర్నలిజం), ఉస్మానియా యూనివర్సిటీ**



# శ్వాస సంబంధిత... అలర్జీలు ఉన్నాయా..?



సాధారణంగా చాలా మందికి అనేక రకాల అలర్జీలు ఉంటాయి. వాటిల్లో శ్వాస సంబంధిత అలర్జీ కూడా ఒకటి. వాతావరణం మారినప్పుడు లేదా సీజన్ మారినప్పుడు, చలికాలంలో శ్వాస సంబంధిత అలర్జీలు ఉన్న వారికి తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. గాలిలో ఉండే కాలుష్య కారకాలు, దుమ్ము, ధూళి కణాలు, పుప్పొడి రేణువులను పీల్చడం వల్ల శ్వాస సంబంధిత అలర్జీలు వస్తుంటాయి. దీంతో చర్మంపై దద్దుర్లు వచ్చి దురదగా ఉంటుంది. అలాగే కొందరికి దగ్గు, జ్వరం, ఆస్తమా, ముక్కు దిబ్బడ వంటి అనారోగ్య సమస్యలు సైతం వస్తాయి. అయితే శ్వాస సంబంధిత అలర్జీలు ఉన్న వారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. కొన్ని చిట్కాలను పాటిస్తే శ్వాస సంబంధిత అలర్జీలు తగ్గుతాయి.

**హెర్బల్ టీ...** శ్వాస సంబంధిత అలర్జీలు తగ్గాలంటే అందుకు హెర్బల్ టీలు అద్భుతంగా పనిచేస్తాయి. మీకు నచ్చిన ఏదైనా హెర్బల్ టీని సేవించవచ్చు. లేదా అశ్వగంధతోనూ హెర్బల్ టీ తయారు చేసి తాగవచ్చు. అశ్వగంధ, బల, విదరి అనే మూలికలను సమాన భాగాలుగా తీసుకుని పొడి చేయాలి. ఒక కప్పు నీటిలో ఆ పొడిని 1 టీస్పూన్ మోతాదులో వేసి 3 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత అందులో 5 నుంచి 10 చుక్కల మహా నారాయణ తైలం వేసి బాగా కలపాలి. ఈ హెర్బల్ టీని 15 నిమిషాలకు ఒకసారి ఒక సిప్‌లా వేసి తాగాల్సి ఉంటుంది. అలా అయిపోయే వరకు దీన్ని తాగాలి. ఇలా చేస్తుంటే అలర్జీలు తగ్గుతాయి. అయితే మహా నారాయణ తైలం లేకపోతే దానికి బదులుగా నెయ్యిని సైతం వాడుకోవచ్చు. అలాగే శ్వాస సంబంధిత అలర్జీలు తగ్గేందుకు త్రిఫల చూర్ణం కూడా బాగానే పనిచేస్తుంది. రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ త్రిఫల చూర్ణం కలిపి తాగాలి. దీని వల్ల అలర్జీలు తగ్గుతాయి. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది.

**నెయ్యి...** శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు లేదా అలర్జీలు ఉన్నవారు చల్లని వాతా వరణంలో ఉండకూ డదు. బయట తిరగాల్సి వస్తే మాస్క్ ధరించడం మేలు చేస్తుంది. దీని వల్ల కాలుష్య కారకాలు, దుమ్ము, ధూళి కణాలు, పుప్పొడి రేణువులు ముక్కులో చేరి అలర్జీలను కలిగించకుండా అడ్డుకోవచ్చు. శ్వాస సంబంధిత అలర్జీలు ఉన్నవారికి నెయ్యి కూడా బాగానే పనిచేస్తుంది. రాత్రి పూట నిద్రించడానికి ముందు కొద్దిగా నెయ్యిని తీసుకుని కరిగించి ఒక్కో ముక్కు రంధ్రంలో ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున నెయ్యి వేయాలి. ఇలా చేస్తున్నా కూడా సమస్య తగ్గుతుంది. అలాగే శ్వాస అలర్జీలు ఉన్నవారు ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కూడా అలర్జీలు వస్తాయి. కనుక ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.

**ఆహారాలు...** శ్వాస అలర్జీలు ఉంటే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలి. పాలు, పాల ఉత్పత్తులను చలికాలంలో లేదా సీజన్ మారినప్పుడు తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేస్తే మంచిది. కొవ్వు తీసిన ఉత్పత్తులను అయినా సరే తీసుకోవచ్చు. అలర్జీలు ఉన్నవారు పాలు, పాల ఉత్పత్తులకు వీలైనంత వరకు దూరంగా ఉండడం మేలు. కొందరికి డ్రై ఫ్రూట్స్, ఊరగాయలు, వెనిగర్, బ్రెడ్ వంటి ఆహారాలు పడవు. కొందరికి పల్లీలు తింటే అలర్జీలు వస్తాయి. ఫుడ్ అలర్జీలు ఉన్నవారు కూడా శ్వాస అలర్జీ పట్ల జాగ్రత్తగా ఉండాలి. విటమిన్ సి ఉండే ఆహారాలను తింటుంటే ఈ సమస్య కొంత వరకు తగ్గుతుంది. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న ఆహారాలను తీసుకుంటున్నా మేలు జరుగుతుంది. ఈ విధంగా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకుంటుంటే అలర్జీ సమస్య నుంచి దూరంగా ఉండవచ్చు.

## జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే...



నల్లటి, ఒత్తైన జుట్టు కావాలని ఎవరు మాత్రం అనుకోరు. కేవలం ఆడవారే కాదు.. మగవారికి కూడా జుట్టు ఊడిపోవటం అన్నది ఓ ప్రధాన సమస్యగా మారిపోయింది. వందలు, వేలు పెట్టి ఆయిల్స్, షాంపులు వాడినా ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు. అయితే, జుట్టు ఊడిపోవటానికి చాలా కారణాలు ఉంటాయి. ఆ కారణాల్లో ప్రధానమైనది పోషకాల లోపం. విటమిన్స్ లోపం ఉంటే జుట్టు విపరీతంగా ఊడిపోతుంది. మరీ ముఖ్యంగా బయోటిన్ లోపం ఉంటే జుట్టుపై చాలా ప్రభావం పడుతుంది. ఎందుకంటే జుట్టుకు అవసరమైన కెరాటిన్‌ను తయారు చేయటంలో బయోటిన్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. బయోటిన్ సరైన స్థాయిలో అందకపోతే కెరాటిన్ తయారీపై ప్రభావం పడుతుంది. అందుకే బయోటిన్ పుష్కలంగా ఉండే ఈ 5 ఆహారాలను డైట్‌లో తప్పని సరిగా చేర్చుకోవాలి.

**గుడ్లు...**
నాన్ వెజ్ తినే వారికి గుడ్లు బెస్ట్ చాయిస్. గుడ్లలో బయోటిన్ పుష్కలంగా ఉంటుంది. అంతే కాదు ప్రొటీన్ కూడా అధికంగా ఉంటుంది. ఈ రెండు జుట్టు పెరుగుదలకు ఉపయోగపడతాయి. ప్రతీ రోజూ ఉడకబెట్టిన గుడ్లు కానీ, ఆమ్లెట్ కానీ తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

**బాదాం...**
బాదాంలో బయోటిన్, విటమిన్ ఈ, హెల్తీ ఫ్యాట్స్ ఉంటాయి. ప్రతీ రోజూ 10 బాదాం గింజల్ని తింటే జుట్టు చాలా సిల్కీగా తయారు అవుతుంది. వెంట్రుకలు విరిగిపోకుండా కూడా ఉంటాయి. ప్రతీ రోజూ ఉదయం నాన బెట్టిన బాదాం గింజల్ని తీసుకోవటం చాలా మంచిది.

**స్వీట్ పొటాటో...**
స్వీట్ పొటాటోలో బయోటిన్ అధికంగా ఉంటుంది. బయోటిన్‌తో పాటు బీటా కెరోటిన్ జుట్టుకు అవసరమైన ఇతర పోషకాలు కూడా ఉంటాయి. ప్రతీ రోజూ స్వీట్ పొటాటో తింటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.

**శనగలు...**
శనగల్లో కేవలం బయోటిన్ మాత్రమే కాదు.. ప్రొటీన్, ఐరన్, జింక్ కూడా అధిక మొత్తంలో ఉంటాయి. అవి మన జుట్టును రూట్స్ నుంచి ఆరోగ్యంగా చేస్తాయి.

**పాలకూర...**
జుట్టును ఆరోగ్యంగా ఉంచే ఆకు కూరల్లో పాలకూర మొదటి స్థానంలో ఉంటుంది. ఇందులో బయోటిన్, ఐరన్, ఫోలేట్, విటమిన్ సీ అధికంగా ఉంటాయి. ఐరన్ కారణంగా జుట్టు ఊడిపోతూ ఉంటే.. ఆ సమస్యను పాలకూర ఇట్టే పరిష్కరిస్తుంది.

## జుట్టుకు రంగు వేసుకుంటారా?



నేటి కాలంలో జుట్టుకు రంగు వేసుకోవడం సాధారణ విషయంగా మారింది. అనేక మంది ఇంట్లోనే జుట్టుకు రంగు వేసుకుంటూ ఉంటారు. అయితే, హెయిర్‌డైల విషయంలో అప్రమత్తంగా ఉండకపోతే పలు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని రకాల హెయిర్ డైలల్లో పారా-ఫినైలీన్‌డైఅమైన్ (పీపీడీ) అనే రసాయనం ఉంటుంది. రంగు ఎక్కువ కాలం పాటు జుట్టుపై నిలిచి ఉండేందుకు హెయిర్ డైలల్లో ఈ రసాయనాన్ని వాడతారు. ఇలాంటి రంగులను ఎక్కువ కాలం పాటు వాడితే పీపీడీ వల్ల అలర్జీలు వచ్చే ఛాన్సుంది. ఇక ఇది రక్త ప్రవాహంలోకి చేరితే సమస్యలు మరింత తీవ్ర అవుతాయి. ఈ రసాయనాన్ని ఫిల్టర్ చేసే క్రమంలో కిడ్నీలపై భారం పెరుగుతుంది. వైద్యులు చెప్పే దాని ప్రకారం, నెత్తిపై ఉన్న చర్మం ఇతర ప్రాంతాలతో పోలిస్తే కాస్త మందంగా ఉంటుంది. ఇక్కడ రక్తనాళాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. అంతేకాకుండా, ఇక్కడ చర్మంలో నుంచి వివిధ రకాల రసాయనాలు త్వరగా శరీరంలోకి ఇంకిపోతాయి. కాబట్టి పీపీడీతో సమస్యలు మరింత పెరుగుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యలు రాకుండా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముందుగా మీరు వేసుకోబోయే హెయిర్ డైతో ప్యాచ్ టెస్టు చేయించుకోవాలి. ఇందులో భాగంగా చేయిపై కొద్దిగా రంగును అప్లై చేయాలి. ఆ తరువాత అలర్జీ రియాక్షన్‌లు ఏవీ రాకపోతేనే ఆ హెయిర్‌డైని వినియోగించాలి. నెత్తిపై హెయిర్ డైని ఎక్కువ సేపు ఆరబెట్టకుండా వీలైనంత త్వరగా కడిగేసుకుంటే కూడా రిస్క్ కొంత తగ్గుతుంది. ఇలాంటి హెయిర్ డైలకు బదులు హెన్నా, ఇండిగో లాంటివి వాడితే ఎలాంటి ఇబ్బందీ ఉండదు. హెయిర్ డైలను వాడక తప్పదని అనుకుంటే పీపీడీ-ఫ్రీ, అమోనియా-ఫ్రీ అని లేబుల్స్ ఉన్న ఉత్పత్తులనే వాడాలి. నిత్యం హెయిర్ డైని వాడే వారికి నీరసంగా ఉండటం, వాపు లాంటివి కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. పర్మనెంట్ హెయిర్ డైలకు బదులు సెమీ పర్మెనెంట్ డైలను ఎంచుకుంటే ముప్పును చాలా వరకూ తగ్గించుకోవచ్చు.

## వెల్లుల్లి రెబ్బలు...



వెల్లుల్లిని మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. వెల్లుల్లిని వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. మసాలా లేదా నాన్ వెజ్ వంటకాల్లో, ఇతర కూరల్లోనూ వెల్లుల్లిని ఎక్కు వగా వాడుతారు. అయితే ఆయుర్వేద ప్రకారం వెల్లుల్లి ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ప్రయోజ నాలను అందిస్తుంది. వెల్లుల్లిని నేరుగా అలాగే పచ్చిగా తింటే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుం టారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని నేరుగా తినలేరు. కానీ వెల్లుల్లి రెబ్బలను పెనంపై కాస్త వేయిస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, వాటిని చాలా సులభంగా తినవచ్చు. వెల్లుల్లి రెబ్బలను వేయించి తింటున్నా కూడా ఎన్నో లాభాలు కలుగుతాయి. రోజూ 2 నుంచి 4 వెల్లుల్లి రెబ్బలను పెనంపై కాస్త వేయించి ఉదయం పరగడుపునే తింటుండాలి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు.

**కొలెస్ట్రాల్ ఉన్నవారికి..** వెల్లుల్లి రెబ్బలను వేయించి తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి వెల్లుల్లి రెబ్బలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి వెల్లుల్లి రెబ్బలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే వీటిని రోజూ ఉదయం పరగడుపునే వేయించి తినడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, ఫ్లూ వంటి సమస్యలను తగ్గించుకోవచ్చు. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది సహజసిద్ధమైన యాంటీ బయోటిక్ పదార్థంగా పనిచేస్తుంది. అందువల్ల వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. వ్యాధుల నుంచి బయట పడవచ్చు. శరీరంలోని అనేక రకాల బ్యాక్టీరియా, వైరస్ లు నశిస్తాయి. ఆరోగ్యంగా ఉంటాము.

**లివర్ ఆరోగ్యానికి..**
వెల్లుల్లి రెబ్బల్లో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి లివర్ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. లివర్ లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా చేస్తాయి. దీని వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే శరీరంలోని టాక్సిన్లు సైతం బయటకు వెళ్లిపోతాయి. వెల్లుల్లి రెబ్బలను తింటుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులు, క్రిములు నశిస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వెల్లుల్లి రెబ్బలను వేయించి తింటుంటే ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

మార్కెట్

## సైబర్ దాడులు కారణం కాదు

### మెగా కాంట్రాక్ట్ కోల్పోవడంపై టీసీఎస్ స్పష్టత


భారత దిగ్గజ ఐటీ సంస్థ టీసీఎస్‌తో సుదీర్ఘకాలంగా ఉన్న ఒక బిలియన్ డాలర్ కాంట్రాక్ట్‌ను మార్క్స్ అండ్ స్పెన్సర్ కంపెనీ ముగించుకుంది. సైబర్ దాడులకు సంబంధించి టీసీఎస్ వైఫల్యాల వల్లే ఈ కాంట్రాక్టును ఎం అండ్ ఎస్ కంపెనీ పునరుద్ధరించలేదని యూకే మీడియా 'టెలిగ్రాఫ్' కథనం ప్రచురించింది. దీనిపై టీసీఎస్ స్పందిస్తూ.. ఆ వార్తలను తోసిపుచ్చింది. అవన్నీ తప్పుడు కథనాలంటూ స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన నివేదికలో పేర్కొంది. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ రిటైల్ సంస్థ మార్క్స్ అండ్ స్పెన్సర్‌కు టీసీఎస్ గత కొన్నేళ్లుగా టెక్నాలజీ హెల్ప్‌డెస్క్ సేవలందిస్తోంది. అయితే, ఈ ఏడాది ఏప్రిల్‌లో మార్క్స్ అండ్ స్పెన్సర్‌పై జరిగిన సైబర్ దాడి కారణంగా ఈ సంస్థకు దాదాపు 300 మిలియన్ పౌండ్ల నష్టం వాటిల్లింది. ఈ దాడుల నేపథ్యంలో టీసీఎస్‌తో ఒక బిలియన్ డాలర్ల హెల్ప్‌డెస్క్ కాంట్రాక్ట్‌ను ఎం అండ్ ఎస్ కంపెనీ పునరుద్ధరించుకోలేదని 'ది టెలిగ్రాఫ్' తమ కథనంలో వెల్లడించింది.

**ఎస్‌బీఐలో 3,500 ఆఫీసర్ల నియామకాలు...** దీనిపై టీసీఎస్ స్పందించింది. "ఈ డీల్‌పై యూకే మీడియాలో వచ్చిన కథనంలో చాలా అవాస్తవాలు ఉన్నాయి. కాంట్రాక్టు విలువ, అది ముగించిన తీరుపై ఆర్టికల్‌లో ఉన్న సమాచారం పూర్తిగా తప్పు. మార్క్స్ అండ్ స్పెన్సర్ సర్వీస్ డెస్క్ కాంట్రాక్ట్ కోసం ఈ ఏడాది జనవరిలోనే టెండర్ ప్రక్రియ జరిగింది. ఏప్రిల్‌లో జరిగిన సైబర్ దాడులకు ముందే హెల్ప్ డెస్క్ సేవలకు మరో కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని బ్రిటిష్ రిటైలర్ నిర్ణయించుకుంది. సైబర్ దాడులకు, ఈ కాంట్రాక్ట్ ముగింపునకు ఎలాంటి సంబంధం లేదు. నిరాధార అంశాలతో రాసిన కథనం అది. ఇతర విభాగాల్లో ఎం అండ్ ఎస్ సంస్థతో టీసీఎస్ వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోంది. ఈ రెండు కంపెనీల మధ్య సుదీర్ఘ అనుబంధం ఉండటం గర్వకారణం" అని టీసీఎస్ తమ ఫైలింగ్‌లో స్పష్టం చేసింది. ఇక, ఏప్రిల్ నాటి సైబర్ దాడుల గురించి ప్రస్తావిస్తూ.. "మార్క్స్ అండ్ స్పెన్సర్‌కు టీసీఎస్ ఎలాంటి సైబర్ సెక్యూరిటీ సర్వీసులను అందించలేదు. ఇక, మా నెట్‌వర్క్‌లు, సిస్టమ్స్‌ను మేం క్షుణ్ణంగా తనిఖీ చేశాం. మా వ్యవస్థలపై ఎలాంటి సైబర్ దాడులు జరగలేదు" అని భారత ఐటీ సంస్థ వెల్లడించింది.




## లాభాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 567 పాయింట్లు జంప్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. వరుసగా ఆరు రోజుల పాటు వరుస లాభాలు చవిచూసిన సూచీలు.. శుక్రవారం విరామం తీసుకున్నాయి. మళ్లీ ఈ వారాన్ని లాభాలతో మొదలుపెట్టాయి. ముఖ్యంగా అమెరికాలో ఊహించిన దానికంటే తక్కువ ద్రవ్యోల్బణం నమోదు కావడం మన సూచీలకు కలిసొచ్చింది. దీనివల్ల 2025లో ఫెడ్ రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు బలపడ్డాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే భారత్ వంటి మార్కెట్లలోకి నిధుల ప్రవాహం పెరుగుతుంది. దీనికితోడు అమెరికా-చైనా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలతో సూచీలు దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఉదయం 84,297.39 పాయింట్ల లాభంతో (క్రితం ముగింపు 84,211.88) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రడేలో 84,932.08 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 566.96 పాయింట్ల లాభంతో 84,778.84 వద్ద ముగిసింది. నిఫ్టీ 170.90 పాయింట్ల లాభంతో 25,966.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.25గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్, ఎటెర్నల్, ఎస్‌బీఐ, టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెహికల్స్ రాణించాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, బీఈఎల్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.49 వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4044 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### యాప్, వెబ్‌సైట్‌లో ఓలా ఎలక్ట్రిక్ స్పేర్ పార్టులు



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ విక్రయానంతర సేవలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా సర్వీసు నెట్‌వర్క్‌ను ఓపెన్ ప్లాట్‌ఫామ్‌గా తీర్చింది. అంటే ప్రొప్రైటరీ సర్వీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, టెక్నాలజీని సొంతంగా గ్యారేజీలు నిర్వహించేవారు, ఫ్లీట్ ఆపరేటర్లు ఓపెన్‌గా పొందొచ్చని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. అంటే స్పేర్‌పార్టులు, డయాగ్నస్టిక్ టూల్స్, సర్వీస్ ట్రైనింగ్ మాడ్యుల్స్ కేవలం కస్టమర్లకే కాకుండా.. గ్యారేజీలు మెకానికల్‌లు, ఫ్లీట్ ఆపరేటర్లు పొందొచ్చని ఓలా ఎలక్ట్రిక్ పేర్కొంది.

**31 నుంచి లెన్స్‌కార్ట్ ఐపీఓ.. ధరల శ్రేణి ఇదే..**
హైపర్ సర్వీస్‌లను మరింత మెరుగుపరచడంలో భాగంగా నేటి నుంచి ఓలా ఎలక్ట్రిక్ కస్టమర్ యాప్, వెబ్‌సైట్‌లో హైక్వాలిటీ, అధీకృత విడిబాగాలను పొందొచ్చని కంపెనీ ప్రకటనలో తెలిపింది. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండబోదని స్పష్టంచేసింది. దశలవారీగా డయాగ్నిస్టిక్ టూల్స్, టెక్నీషియన్ సర్టిఫికేషన్ ప్రోగ్రాములను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవీశ్ అగర్వాల్ వెల్లడించారు. విక్రయానంతర సేవలపై వినియోగదారుల్లో నెలకొన్న అసంతృప్తిని తగ్గించేందుకు ఓలా ఎలక్ట్రిక్ దీనిపై దృష్టి పెట్టింది. ఆ మధ్య దేశవ్యాప్తంగా పెద్దఎత్తున స్టోర్లను తెరిచిన ఓలా ఎలక్ట్రిక్.. తాజాగా ఈ సేవలను మరింత మెరుగుపరచడంపై దృష్టి సారించింది.

### భారత్-లండన్ మధ్య ఇండిగో నాన్‌స్టాప్ విమాన సర్వీసులు



దేశీయ విమాన యాన సంస్థ ఇండిగో.. ముంబయి-లండన్ మధ్య రోజువారీ నాన్‌స్టాప్ విమాన సర్వీసులను ప్రారంభించింది. బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ విమానం లండన్‌లోని హీత్రో విమానాశ్రయం నుంచి భారత్‌కు నేరుగా విమాన సేవలను అందించనుంది. దీంతో భారత్-యూకేల మధ్య విమాన ప్రయాణ సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ఈ విమానం ప్రతిరోజూ ముంబయి నుంచి మధ్యాహ్నం 2.45 గంటలకు బయలుదేరి, లండన్ కాలమానం ప్రకారం సాయంత్రం 7.20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో లండన్ నుంచి రాత్రి 9.30 గంటలకు బయలుదేరే విమానం, మరుసటి రోజు ఉదయం 11.45 గంటలకు ముంబయికి చేరుకుంటుందని ఆ సంస్థ తెలిపింది. ఈ మార్గంలో ఇండిగో కొత్తగా ప్రవేశించడం సంస్థ అంతర్జాతీయ విస్తరణలో కీలక మైలురాయి అని ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలిపారు. రెండు ఆర్థిక కేంద్రాలను కలిపే ఈ సేవలతో వ్యాపార, పర్యాటక ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు లభించనున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక బంధాలను బలపరచాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ నిర్ణయం ద్వారా భారత్- యూకేల మధ్య ప్రమాణం మరింత సులభతరమ వుతుందని తెలిపారు. ఇటీవలే సంస్థ కోపెన్‌హెగెన్, ఆమ్‌స్టర్‌డామ్, మాంచెస్టర్‌లకు విమాన సర్వీసులను ప్రారంభించింది. అంతర్జాతీయ విస్తరణలో భాగంగా ఇండిగో ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

## ఏజీఆర్ బకాయిల అంశం.. వొడాఫోన్ ఐడియాకు సుప్రీంలో భారీ ఊరట




సవరించిన స్థూల ఆదాయం (ఏజీఆర్) బకాయిల లెక్కింపు వ్యవహారంలో ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. 2016-17 వరకు బకాయిల కోసం టెలికాం విభాగం (డాట్) ఇచ్చిన అదనపు పన్ను డిమాండ్‌లపై కంపెనీ చేస్తోన్న అభ్యంతరాలను పరిశీలించేందుకు కేంద్రానికి అత్యున్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. డాట్ తాజా పన్ను డిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ వొడాఫోన్ ఐడియా వేసిన పిటిషన్‌పై కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 2016-17 కాలానికి అదనపు ఏజీఆర్ చెల్లించాల్సిందిగా డాట్ ఇటీవల కంపెనీకి నోటీసులు ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ.. రూ.5,606 కోట్ల అదనపు పన్నును డిమాండ్ చేసింది. అంతేగాక, 2018-19 వరకు ఐడియా సెల్యులార్ గ్రూప్, వొడాఫోన్ ఐడియా కోసం లైసెన్సు ఫీజు బకాయిల మొత్తాన్ని కూడా సవరించింది. దీంతో కంపెనీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఏజీఆర్ బకాయిలపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పు పరిధిని దాటి డాట్ పన్ను డిమాండ్ చేస్తోందని కంపెనీ వాదించింది. తాజా పన్ను డిమాండ్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించింది. సైబర్ దాడులు కారణం కాదు.. మెగా కాంట్రాక్ట్ కోల్పోవడంపై టీసీఎస్ స్పష్టత ఈ విచారణ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ.. "వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 49శాతం వాటా ఉంది. దాదాపు 20 కోట్ల మంది వినియోగదారులు ఈ సేవలపై ఆధారపడ్డారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడేందుకు.. కంపెనీ లేవనెత్తిన అభ్యంతరాలను పరిశీలించేందుకు కేంద్రం సుముఖంగా ఉంది" అని కోర్టుకు తెలిపారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. "ఇది విధానపరమైన అంశం. ఇందులో కేంద్రాన్ని అడ్డుకునేందుకు ఎలాంటి కారణం కన్పించట్లేదు. అందువల్ల కంపెనీ వేసిన రిట్ పిటిషన్‌ను కొట్టేస్తున్నాం" అని వెల్లడించింది. వొడాఫోన్ ఐడియా లేవనెత్తిన అంశాలను పరిశీలించేందుకు కేంద్రానికి అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామాలతో నేడు స్టాక్ మార్కెట్లలో వొడాఫోన్ ఐడియా షేర్లు రాణించాయి.

### మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27 (నినాదం):** కొంపల్లి, దూలపల్లి, గుండ్లపోచంపల్లి, దుండిగల్, మేడ్చల్, తుంకుంట మునిసిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తిచేశారు. ఎన్నికలు లేకపోవడం వల్ల అభివృద్ధి కొంటుపడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఎన్నికలు జరిగితే వారికి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు పూర్తి చేసి త్వరలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెమ్మి నాగామణి కొంపల్లి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ సర్పంచ్ దుండిగల్, బైరి ఈశ్వర్ మాజీ సర్పంచ్ గుండ్లపోచంపల్లి, యు. సత్యనారాయణ మాజీ చైర్మన్ మార్కెట్ కమిటీ మేడ్చల్, మలన్‌లలి అనిత లలి మాజీ జెడ్ పి టి సి శామీర్పేట్, జె. దేవరాజ్ మాజీ కౌన్సిలర్ మేడ్చల్ మున్సిపాల్, యు.మహేష్ మాజీ వార్డ్ మెంబర్ లింగపూర్, బి.మదుసూదన్ మాజీ వార్డ్ మెంబర్ దులపల్లి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరిలో 206 వైన్ షాపులు

### కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సమక్షంలో డ్రా







**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్27,(నినాదం):** మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్ పరిధిలో 118 వైన్స్ షాప్ టెండర్ లకు గాను సోమవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆధ్వర్యంలో డ్రా తీయడం జరిగింది. మల్కాజిగిరి యూనిట్ పరిధి 88 వైన్స్ షాప్ లకు గాను మేడ్చల్ మల్కాజిగిరి అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో డ్రా తీయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో రంగారెడ్డి ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్, మేడ్చల్ మల్కాజిగిరి సూపరెండెంట్ ఇతర అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతగా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పటాన్‌చెరు, అక్టోబర్.27(నినాదం):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజామున నుంచే భక్తులు స్వామి వారి దర్శనార్థం భారీగా తరలివచ్చారు. ప్రభాత వేళలో మహా రుద్రాభిషేకం, సామూహిక అభిషేక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ అధ్యక్షతన కార్తీకమాస ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, "కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించాం. దీపాలను వెలిగించేందుకు ప్రత్యేక మండపం ఏర్పాటు చేసాం. ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తాం" అని తెలిపారు. అలాగే ఆలయ అర్చకులు ప్రహల్లాద మాట్లాడుతూ, "ఈరోజు స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించాం. కార్తీకమాసం పొడవునా ప్రతిరోజూ స్వామివారి అభిషేక కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మల్లేష్, శ్రీనివాస్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**సంబంధిత అధికారులకు ఆదేశాలు చేసిన అధికారులు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 138 ఫిర్యాదులు**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్27,(నినాదం):** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, 138 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మైసమ్మ ఆలయాన్ని కూల్చివేయొద్దు

**ఎన్కతలలో అడ్డుకున్న గ్రామస్తులు**



**వికారాబాద్, అక్టోబర్ 27(నినాదం):** అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని జిల్లా పరిధిలోని మోమిన్ పేట్ మండలం, ఎన్కతల గ్రామానికి చెందిన రైతులు మండిపడ్డారు. టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు సిద్ధమవగా సోమవారం రైతులు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉందన్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ప్రభుత్వం సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు టీ ఎస్ ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని అధికారులను కోరారు. పనులు నిలిపివేయవలసిందిగా డిమాండ్ చేశారు. దీంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోమిన్ పేట ఎస్ఐ అరవింద్ నేతృత్వంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలతో చర్చించి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధిని గ్రామస్తులు అడ్డుకోకూడదని, ఇదే సమయంలో ప్రజల మనోభావాలను కూడా అధికారులు గౌరవించాలని ఎస్ఐ అరవింద్ అన్నారు.

# పోలీసుల త్యాగాలు సేవలు వెలకట్టలేనివి





**జవహర్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ**

**జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌ఓ సైదయ్య**

**జవహర్‌నగర్, అక్టోబర్ 27, (నినాదం):** పోలీసుల త్యాగాలు వారి సేవలు వెలకట్టలేనివి అని జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య పేర్కొన్నారు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు (ఐపీఎస్) ఆదేశాల మేరకు పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం జవహర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసుల సాహసాలు విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని నేర పరిశోధన ప్రజల సంరక్షణ లో పోలీసుల సేవలు వెలకట్టలేనివని కళ్ళముందు నిత్యం ఏ కష్టం కలిగిన ముందుగా గుర్తొచ్చేవారు పోలీస్, కాకి డ్రెస్ యేనని, ఆయన తెలిపారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాదిమంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో తమ జీవితాలను అంకితం చేసిన వారందరికీ పేరుపేరునా సెల్యూట్ చేస్తున్నామన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల వీరత్వానికి గుర్తుగా అక్టోబర్ 21 నుండి జరుపుకునే పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జవహర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ బాలాజీ నగర్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఫైరింగ్ కట్టవరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, పౌరులు తదితరులు పాల్గొనడం ముదాబావమని తెలిపారు. విధి నిర్వహణలో అమరులు అయినటువంటి పోలీసుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో ఎస్సైలు, అడ్మిన్ ఎస్ఐ ఇద్రిస్ అలీ, రాము నాయక్, వేణుమాధవ్ ,మౌనిక, జవహర్ నగర్ పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగారెడ్డిలో 249 మద్యం దుకాణాల కేటాయింపు





**రంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 27 (నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలో సోమవారం 249 మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహించి కేటాయింపులు చేశారు. శంషాబాద్ లోని మల్లికా కన్వెన్షన్ హాల్ లో సరూర్ నగర్ యూనిట్ 138 రిటైల్ దుకాణాలకు, శంషాబాద్ యూనిట్ 111 రిటైల్ మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహించారు. సరూర్ నగర్ యూనిట్ కు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, శంషాబాద్ యూనిట్ కు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారము పూర్తి పారదర్శకతతో 2025 – 2027 సంవత్సరానికి గాను లాటరీ నిర్వహించి ఈ దుకాణాలు కేటాయించినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలో మొత్తం 249 ఎ4 షాపులు ఉండగా, అందులో సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ 138 మద్యం దుకాణాలకు సంబంధించి 7,845 శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్ 111 మద్యం దుకాణాలకు సంబంధించి 8,536 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి ఉజ్వల రెడ్డి, శంషాబాద్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి కృష్ణప్రియ పర్యవేక్షణలో మద్యం దుకాణాల ఎంపిక జరిగింది.

## అధికారుల వద్ద అటెండర్ల హడావిడి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్27,(నినాదం):** కాప్రా తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్ ఓవర్ యాక్షన్.. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంఆర్ఓ ను కలవాలని వెళ్లిన విలేకర్లతో అటెండర్ నిర్లక్ష్యం.. పైరవీల కోసం వచ్చిన వారికి ఇచ్చిన ప్రాధాన్యత కూడ ఇవ్వక పోవడంతో అవమానంగా బావించి అక్కడి నుండి మీడియా ప్రతినిధులు వెళ్లిపోయారు. అధికారుల వద్ద అటెండర్ల పద్ధతి మార్చుకోవాలని సమాచారం కోసం వచ్చే విలేకర్లకు సమయం ఎంతో ముఖ్యమైనదని ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్ట్‌లు స్పందించారు.

### స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలకై..

# ప్రభుత్వంతో యుద్ధానికి సిద్ధం



**వికారాబాద్, అక్టోబర్ 27(నినాదం ):** విద్యార్థులకు అందించే స్కాలర్ షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ సాధించేందుకు విద్యార్థులు ప్రభుత్వం పై యుద్ధానికి సిద్ధం కావాలని ఏ బి వి పీ జిల్లా కన్వీనర్ హరీష్ రావు పిలుపునిచ్చారు. సోమవారం స్కాలర్ షిప్, ఫీజు రియాంబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ చౌరస్తా వద్ద బైఠాయించి విద్యార్థులు నిరసన తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న గత 3 సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించవలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8300 కోట్ల విడుదల చేయక విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని అన్నారు. సకాలంలో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవటం వలన ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు కళాశాలలను మూసుకునే దుస్థితి దాపురించిందని, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వం విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు సర్టిఫికెట్స్ జారీ చేయటం లేదని ఫలితంగా విద్యార్థులు ఉన్నత విద్య కొనసాగించటంలేదన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని వెంటనే ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన భారీ స్థాయి ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ జాయింట్ సెక్రటరీ శివ సాయి శరత్ శివ మంజునాథ్ మధు నందు జాశ్వంత్ మనిష లోకేష్ ఆదిత్య ముజామిల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షినగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



**కాప్రా, అక్టోబర్ 27 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని మీనాక్షి నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. అక్కడ జరుగుతున్న రోడ్డు వర్క్‌ను ఎమ్మెల్యే కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ గురించి అడగగా వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సురేష్ గుప్త, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు, కాలని వాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న హాస్టల్‌కు కొత్త జీవం

**రూ.70 లక్షలతో పనులు ప్రారంభం**



**జిన్నారం, అక్టోబర్ 27 (నినాదం):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ విద్యార్థుల హాస్టల్ గత కొంతకాలంగా శిథిలావస్థలో ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కి తెలియజేయగా,వెంటనే పరిశ్రమల ప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి రూ. 70 లక్షల రూపాయల నిధులతో నూతన భవన నిర్మాణానికి ఆమోదం తెలిపారు.ఈరోజు పాత శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాన్ని తొలగిస్తూ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నూతన భవనాన్ని మంజూరు చేసినందుకు స్థానిక నాయకులు, విద్యార్థులు, మంత్రి దామోదర్ రాజనర్సింహ కు మరియు పరిశ్రమల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, మేదరి శంకరయ్య, గోకర్ వెంకటేష్, యనగండ్ల నరేందర్, పల్నాటి భాస్కర్, శ్రీనివాస్ యాదవ్, బాల్‌రెడ్డి, ఎర్రవల్లి ప్రవీణ్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి





**వికారాబాద్, అక్టోబర్ 27(నినాదం):** సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జిల్లాలోని 59 మద్యం షాపులకు లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలోని 59 మద్యం షాపులకు గాను 1808 మంది టెండర్లు వేశారు. ఇందులో వికారాబాద్ సర్కిల్ లో 12, తాండూర్ 18, పరిగి 15, కొడంగల్ 8, మోమినిపేట్ 6 మద్యం షాపులకు ఆసక్తిగల వారని నుండి దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో మద్యం షాపుల కేటాయింపులను లాటరీ పద్ధతిలో నిర్వహించారు. దీంతో టెండర్లు వేసిన వారు కొండంత ఆశతో కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్నారు. లక్కు కలిసి రానివారు నిరుఉత్సాహంతో వెనుదిరిగారు. లక్కు కలసి వచ్చిన వారు ఉత్సాహంతో వెళ్ళారు. గతంలో రెండు లక్షల రూపాయల రుసుమును ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత ప్రభుత్వం అదనంగా లక్ష రూపాయల పెంచి మొత్తం మూడు లక్షల రూపాయలకు పెంచడంతో కొందరు ముందుకు రాలేక పోయారని . రెండు లక్షల రుసుము ఉంటే మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉండేదని పరిశీలకులు భావించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.విజయభాస్కర్, అబ్కారీ, పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**అల్వాల్, అక్టోబర్ 27 (నినాదం):** కార్తీక మాసం మొదటి సోమవారం శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కొందరు 365 ఒత్తుల కు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు.

## కార్తీకమాస విశేషపూజలు



**అల్వాల్, అక్టోబర్ 27 (నినాదం):** కార్తీక సోమవారం పురస్కరించుకొని కానాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్డులో వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం లో కార్తీక మాసం మొదటి సోమవారం జగద్గురువు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య అర్చిత మహా స్పటిక లింగానికి భక్తులచే ఏకాదశ రుద్రాభిషేకం రుద్ర హోమం మహా పూర్ణాహుతి పాటుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ చైర్మన్ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఈ కార్యక్రమము లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రజావాణిలో ఆర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు

**డిసి శ్రీనివాస్ రెడ్డి**

**అల్వాల్, అక్టోబర్ 27 (నినాదం):** అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని డిసి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజావాణిలో పలువురు కాలనీవాసులు ఆయా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఆర్జీలు సమర్పించారు. మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కార్యకర్తలతో కలిసి మౌలిక వసతులను కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సర్వేశ్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఛట్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**జిన్నారం, అక్టోబర్ 27 (నినాదం):** బొల్లారం, అక్టోబర్ 27 :- బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఉత్తర భారతీయులు ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఛట్ పూజా పండుగ ఈసారి కూడా ఘనంగా నిర్వహించారు.సోమవారం జరిగిన ఈ ఛట్ పూజా కార్యక్రమంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్తర భారతీయ సోదర సోదరీమణులందరికీ ఛట్ పూజ శుభాకాంక్షలు తెలిపారు.పటాన్‌చెరు నియోజకవర్గం "మినీ ఇండియా"గా ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు స్నేహపూర్వక వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. "మా లక్ష్యం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభ్యున్నతి. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అందరికీ సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నాం అని పటాన్‌చెరులో నివసించే ప్రతి ఒక్కరూ స్థానికులే" అని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్తర భారతీయ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి

## ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

## ఐడీఓసీలో మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా



వేములవాడ, అక్టోబరు 27(నినాదం) : నిబంధనల మేరకు మద్యం దుకాణాలను నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్స్ కు 9, ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్



నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని, దరఖాస్తులు ఈ నెల 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 1381 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. డిసెంబర్ 1 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్, రాజేశ్వర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా



## ఏ4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, అక్టోబర్ 27(నినాదం) మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. జిల్లాలో 2025, 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా ప్రక్రియ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ ప్రకారం కేటాయించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టి దరఖాస్తులు ఈ అక్టోబర్ 23వ తేదీ వరకు స్వీకరించారు. మొత్తం 2,730 దరఖాస్తులు వచ్చాయి. డిసెంబర్ 01 నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగ నున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస రావు, ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



## నేడు హుజురాబాద్‌కు కేటీఆర్

### శ్రీ వర్షిత కుటుంబాన్ని పరామర్శించనున్న వర్కింగ్ ప్రెసిడెంట్...

జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం హుజరాబాద్ కు రానున్నారు. ఇటీవల వంగర గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి శ్రీ వర్షిత ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. హుజరాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత కుటుంబ సభ్యులను పరామర్శించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్యాహ్నం 3 గంటలకు రానున్నారని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన సూచించారు.

## నూతన ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ



వెల్గటూర్, అక్టోబర్ 27 (నినాదం): వెల్గటూర్ మండల నూతన ఎంపీడీవో గా పాడి వెంకట్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ ఎంపీడీవో గా పని చేసిన కృపాకర్ స్థానంలో నూతన ఎంపీడీవో గా వెంకట్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే ప్రజలకు అందేలా కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

### పోలీసుల విధులు చట్టాలపై విద్యార్థులకు అవగాహన..

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ...

జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం): పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ప్రజలకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పించి, పోలీస్-ప్రజా సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో సోమవారం ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాల రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పిల్లల కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, జమ్మికుంట రూరల్ సీఐ పర్యవేక్షణలో, ఇల్లందకుంట ఎస్సై ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా, పోలీస్ స్టేషన్ పనితీరును వివరించే 17 వర్టికల్స్ అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన డయల్ 100 మహిళల భద్రత కోసం పనిచేస్తున్న షీ టీమ్స్ నేరస్తులను గుర్తించే వేలిముద్రల గుర్తింపు వ్యవస్థ వంటి కీలక అంశాలపై అధికారులు ప్రజలకు వివరించారు.అంతేకాకుండా,ట్రాఫిక్ ఉల్లంఘనలు జరిమానాలు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు వాటిని ఎదుర్కొనే మార్గాలు, ఫిర్యాదుల నమోదు ప్రక్రియ, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా నేరాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఫ్యాక్స్ చైర్మన్ పొనగంటి సంపత్

### మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకూడదు...

### రైతులు నాణ్యమైన వడ్లను తీసుకురావాలి...

జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం): జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దింపుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయగానే 24గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఎ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం,మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు నాయినేని రాజేశ్వరరావు అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, సీఈఓ రవీందర్, ఏఓ ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## హలో విద్యార్థి చలో కలెక్టరేట్‌లో భాగంగా విద్యార్థులతో ముఖాముఖి

### పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు కొమ్ము నరేష్

జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం): బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపుమేరకు జమ్మికుంట మండల అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో హలో విద్యార్థి చలో కలెక్టరేట్లో భాగంగా జమ్మికుంట మండలంలో ఉన్నటువంటి పలు విద్యాసంస్థల్లో ఉన్న విద్యార్థులను కలిసి మాట్లాడినట్లు కొమ్ము నరేష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ 8000 కోట్ల బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ గత ప్రభుత్వం మంజూరు చేసిన టోకెన్లను కూడా ఇవ్వకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువులకు దూరం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేట్ విద్యాసంస్థ లు ఇబ్బందులకు గురివుతున్నాయని అన్నారు. ఇప్పటికే గతంలో రెండుసార్లు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాలు బందుకు పిలుపునివ్వడం జరిగిందని అయినప్పటికీ ప్రభుత్వంలో మార్పు రాలేదని విడుదల చేయలేదని తెలిపారు. భవిష్యత్తులో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే నవంబర్ 3వ తారీఖు మళ్లీ బందు కు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తరచూ విద్యాసంస్థల బందుతో పేద మధ్యతరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉన్నత చదువులు చదువుకోలేక పోతున్నారని రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖకు మంత్రిని నియమించిన రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఎందుకు మంత్రిని నియమించకుండా తన వద్దనే ఉంచుకున్నాడో అర్థం కావడం లేదని అన్నారు. విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా తన నిర్ణయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వైన్స్ టెండర్లకు అనుమతులు ఇచ్చే రేవంత్ రెడ్డి పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఎందుకు విడుదల చేయట్లేదని విద్యార్థి సంఘ నాయకులు మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా 500 కోట్ల విడుదల చేస్తానని చెప్పి దసరా దీపావళి పండుగ సందర్భంగా 1300 కోట్లు విడుదల చేస్తానని మళ్లీ మాట తప్పి విద్యార్థులకు తీరని అన్యాయాన్ని నిరాశని మిగిలేచాడు చీటికిమాటికి క్యాబినెట్ సమావేశాలు పెట్టుకుంటూ వారి కమిషన్ల కోసం గొడవలు పెడుతూ రోడ్డెక్కి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం తప్ప విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచన నిర్ణయం తీసుకోక పోవడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఓట్లు లేకపోవచ్చు కానీ వారి తల్లిదండ్రులకు ఓట్లు ఉన్నాయని ఓట్ల సీట్ల రాజకీయం చేస్తే తప్పకుండా భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించే రోజు దగ్గర్లోనే ఉందని వారు హెచ్చరించారు.అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులను వెనక్కి తీసుకోవాలని ఇప్పటికైనా వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు హరీష్ వర్మ అప్పని, ఆవుల తిరుపతి యాదవ్, జవ్వాజి అనిల్, వోల్లాల శ్రీకాంత్ ,నాగరాజు ఎండి రహిమాన్ విద్యార్థులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాన్ని తొలగించిన మున్సిపల్ అధికారులు

### నినాదం కథనానికి స్పందన..

### అనుమతి లేని కట్టడాలను తొలగిస్తాం....

### జమ్మికుంట మున్సిపల్ ప్లానింగ్ అధికారి శ్రీధర్




నినాదం
దర్జాగా డ్రైనేజీని కబ్జా చేసి భవన నిర్మాణం

జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం): జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ శివాలయం ఎదురుగా నిర్మిస్తున్న ఒక బహుళ అంతస్తుల భవన యజమాని డ్రైనేజీ పై నిర్మించిన మెట్లను జమ్మికుంట మున్సిపల్ అధికారులు సోమవారం తొలగించారు. ఆదివారం అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన మున్సిపల్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ సోమవారం భవన నిర్మాణం జరుగుతున్న చోటికి వచ్చేసి అనుమతి లేకుండా కట్టిన మెట్లను కూల్చివేశారు. ఆదివారం నినాదం దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. శివాలయం ఎదురుగా ఒక డాక్టర్ నిర్మిస్తున్న భవనం దానికి సంబంధించిన మెట్లు డ్రైనేజీ పైన నిర్మిస్తూ అధిక కనబడకుండా అడ్డుగా ఇనుప రేకులను పెట్టి లోపల నిర్మాణం చేపట్టడంతో స్థానిక బిజెపి నాయకుడు దొంతర వీణ రమేష్ యాదవ్ నినాదం దృష్టికి తీసుకురాగా దానిపై పత్రికలో వార్త ప్రచురణ కావడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు సోమవారం ఆ నిర్మాణాన్ని తొలగించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ, అనుమతులు లేకుండా అడ్డగోలు నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఇలాంటి నిర్మాణాలు ఎవరైనా చేపడితే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. రెండు రోజుల్లో ఇక్కడ ఉన్న డ్రైనేజీ కూడా మొత్తం క్లీన్ చేసి అడ్డుగా పెట్టిన రేకులను తొలగించాలని భవన నిర్మాణ యజమానికి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు





### చివరి గింజ వరకు కొంటాం

### మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు

వేములవాడ, అక్టోబర్ 27(నినాదం) : రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, డైరెక్టర్లతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాలతో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, డైరెక్టర్లు కత్తి కనకయ్య, దైత కుమార్, విద్యాసాగర్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు ముడిగి నరేష్ నాయకులు ఎర్రం రాజు, గుగ్గిళ్ళ సత్తయ్య, పండుగ ప్రదీప్, రాములు చంద్రయ్య, నాయకులు రైతులు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు ఉన్నారు.

# భీమేశ్వర ఆలయంలో కార్తీక సందడి





వేములవాడ, అక్టోబర్ 27(నినాదం) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వరాలయంలో కార్తీక మాసం సోమవారం భక్తుల సందడి నెలకొంది. సోమవారం పురస్కరించుకొని వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేశారు. స్వామివారికి ప్రీతికరమైన కోడెముక్కులు, అభిషేకాలు, గండా దీపం, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చన తదితర పూజల్లో పాల్గొన్నారు. భక్తులు ఉసిరి చెట్టు కింద కార్తీక దీపాలు వెలిగించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఈవో రమాదేవి అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మరోవైపు రాజన్న ఆలయంలో అభివృద్ధి పనుల నేపథ్యంలో భక్తులకు ఒకే క్యూలైన్ ద్వారా రాజన్న దర్శనం కల్పిస్తున్నారు. ఆలయం ముందు భాగంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు.



## కులపతిని స్నాతకోత్సవానికి ఆహ్వానించిన శాతవాహన ఉపకులపతి

కరీంనగర్, అక్టోబర్ 27(నినాదం) శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ నవంబర్ 7న జరగనున్న రెండవ స్నాతకోత్సవానికి రంగం సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఆహ్వాన పత్రికలను తయారు చేయించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న కులపతి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. స్నాతకోత్సవానికి సంబంధించిన అన్ని పనులు దాదాపు పూర్తవుతున్నాయని ఆయనకు తెలియజేశారు. ఈ ఆహ్వానానికి ఉపకులపతి తో పాటు, విశ్వ విద్యాలయ రిజిస్ట్రర్ ఆచార్య జాస్తి రవికుమార్, విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణఅధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ తో కలిసి వెళ్లారు.

## ఎస్ జి ఎఫ్. జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక



కరీంనగర్, అక్టోబర్ 27(నినాదం) స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. స్మిమితా రెడ్డి జాతీయ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.ఇటీవల హనుమకొండ పట్టణంలో రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ ఆద్వర్యంలో నిర్వహించిన 69వ బాక్సింగ్ పోటీలలో పారమిత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పి. స్మిమితారెడ్డి అండర్ 17 బాలికల 75 నుంచి 80 కేజీల విభాగంలోఅత్యుత్తమ ప్రతిభ కనబరచి బంగారు పతకం గెలిచి ఈ నెల 28 తేదీ నుండి నవంబర్ 3 వరకు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటానగర్ పట్టణంలో నిర్వహించనున్న 69వ జాతీయ ఎస్. జి. ఎఫ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనబోతున్నది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు జాతీయ స్థాయీ పోటీలలో పాల్గొనే విద్యార్థి పి. స్మిమితారెడ్డి ని బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను అభినందించారు.



## సీసీఎస్ పోలీసుస్టేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్, అక్టోబర్ 27(నినాదం): కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుస్టేషన్ కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఇంతకుముందు కరీంనగర్ టూ టౌన్ పోలీసుస్టేషన్ భవనం పైన పనిచేసిన సీసీఎస్ పోలీసుస్టేషన్‌ను, కరీంనగర్ రూరల్ ఏసీపీ కార్యాలయ కాంపౌండ్‌లో నిర్మించిన నూతన భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా సీసీఎస్ పోలీసు స్టేషన్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సీసీఎస్ పోలీసుస్టేషన్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, ముఖ్యంగా నేరస్థులను పట్టుకోవడంలో వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన భవనంలోకి సీసీఎస్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, సీసీఎస్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు

### రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):** వానాకాలం ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.సోమవారం కనగల్ మండలం, పగిడిమర్రి లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి ధాన్యం తడవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏపిఎం, సెంటర్ ఇన్చార్జి లకు షో కాజ్ నోటీసులు జారీ చేశారు.వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పదేపదే హెచ్చరించినప్పటికీ నిర్లక్ష్యం వహించినందుకుగాను పై చర్యలు తీసుకున్నారు. ధాన్యం సేకరణలో ఎవరు నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని హెచ్చరించారు.



పగిడిమర్రిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం సరైన స్థలంలో లేనందున తక్షణమే ఇతర ప్రదేశానికి మార్చాలని, ఇందుకుగాను అనువైన ప్రభుత్వ స్థలాన్ని చూడాలని తహసిల్దార్ పద్మను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని పరీక్షించాలన్నారు. ధాన్యాన్ని కొని తూకం వేసిన తర్వాత జాప్యం చేయకుండా వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు. జాప్యం చేస్తే అటు రైతుకు, ఇటు మిల్లర్లకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మిల్లర్లు కూడా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. రైతులు తాలు,తరుగు లేకుండా సరైన తేమశాతంతో పూర్తి నాణ్యత ప్రమాణాలతోధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మొంత తుఫాన్ కారణంగా రానున్న రెండు, మూడు రోజులు వర్షాలు వచ్చే సూచన ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని ,ఎండ వచ్చినప్పుడు మాత్రమే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, సరైన తేమ, నాణ్యత ప్రమాణాలతో ఉంటే వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు.డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్ఓ వెంకటేశం, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో, ఏపిఎం, తదితరులు ఉన్నారు.

## మద్యం దుకాణాల లక్కీడ్రా




**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 27 ( నినాదం):** సూర్యాపేట జిల్లాలో గల 93 మద్యం దుకాణాల లక్కీ డ్రా ను సోమవారం జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎక్సైజ్ అధికారితో కలిసి డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 బి27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకాణాలు ఉన్నాయని గౌడ సామాజిక వర్గానికి సంబంధించి 27 , ఎస్సీలకు 10 ఎస్టీలకు చెందిన మూడు దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు .సెప్టెంబర్ 26 వ తేదీన టెండర్ నోటిఫికేషన్ అప్లికేషన్ల స్వీకరణ మొదలు పెట్టామని అక్టోబర్ 23 వరకు దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు .లక్కీ డ్రాలో మద్యం దుకాణాలను దక్కించుకున్న దుకాణదారులు డిసెంబర్ ఒకటవ తేదీ నుండి నూతన లైసెన్స్ తో మద్యం దుకాణాలు నిర్వహించాలని ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం నడపాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయంలో మద్యం దుకాణ లైసెన్స్ ఫీజు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లయ్య ,శంకర్ ,నాగార్జున రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్‌ను శుభ్రంగా ఉంచాలి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, అక్టోబర్ 27 (నినాదం):** మిర్యాలగూడ రైతు బజార్‌ను ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శుభ్రంగా ఉంచే విధంగా అధికారులు కృషి చేయాలి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్ ను ఉదయం 5:00 గంటలకు ఆకస్మికంగా సందర్శించినమార్కుట్ అంతా తిరిగి పరిశీలించారు.మార్కెట్ అంతా పరిశుభ్రంగా ఉండాలని మున్సిపల్ సిబ్బందికి విజ్ఞప్తి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూరైతులు మ, వ్యాపారులతో పారిశుద్యం గురించి వారు ఎదురుకుంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు కూడా రోడ్డుపై కాకుండా తమకు కేటాయించిన షాప్ లలో కూరగాయలు పెట్టుకోవాలి అమ్ముకోవాలని సూచించారు. ప్రతిరోజు కూరగాయల వేస్టేజ్ శుభ్రపచాలి అని మున్సిపల్ సిబ్బందికి అదేశించారు. వారి వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మద్యం దుకాణాలు లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించాం





### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):** నల్గొండ జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్నిలక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ లో 2025 -27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని( 154) మద్యం దుకాణాలకు వచ్చిన( 4906) దరఖాస్తుల నుండి లక్కీ డ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు .ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 154 మద్యం దుకాణాలకు 4906 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తుల లో జి హెచ్ ఎం సి తర్వాత నల్గొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందని అన్నారు. మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయడం జరిగిందని,మద్యం దుకాణాలకు ఎంపికైన వారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపడాం జరుగుతుందని ఆమె వెల్లడించారు.గౌడ సామాజిక వర్గానికి (34 )మద్యం దుకాణాలు, ఎస్సీలకు (14 )ఎస్టీలకు (4) దుకాణాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎక్సయిజ్ సూపరింటిండెంట్ సంతోష్ .నల్లగొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఎక్సైజ్ అధికారులు ,తదితరులు హాజరయ్యారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన ఫిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్గొండ జిల్లా కేంద్రానికి వస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.కాగా ఈ సోమవారం మొత్తం (98 )ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు (53) రెవెన్యూ శాఖకు (45 )ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలోగృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,దేవరకొండ ,చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## ఓటరు జాబితా పరిశీలన పక్కాగా చేయాలి



**నూతనకల్, అక్టోబర్ 27 (నినాదం):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై బీఎల్ఓలు పక్కాగా నిర్వహించాలని తాసిల్దార్ శ్రీనివాస్ రావు బీఎల్ఓలకు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు..స్థానిక పంచాయితీ ఎన్నికల దృష్ట్యా ఓటర్ జాబితా పరిశీలనలో భాగంగా బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి జాబితా ప్రకారం అన్నీ సక్రమంగానే ఉన్నాయా,చనిపోయిన వారి పేర్లు, వలస వెళ్లిన వారి పేర్లు తొలగించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలు జాబితాలో తప్పుల సవరణ,ఫోటో ఓటరు గుర్తింపు కార్డులలో సమస్యలను అధిగమించడం తదితర అన్ని అంశాలను పరిశీలించుకోవాలన్నారు.ఈనాటి కార్యక్రమంలో ఏఎస్ఓ సందీప్,వివిధ గ్రామాల బీఎల్ఓలు,ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

### గృహ నిర్మాణ శాఖ పిడి రాజశేఖర్



**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం) :** ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ అన్నారు. సోమవారం న ల్గొండ పట్టణ పరిధిలోని 14వ వార్డు మర్రిగూడలో నూతి లక్ష్మయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని పిడి రాజ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఇంది ర మ్మ ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకున్నందు కు ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులంతా సకాలంలో ఇంటి నిర్మాణం పూర్తి చే స్తే వారికి బిల్లు త్వ రగా వస్తుందన్నారు. అర్హులైన వారం ద రికీ ఇందిర మ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంక ట్ రెడ్డి సహకారంతో 14వ వార్డులో ని మర్రిగూడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా న న్నారు. పార్టీల క తీతంగా ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఇప్పటివరకు మంజూరైన ఇందిర మ్మ ఇండ్లు మొత్తం పూర్తి అయి తే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడం జరుగుతుందని తె లిపారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ తీసుకున్న వారంతా తప్పనిసరిగా ఇల్లు కట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేంతవరకు తమ వంతు సహకారం అందించాలని అన్నారు.మర్రిగూడలో కొన్ని కాలనీలలో మిగిలి ఉన్న సిసి రోడ్లను వేయిస్తానని అన్నారు. అదేవిధంగా 14వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనే జీ పనులను ప్రారంభించి మర్రిగూడ అభివృద్ధికి అన్ని విధాలుగా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశా రు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు,మాజీ కౌన్సిలర్ బొజ్జ శంకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అ ధ్యక్షుడు గురిజ వెంకన్న, కాం గ్రెస్ నాయకులు చంద్రారెడ్డి, నాగిరెడ్డి, జాన్ రెడ్డి, సుంకరబోయిన మధు, మర్రి సత్తయ్య, సాయి, వినేష్, వెం కన్న,సైదులు, ఇస్తారి, రాములు, సుధాకర్, రవి, సైదులు, మహేంద ర్, చిరంజీవి, ఎల్లేష్, లక్ష్మీనారి తదితరులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన ఎస్.వి కళాశాల విద్యార్థులు



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ పోటీలలో సూర్యాపేట ఎస్వీ డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. కబడ్డీ పురుషుల, టగ్ ఆఫ్ వార్ బాలికల, బ్యాడ్మింటన్ బాయ్స్, గర్ల్స్ పరుగు పోటీలలో ప్రథమ బహుమతి సాధించగా బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో ద్వితీయ బహుమతిని సైతం సాధించారని ఎస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి .వెంకటేషులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థుల ప్రతిభ గుర్తించి కృషిచేసిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నాగు నాయక్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతిభా భారతి,, సిహెచ్ చైతన్య ,ఉమా అఖిల ,శ్రీకాంత్, గణేష్, మదన్, వినయ్ ,లుకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ల జీవితాలను ఆగం చేసిన రేవంత్ ప్రభుత్వం

### ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్లకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం) :** ఆటో డ్రైవర్ల జీవితాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగం చేసిందని, ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆగమైన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరుతూ సోమవారం హైదరాబాదులోని రహమత్ నగర్ డివిజన్లో బిఆర్ఎస్ పోరుబాట చేపట్టింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి లతో కలసి ఆటోలో ప్రయాణించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో మా జీవితాలు రోడ్డుపై పడ్డాయని, ఈ.ఏం.ఐలు కట్టలేక పిల్లలను చదివించుకోలేక నిత్యం నరకం చూస్తున్నామని, కెసిఆర్ హాయంలో మహారాజుల్ల బ్రతికిన మేము నేటి రేవంత్ పాలనలో భిక్షం ఎత్తుకొని బ్రతికే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికులకు అండగా ఉంటామని, ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు పోరుబాట సాగిస్తామని చెప్పారు.ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని, డ్రైవర్లకు జీవిత బీమా పథకం ఇస్తామని మోసం చేయడమే కాక "మూలిగే నక్కపై తాటికాయ"పడ్డట్టు ఉచిత బస్సు పథకం పెట్టి ఆటో కార్మికుల బ్రతుకు ఛిద్రం చేసిందని ఘాటుగా విమర్శించారు.గిరాకులు లేక ఇ.ఏం.ఐ లు కట్టలేక యజమానులు ఆటోలు అమ్ముకొని కార్మికులుగా మిగిలిపోయారని, చాలిచాలని సంపాదనతో పిల్లలను చదివించుకోలేక, భార్య బిడ్డలను పోషించుకోలేక రాష్ట్రవ్యాప్తంగా 161మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని,ఇవి ఆత్మహత్యలు కావని ప్రభుత్వం చేసిన హత్యలు అని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఏడాదికి రూ.12వేలు ఇస్తామని నేటికి ఒక్క రూపాయి ఇవ్వలేదని, వెంటేనే రెండు ఏండ్లకు కలిపి రూ.24 వేలు బకాయిపడ్డ రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.చిరు కార్మికులైన ఆటో డ్రైవర్లను పోలీస్ అధికారులు వేధిస్తున్నారని, చిన్న చిన్న విషయాలకు రూ.1200, రూ.1300 చాలన వ్రాసి దోచుకుంటున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మద్యం టెండర్స్ ద్వారా రూ.3వేల కోట్లు దోచుకున్న రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లకు బకాయిపడ్డ రూ. 1500కోట్లు ఇవ్వలేరా అని ప్రశ్నించారు.ఆటో కార్మికులు సంఘటితంగా పనిచేసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అప్పుడే ప్రభుత్వం దిగివచ్చి మనకు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, బోర్ల భీమయ్య, విజయ్ కుమార్, లక్ష్మారెడ్డి, అరుణ్, రాకేష్, కె.మాణిక్యం, ధర్మా నాయక్, మధుసూదన్ రెడ్డి, చిట్యాల రాము, కావేటి గోపి, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, పాతపల్లి గోవిందు, బాలరాజు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

### ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 27 (నినాదం):** పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు . అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి తో కలిసి బైక్ ర్యాలీని ఎస్ వి ఇంజనీరింగ్, సంతోష్ బాబు చౌరస్తా, పివిఎస్ఆర్ సెంటర్, శంకర్ విలాస్, ఎంజీ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులు చట్ట పరిధిలో నడుచుకోవాలని పోలీసు అమరుల త్యాగాలను ప్రజలకు తెలిసే విధంగా బైక్ ర్యాలీని నిర్వహించామని పేర్కొన్నారు. సమాజంలో డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా మారిందని క్షేత్రస్థాయిలో వాటిని రూపు మాపడం లో పోలీసులతో ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో సైబర్ నేరాల సంఖ్య అధికమవుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బైక్ ర్యాలీలో యువత పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ ఏఆర్డిఎస్పి నరసింహ చారి పోలీస్ సంఘం అధ్యక్షుడు రామచందర్ సిఐలు ఎస్సైలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో.. పాఠశాల ఏర్పాటు చేయాలి



**మిర్యాలగూడ అక్టోబర్ 27(నినాదం):** పట్టణంలోని 6వార్డ్ ఇందిరమ్మ కాలనీ ఏర్పడి సుమారు 20 సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ పాఠశాల లేదు కాలనీలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అధికంగా జీవిస్తున్నారు. పిల్లల చదువు కోసం బైపాస్ నేషనల్ హైవే రోడ్డు దాటి కనీసం మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల వెళ్లాల్సి వస్తుంది ఇందిరమ్మ కాలనీలో సుమారు 2000 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కావున వీరిని దృష్టిలో పెట్టుకొని పిల్లల భవిష్యత్తు కోసం. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎంఈఓ, కలెక్టర్ గతంలో లెటర్ కూడా పెట్టడం జరిగినది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి సహకారంతో తక్షణమే పాఠశాలను ఏర్పాటు చేయాలని విన్నవించుకోవడం జరిగింది. వారి ఆదేశాల మేరకు ఈరోజు కలెక్టర్ ఆఫీస్లో గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటకృష్ణ ,పల్లె భాస్కర్, రాచూరి బిక్షం, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ



**కోదాడ, అక్టోబర్ 27(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 21వ రోజు శుక్రవారం 525 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. అత్యంత నిష్టతో అయ్యప్ప మాలదారులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామీ,పందిరి వీరయ్య యరసాని మన్మధ కుమార్,యరసాని రవి,కొండపల్లి వేణుగోపాల్ రావు, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను,తోకల మహేష్, ఐ, వెంకటేశ్వర్లు, పి. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల గిరి ప్రదర్శనకు బస్ సర్వీస్



**మిర్యాలగూడ అక్టోబర్ 27( నినాదం):** కార్తీక పౌర్ణమి సందర్భంగా తమిళనాడు లోని అరుణాచల గిరి ప్రదర్శన కోసం నవంబర్ 3 తేది సాయంత్రం మిర్యాలగూడ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక డిపోలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రద్దీని బట్టి ప్రత్యేక సర్వీసులు నడిపిస్తామని పేర్కొన్నారు. అరుణాచలం వెళ్ళే భక్తులకు ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం, తమిళనాడు లోని వేలూరు గోల్డెన్ టెంపుల్, కంచి దర్శనం కూడా ఉంటుందని తెలిపారు. వివరాలకు 9298008888, బస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.

## వనపర్తి జిల్లాలో 36 మద్యం దుకాణాలు కేటాయింపు





### కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం):** వనపర్తి జిల్లాలోని 36 మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించి దుకాణాలను కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీసి దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 36 దుకాణాలకు గాను 757 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రా అనంతరం లక్కీ డీప్ లో నెంబర్లు వచ్చిన వారు లైసెన్స్ ఫీజులో 1/6 వంతు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో మద్యం దుకాణాలకు డ్రా ప్రక్రియ పూర్తి అయిపోయినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే చేయాలి

### -అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 27(నినాదం):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని,ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు

### -అభినందించిన హెచ్ఎం దివాకర్



**సుల్తానాబాద్, అక్టోబర్ 27 (నినాదం):** క్రికెట్ పోటీలలో సుల్తానాబాద్ గర్ల్స్ హైస్కూల్ పా ఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఉ మ్మడి జిల్లా స్థాయిపోటీలకుఎంపికయ్యారు.స్కూ ల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో జెఎన్టియు కళాశాలలోనిర్వహిం చిన పెద్దపల్లి జిల్లా స్థాయి 14,17 సంవత్సరాల బాలబాలికల క్రికెట్ పోటీలలో సుల్తానాబాద్ గర్ల్స్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులు17 సంవత్సరాల విభాగంలో టీ.వైష్ణవి,ఎస్.సాత్విక 14 సంవత్సరాల విభాగంలో టీ. దిశాంత్అత్యంత చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి దివాకర్,ఫిజికల్ డైరెక్టర్ జి.వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

### రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

## రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

### -మండల వ్యవసాయ అధికారి పైడితల్లి



**సుల్తానాబాద్, అక్టోబర్ 27 (నినాదం):** మంగళవారం జరిగే రైతు నేస్తం వీడియో కాన్ఫరె న్స్ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం మండల వ్యవసాయ అధికారి పైడితల్లి కోరారు. సుల్తానాబాద్ మండలం కనుకుల,రేగడిమద్దికుం ట, కాట్నపల్లి రైతు వేదికల యందు ఉదయం 10 గంటలకు జరగబోయే రైతు నేస్తం వీడియో కాన్ఫ రెన్స్ కార్యక్రమానికి వ్యవసాయ సంచాలకులు, మార్కెటింగ్ శాఖ ప్రతినిధులు హాజరై ప్రత్తి, మొ క్కజొన్న, వరి పంటల కొనుగోలు లో రైతుల యొ క్క సందేహాలను నివృత్తి చేస్తారు. ఇట్టి అవకాశా న్ని మండల రైతులందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

### ఎమ్మార్పీఎస్ మండల

## కన్వీనర్‌గా ఇరుగురాల మహేష్





**ధర్మారం అక్టోబర్ 27 (నినాదం) :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈరోజు జిల్లాలో జరిగింది ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కో ఇన్చార్జి ఏక్ శంకర్ అలాగే జిల్లాలోని 14 మండలాల నుండి ఎంఆర్పిఎస్ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పెద్ద ఎత్తున ఈ సమావేశానికి హాజరయ్యారు ధర్మారం మండలం నుండి నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ప్రకటించారు మండల శాఖ కన్వీనర్ గా కమరా?న్ పేట గ్రామానికి చెందిన ఇరువురాల మహేష్ను అలాగే కొత్తూరు గ్రామానికి చెందిన నెరబట్ల అభిలాష్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అలాగే మండల ఇన్చార్జిగా మద్దునాల మల్లేశం ఎన్నుకున్నారు తమపై నమ్మకంతో రాష్ట్ర నాయకత్వం మాకు ఈ పదవులు కట్టబెట్టినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అలాగే మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన మహేష్ అభిలాషలు అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 27(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని ఇట్యాల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం ముగిసినందున లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించా లన్నారు. బిల్లుల మంజూరు విషయంలో అనుమానాలు అక్కర్లేదని, అందరికీ సకాలంలో బిల్లులు వచ్చే విధంగా చూస్తామని తెలిపారు.అనంతరం గ్రామస్తులు వారి సమస్యలను ఎమ్మెల్యే కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి, నాయకులు వసాకే సాంబయ్య, దీకొండ సత్తయ్య, సందేల భగవంత్, మురళి, మధుకర్, బుర్రి సురేష్, సాద శ్రీను, మల్లేష్, బాబురావు, శ్రీహరి, షరీఫ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం సంఘటితంగా పోరాడాలి

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలి**

**సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం**

**జిల్లా సీనియర్ సివిల్ జడ్జి స్వప్న రాణి**





**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27 (నినాదం):** మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని,భవిష్యత్ తరాలకు డ్రగ్స్ మహమ్మారి నుండి విముక్తి కలిగించా లని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ స్వప్న రాణి అన్నారు.సోమవారం మున్సిపల్ కార్యాల య ఆవరణలో జిల్లా నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు డ్రగ్స్ మూలంగా సమాజంలో కోల్పోతున్న జీవితాలకు అద్దం పట్టే విదంగా వేసిన రంగవళ్ళులు చూపరు లను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అధితిలుగా హాజరైన జిల్లా సీని యర్ సివిల్ జడ్జి డి.ఎల్.ఎస్.ఏ స్వప్న రాణి మాట్లాడారు. చట్టాలపై ప్రతి ఒక్క రు అవగాహన చేసుకో వాలని సూచిం చారు. పిల్లలను బాగా చది వించాలని, వారిపై వారు చేసే పనులపై ఎప్పటిక ప్పుడు దృష్టి సారించి చెడు వ్యసనా లకు లోను కాకుండా చూడాలన్నారు. పిల్ల లతో స్నేహపూర్వకంగా ఉంటూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్లపై సూచనలు చేశారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ మాట్లా డుతూ ఇప్పుడు సెలయుగం నడు స్తుందని ఇంటర్నెట్ తో లాభనష్టాలు, ఫోన్లతో కలిగే మానసిక ఒత్తిడిలతో కలిగే నష్టాలను వివరించారు.ముఖ్యంగా యు వత చెడు వ్యసనాలకు ఆకర్షితులై జీవి తాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకి లించి భావితరాలకు మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాటుపడా లన్నారు. అనంతరం డ్రగ్స్ మహమ్మారి నష్టాలపై వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు ప్రధానం చేశారు.జనరల్ స్పెషలిస్ట్ సుచ రిత మెప్మా ఇన్చార్జి టి.ఎం.సి స్వప్నతో పాటు మెప్మా మహిళా సిబ్బంది పాల్గొ న్నారు.

# చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

**బీ.సీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం**

**పెద్దపల్లి జిల్లా బీ.సీ జే.ఏ.సీ చైర్మెన్ దాసరి ఉష**



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 27 (నినాదం):** బీ.సీలకు జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలు చేసి తీరాల్సిందేనని,పార్టీ పరంగా ఇస్తామనడానికి బీ.సీలు బిక్షగాళ్లు కాదని పెద్దపల్లి జిల్లా బీ.సీ జే.ఏ.సీ చైర్మెన్ దాసరి ఉష అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... బీ.సీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు పార్టీలకు అతీతంగా జిల్లాలోని బీ.సీ లందరిని కలుపుకపోయి,బీ.సీ ల హక్కుల కొరకు పోరాటం చేస్తామని దాసరి ఉష అన్నారు.జిల్లాలో ఉన్న ప్రతి కుల సంఘానికి ఒక్కరి చొప్పున అందరికి ప్రాతినిధ్యం కల్పించేలా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసుకోని బీ.సీ రిజర్వేషన్లు కోసం కొట్లాడుతామ న్నారు. త్వరలోనే అన్ని కులసంఘాలు,బీ.సీ సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలా ముందుకు పోవాలనేదాని పై కార్యచరణ రూపొం దించుకుంటామని తెలిపారు. ఉన్నత విద్యావం తురాలైన నన్ను గుర్తించి పెద్దపల్లి బీ.సీ జే.ఏ.సీ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన ఆర్. కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.తన పై రాష్ట్ర బీ.సీ జే.ఏ.సీ నమ్మకంతో పెట్టిన భాద్యతను నెరవేరుస్తానని ఆమె అన్నారు.బీ.సీ జే.ఏ.సీ చైర్మెన్‌గా ఎన్నికైన దాసరి ఉషను పలు బీసీ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుడ్ల సమ్మయ్య,గాండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సతీష్,సర్వాయి పాపన్న మోకు దెబ్బ సక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్,జావత్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎం.డి అబ్దుల్ జావిద్, జడ్పిటిసి బంధం రామ్మూర్తి, కౌన్సిలర్ మహంత కృష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్ లైసెట్టి బిక్షపతి, జక్కని సంజయ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బంద నిఖిల్ కుమార్ యాదవ్,బొల్లం భూమేష్,గాండ్ల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, బొల్ల బత్తుల భూమయ్య, తెలం గాణ రాష్ట్ర బిసి సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, తిరుపతి పూసల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పోసాని శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు,మిట్టపల్లి శ్రీనివాస్, మీసేవ సం ఘం మండల అధ్యక్షులు,శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ నాయకులు, బీరం రవి మున్నూరు కాపు సం ఘం, ఓదెల మండల ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్,కోమటిపల్లి సదానందం, మెరుగు లింగయ్య,దొడ్డి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా మద్యం షాపుల కేటాయింపు ఖరారు



**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 27(నినాదం):** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ.తెలిపారు.సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ. పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న 74 ఏ 4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు,ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని,దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు.మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6 వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపర్ డేంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు,ఎక్సైజ్ శాఖ సిబ్బంది,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అంతర్గం పలు గ్రామాల్లో

## ఐకెపి సెంటర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని అక్టోబర్ 27 (నినాదం):** అంతర్గం మండలం పొట్యాల, మద్దిర్యాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రైతుల శ్రమకు న్యాయమైన ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి గ్రామంలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి


### -మృతుడి తల్లి రాజేశ్వరి ఆవేదన



**మంథని, అక్టోబర్ 27( నినాదం)** తన కుమారుడు శీలం రాజకు మార్ మృతికి కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని తల్లి శీలం రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తన కొడుకు మృతికి కారణమైన వారి పేర్ల పై సైతం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు వారి పైన ఎలాంటి కేసులు నమోదు కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఆమె కొడుకు పై అక్రమంగా కేసు బనాయించి పోలీసులు చితకబాదారని మానసికంగా కృంగిపోయిన తన కొడుకు ఆత్మహత్య చేసుకుని అనుభవించి కన్ను మూశాడని తల్లి వెల్లడించింది తన కొడుకు పై అక్రమ కేసు బనాయించి శు నకానందం పొందిన నాయకులపై తాము ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడంలేదని ఆమె తెలిపారు .తన కొడుకు ఆత్మహత్య ప్రయత్నం అనంతరం కొన్ని నెలలు హాస్పిటల్లో లక్షలు పెట్టినప్పటికీ తన కొడుకు బతకలేదని ఇప్పుడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తమను ఆదుకోవాలని పేర్కొన్నారు. తన కొడుకు మృతికి కారణమైన నాయకులు కొత్త శ్రీనివాస్, గుండా పాపారావు, మూల పురుషోత్తం రెడ్డి ల పై ఇప్పటికైనా చర్యలు తీసుకొని తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఆమె పోలీసులను వేడుకుంది.

### కదంబపూర్‌లో 2 కొనుగోలు కేంద్రాన్ని

## వెంటనే ప్రారంభించాలి



**సుల్తానాబాద్, అక్టోబర్ 27(నినాదం):** సుల్తానాబాద్ మండలం కదంబ పూర్ గ్రామంలో సుమారు 2300 ఎకరాలకు పైగా రెండు పంటలు పండే వరి ప్యాడ్ కి సరిపడా మార్కెట్ 2 ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిసిఒ కి సహకార సంఘం చైర్మన్ సీఓ అధికారులు అం దరికీ విజ్ఞప్తి చేయగా, జిల్లా అధికారులు స్పందిం చి కదంబ పూర్ లో 2 కొనుగోలు కేంద్రానికి ప్రభు త్వం అనుమతి ఇచ్చిందని, దానిని వెంటనే ప్రా రంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోస్కుల రాజయ్య తొంటి బీరయ్య, కడారి సునీల్,పెద్ది సదయ్య, కర్రె గట్టయ్య,మీస సంతోష్ , గోస్కుల తిరుపతి గోస్కుల జగ్గయ్య గోస్కుల కొమురయ్య, గోస్కుల ఐలయ్య అప్పల శ్రీనుతొంటి రాజయ్య మీస రాజయ్యపాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే అబద్దాలకు కేరాఫ్

**మంత్రి మెప్పుకోసమే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఆరోపణలు**

**గోదావరిఖని చౌరస్తాకు ఆధారాలతో వస్తాం...మీరు వస్తరా..**

**అపవిత్రమైన సెక్రటేరియట్‌ను కాళేశ్వరం జలాలతో శుద్ధి చేస్తం**

**భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్**



**మంథని అక్టోబర్ 27 (నినాదం)** కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్దాల పార్టీ అని, గాంధీభవన్‌లో ఏ నాయకుడు కూర్చున్నా అబద్ధాలు ఆడాల్సిందేనని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ అన్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెం కట్, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండి స్తూ మంథని పట్టణంలోని రాజగృ హాలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలంగాణ సెక్రటేరియేట్ లోని మంత్రి చాంబర్‌లో జరిగిన కుం భకోణం బయటపెడుతూ మాట్లాడిన తీరుపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ల మాటలు పూర్తి పచ్చి అబద్దాలని ఆమె వివరించారు. గాంధీభవన్‌లో కూర్చుండి ఒక పేపర్ చూపించి జూన్ 03న సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఓఎస్టీ ఫిర్యాదు చేశారని బల్మూరి వెంకట్ మాట్లాడాడని, అయితే జూన్ 03న సైఫాబాద్ పీఎస్‌లో ఓఎస్టీ ఎలాంటి ఫిర్యాదు చేయలేదని, వెంకట్ చెప్పిన 67/2025 నంబర్‌లో జూన్ 14న ఓ వివాహిత తనను ఒకరు వేధిస్తున్నారని కాంప్లైంట్ ఉందన్నారు. మంత్రి సంత కం ఫోర్జరీ అయిందని ఓఎస్టీ ఫిర్యాదు చేశారని చెప్పిన మాటల్లో వాస్తవం లేదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరి గిన క్రమంలో అంతా ఆన్‌లైన్‌లో ఉం టుందనే విషయం కూడా తెలియ కుండా ఓ పేపర్ పట్టుకుని మాట్లాడ టం వారి అవివేకానికి నిదర్శనమ న్నారు. జూన్ మాసంలో పూర్తిగా వెతి కినా ఎక్కడా ఓఎస్టీ ఫిర్యాదు చేసినట్లు లేదన్నారు. కేవలం మంత్రి మెప్పుకో సమే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఐటీ సెక్టార్‌లో ఓ రాకెట్ జరుగుతుందని క్లియర్‌గా ఉం దని, గవర్నమెంట్‌పై నమ్మకం పోతుం దని వాళ్లపై చర్యలు తీసుకోవాలని కళ్యాణ్‌రాజ్ ఫిర్యాదులో పేర్కొన్నారని ఆమె వివరించారు. తమ వద్ద అన్ని సాక్ష్యాధారాలతో మాట్లాడుతున్నామని, కాంగ్రెస్ నాయకుల లెక్క నోటికి ఏది వస్తే అది మాట్లాడటం లేదన్నారు. మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బురదచల్లు తున్నామని మక్కాన్‌సింగ్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ఏ పోలీస్‌స్టేషన్‌లోనైనా ఓఎస్టీ ఫిర్యాదు చేసినట్లు ఆధారాలు తీసుకుని గోదావరిఖని చౌరస్తాకు రావాలని, తమ వద్ద ఉన్న ఆధారాలతో తాము వస్తామని, ఆధారాలు చూపిస్తే తమదే తప్పని ఒప్పుకుంటామని, ఏ ఆధారం చూపించకపోతే మంత్రి చాంబర్‌లో కుంభకోణం జరిగింది వాస్తవమని ఒప్పుకుని ముక్కు నేలకు రాయాలని ఆమె సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మాజీ మంత్రి కేటీఆర్ ఎంతో కృషి చేసి ఐటి హబ్ ఏర్పాటు చేసి రాష్ట్రానికి కంపెనీలు, పెట్టుబడులు వచ్చేలా కృషి చేశారని, మన ఉద్యోగాలు మనమే సృష్టించుకో వాలనే గొప్ప సంకల్పంతో ముందుకు వెళ్లారని, ఇదంతా ప్రజలకు తెలుసున న్నారు. అలాంటి గొప్ప సెక్రటేరియే ట్‌ను అపవిత్రం చేశారని, తాము రెండేళ్లలో అధికారంలోకి రావడం ఖా యమని, ఆ వెంటనే మేడిగడ్డ కాళేశ్వ రం గోదావరిజలాలలో సెక్రటేరియే ట్‌ను శుద్ధి చేస్తామన్నారు. మంత్రి రాత్రి 12గంటల వరకు పనిచేస్తున్నా రని గొప్పలు చెప్తున్నారని, ప్రజలకు అందుబాటులో లేని సమయంలో పని చేసి ఏం లాభమని ఆమె ప్రశ్నించారు. అర్ధరాత్రి సమయంలో ఎలాంటి వాళ్లు ఎలాంటి పనులు చేస్తారనే విషయం అందరికి తెలుసునని ఆమె హితవు పలికారు. బీసీ ఎస్టీ ఎస్సీల కోసం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరాటపడుతుంటే అదే సామాజిక వర్గంతో దాడులు చేయిస్తున్నాడనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇకపై ఆధారాలు లేకుండా మా నాయకుడిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆమె స్పష్టం చేశారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో మెగా రక్తదాన శిబిరం



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 27.(నినాదం)** జిల్లా నలుమూలల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకొని మరీ తండోప తండాలుగా తరలి వచ్చిన రక్త దానం చేస్తున్న ప్రజలు వ్యాపార వేత్తల నుండి ఆటో యూనియన్ల దాకా.. చాలా మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఇప్పటి వరకు 350 కి పైగా ప్రజలు రక్తదానం చేశారు.పోలీసు అమరవీ రుల త్యాగాలను స్మరిస్తూ వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పించారు.ప్రతి ఒక్క రక్తపు బొట్టు ఒక్క ప్రాణాన్ని కాపాడుతుంది– జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, నిర్మల్ జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో లిజిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్‌లి ఆధ్వర్యంలో లి"మెగా రక్తదాన శిబిరం"లి ఘనంగా నిర్వహించబ డింది. ఈ సందర్భంగా లిఎస్పీ జానకి షర్మిల ఐపీఎస్ స్వయంగా రక్తదానం చేసి, పోలీసు సిబ్బంది మరియు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. ఎస్పీ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, కూడా రక్తదానం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసుకొని మరీ ప్రజలు తరలివచ్చారు. రక్తదానంలో వ్యాపారవేత్తలు, రైతులు, ముఖ్యంగా యూత్, ఆటో యూనియన్లు, 30 మందికి పైగా (జిల్లా మెడికల్ హెల్త్ ఆర్గనైజేషన్) సిబ్బంది వంటి విభిన్న వర్గాల ప్రజలు పాల్గొనడం విశేషం. ఈ మెగా రక్తదాన శిబిరంలో లినిర్మల్ జిల్లా నలుమూలల నుండి ప్రజలు తండోపతండాలుగాలి తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. తానూర్, భైంసా, లోకేశ్వరం, కల్వ,జాం, సారంగాపూర్ దస్తూరాబాద్, కడెం,ఖానాపూర్, పెంబి వంటి దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా రక్తదానం చేసి,పోలీసు సిబ్బంది మరియు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం అంటే కొత్త జీవితం ఇవ్వడమే. రక్తదాతలు సమాజంలో నిజమైన దేవుళ్లు" అని ప్రతీ ఒక్క రక్తపు బొట్టు ఒక్క ప్రాణాన్ని కాపాడుతుంది అని పేర్కొన్నారు. ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఉపేం దర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ, నిర్మల్ ఏఎస్పీ పాల్గొన్నారు.





# ఇంగ్లీషు అంటే భయం... ఫార్ములాతో మాయం

## స్పోకెన్ ఇంగ్లీష్..ఫుల్ ఫిల్ ద విష్

- నిష్ణాతులైన బృందంతో బోధన
- పలు రంగాల ప్రముఖులకు సైతం శిక్షణ
- ముప్పై దేశాల్లో లక్షకు మించి అభ్యాసకులు
- రెండు దశాబ్దాల కాలంలో పలు పురస్కాలు
- ఐఐటి,ఎన్ ఐటీ సహా వందలాది కాలేజీలకు సర్వీసు
- ఫైవ్ స్టార్ రేటింగ్‌తో రెండు రాష్ట్రాల్లో గుర్తింపు

ఉప్పులేనిదే ఏవంటా రుచించదన్నట్లుగా మారింది ఇంగ్లీషు భాష అవశ్యకత.గ్రామీణం నుండి నగరం వరకు గల ప్రయివేటు,ప్రభుత్వ విద్యాసంస్థలు సైతం ఇంగ్లీషు భాషకే ప్రాధాన్యతనిస్తున్నాయి.రాజకీయ,వ్యాపార,ఐటీ తదితర రంగాలలో పనిచేసే వారికి తమ విధుల్లో ఇంగ్లీషు సంభాషణ అనివార్యమైంది. ఈ క్రమంలో డిగ్రీ,పీజీ స్థాయి విద్యార్హత గల వ్యక్తుల్ని సైతం తాము మాట్లాడేది కరెక్టో కాదో అనే ఆత్మన్యూనతా భావం వేదిస్తోంది.దీనిని అదిగమించేందుకు అనేక ఇన్సిట్యూషన్స్ ని సంప్రదించి స్పోకెన్ ఇంగ్లీష్ లో చేరినా అనుకున్నమేర పలితం లభించటంలేదు. అలా విసిగి వేసారిన కొందరైతే చివరికి ఇక ఇంగ్లీషు తమకు అందని ద్రాక్షేనని నిర్ధారించుకుంటున్నారు. ఇలాంటి వారికి హైదరాబాద్ అమీర్ పేటలోగల 'ఫార్ముల స్పోకెన్ ఇంగ్లీష్' చక్కటి వేదికగా నిలిచింది. సదరు సంస్థ వ్యవస్థాపక నిర్వాహకులు ట్రైనర్ సుందర్ ఖండవల్లి దంపతులు క్రమం తప్పకుండా క్లాసుకు హాజరైతే చాలంటున్నారు. బోధించటమే కాదు తప్పనిసరిగా మీతో మాట్లాడిస్తామంటూ గట్టిగా చెబుతున్నారు.సదరు భాషంటే భయాన్ని పోగొట్టి ఇష్టాన్ని పెంచేలా ఆసక్తిగలవారికి భావవ్యక్తీకరణలో మంచి తర్ఫీదునిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమందికి ఇంగ్లీషు బెరుకు నుండి విముక్తినిస్తున్న ప్రముఖ సంస్థ 'ఫార్ముల స్పోకెన్ ఇంగ్లీష్' దాని రథసారధి సుందర్ ఖండవల్లిపై నినాదం ప్రోత్సాహక కథనం ......

స్పెషల్ కరస్పాండెంట్ , అక్టోబరు 27(నినాదం):

**నచ్చిన పనే వృత్తిగా మారితే.....**

ఎవరి జీవితంలోనైనా బాగా నచ్చిన పనే వృత్తిగా మారితే ఫలితాలు గొప్పగా ఉంటాయనేదానికి సుందర్ ఖడవల్లి నిదర్శనంగా నిలిచారు.ఓ సంస్థలో ట్రైనర్ గా పనిచేసిన సుందర్ 1999 లో సొంతంగా 'ఫార్ముల స్పోకెన్ ఇంగ్లీష్' ను స్థాపించారు. అప్పటి నుండి గడిచిన రెండు దశాబ్దాలకాలంలో ఎంతో మందిని ఇంగ్లీషు సంభాషణలో ప్రతిభావంతులను చేసారు. వారిలో విద్యార్థులు,ఆయా రంగాల ఉద్యోగులు,జర్నలిస్టులు,ఎం ఎల్ ఏ,రాష్ట్ర,కేంద్ర స్థాయి మంత్రులు సైతం ఉండటం గమనార్హం. అదేవిధంగా ఐఇఎల్ టి,టోఫెల్ శిక్షణ ద్వారా అనేక మందిని ప్రపంచంలోని 30 దేశాల్లో నిలిపిన ఘనత సుందర్ ఖండవల్లికే సొంతమైంది.

పబ్లిక్ స్పీకింగ్ లో ఇండియాలోనే టాప్ 10 గా నిలిచిన సుందర్ లైఫ్ కోచ్, అనేక కార్పోరేట్ సంస్థల సిబ్బందికి సైతం ట్రైనింగ్ ఇచ్చారు.ఈ క్రమంలో 11 వందల ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఐఐటీ,ఎన్ఐటి లలో శిక్షణ పొందగా ,ఇప్పటికి లక్షా ఇరవై వేల మంది ఇక్కడ ఇంగ్లీషు నేర్చుకున్నారు.

**సిబ్బందిలోనూ అదే డెడికేషన్ .....**

యథా రాజ తథా ప్రజా అన్నట్లుగా సుందర్ ఖండవల్లి పాలసీని పునికిపుచ్చుకున్న వారి సిబ్బంధిసైతం తమ విధిలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తారు. ప్రముఖంగా యువ ట్రైనర్ జ్యోతిష్ తదితర బృందం ఎంతో డెడికేషన్ తో శిక్షణ ఇస్తారు. అభ్యాసకుల్లో ఏమాత్రం విముఖతకు తావియ్యకుండా ప్రతీ సెషన్ ఆసక్తికరంగా,ఇష్టంగా వినేలా కాస్త వినోదాత్మకతను సైతం జోడించి బోధిస్తారు.దీంతో అభ్యాసకులంతా బోర్ ఫీలవకుండా ఇష్టంతో సెషన్ వింటారు.




**సాధించిన అవార్డులు, పురస్కారాలు....**

సుందర్ ఖండవల్లి తన రెండు దశాబ్దాల ప్రాయంలో పలు పురస్కారాలు పొందారు 2023 లో తెలంగాణ తెలుగు విశ్వకళా,సివిరామన్ మొదలగు అవార్డులతో పాటు, 2024 లో ఉగాది పురస్కారం పొందారు.ఇలా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్టాల్లో ఫార్ముల ఇంగ్లీష్ కు దినదినం ఆదరణ పెరుగుతోంది. కాగా అభ్యాసకునికి అనువైన పద్దతుల్లో శిక్షణనిస్తూ 'ఫార్ముల స్పోకెన్ ఇంగ్లీష్' మరింత అగ్రశ్రేణిలో నిలవాలని సదరు సంస్థకు చెందిన పూర్వ అభ్యాసక ప్రియులు ఆశిస్తున్నారు.

# పట్టుబడుతున్నా.. పద్ధతి మారట్లే..!

**ఏసిబీకి చిక్కిన ములకలపల్లి జిపివో**

**భూమి రిజిస్ట్రేషన్ కు రూ.60వేలు డిమాండ్**

**రూ.40 ఆల్రెడీ తీసుకున్న జిపివో శ్రీనివాస్**

**మరో రూ.15వేలు తీసుకుంటుండగా ఏసిబీ రైడ్..**

**శ్రీనివాస్ పై గతంలోనూ అవినీతి ఆరోపణలు..!?**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్27(నినాదం):**

అవినీతి నిరోధక శాఖ జిల్లాలో ఫుల్ యాక్టివ్ గా పని చేస్తున్నా.. లంచగొండి అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. పట్టుబడతామని తెలిసినా.. అక్రమార్జనే ధ్యేయంగా కొందరు పని చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్ని దాడులు చేసినా.. ఎంత మంది అధికారులపై కేసులు పెడుతున్నా ఎక్కడో ఓ చోట మళ్లీ లంచం తీసుకుంటూ అధికారులు పట్టుబడ్డుతున్న ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. ఏసిబి దాడులు చేయడం మళ్లీ యథావిధిగా పోస్టింగ్ లు తెచ్చుకోవడం పరిపాటిగా మారిందన్న విమర్శలు జిల్లాలో వినిపిస్తున్నాయి. ధైర్యంగా ముందుకు వచ్చి సమాచారం ఇచ్చిన ఘటనలు కొన్ని మాత్రమే వెలుగు చూస్తుండగా వెలుగులోకి రాని అతినీతి అధికారులు ఇంకెంత మంది ఉన్నారో అని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. కాగా గతంలో చుంచుపల్లిలోని వ్యవసాయ శాఖ అధికారి పట్టుబడిన ఘటన మరువక ముందే మరో అవినీతి అధికారి బాగోతం బయటపడింది. ఓ వ్యక్తి వ్యవసాయ భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేసేందుకు ఓ జిపివో లంచం డిమాండ్ చేసి ఏసిబికి పట్టుబడ్డాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వాటి ప్రకారం ఇలా ఉన్నాయి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రామపరిపాలన అధికారి (జిపివో) లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలోని బృందం ములకలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఈ దాడి నిర్వహించింది. ఈ దాడిలో గ్రామ పరిపాలన అధికారి బానోత్ శ్రీనివాస్ నాయక్ పూసుగూడెంకు చెందిన ఓ వ్యక్తి వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మొత్తం రూ.60 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే రూ.40 వేలు తీసుకున్న శ్రీనివాస్ నాయక్ సోమవారం మరో రూ.15 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టుబడిన శ్రీనివాస్ నాయక్ గతంలో బూర్గంపాడు మండలంలో వీఆర్వో (వీఆర్వో)గా పనిచేశాడని, ఆ సమయంలో కూడా ఇతని పై పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. ఏసీబీ అధికారులు ఇతని పై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. కాగా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమకు నిర్మొహమాటంగా సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపారు.

# సమాజమే దేవాలయం పేదవాడే దేవుడు

**ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య**

**అట్రాసిటీ కేసులపై అధికారులు పూర్తి నిబద్ధతతో కృషి చేయాలి**





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, అక్టోబర్27,(నినాదం):**

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పూర్తి నిబద్ధతతో బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్ సర్వీస్ ప్రత్యేక నిధి అట్రాసిటీస్ పైన జరిగిన సమీక్ష సమావేశానికి డిసిపి కోటిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరైనారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఏసీపీ ల వద్ద ఇప్పటివరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతిని అడిగి, పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని కొన్ని ముఖ్యమైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అదే విధంగా విచారణ దశ లో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాధితులకు అందజేసే రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపుల విషయంలో రాష్ట్రంలోనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విషయంలో అధికారులు, పోలీసుల కృషి ప్రశంసనీయమని చైర్మన్ అన్నారు. అలాగే, తర్వాతి లబ్ధిదారుల వివరాలను త్వరగా రూపొందించాలని సూచించారు. మానవసేవే మాధవసేవ సమాజమే దేవాలయం.. పేదవాడే దేవుడు అని నేను అని కాకుండా మనం అనే నినాదంతోనే వ్యవస్థలో ముందుకు పోగలమని, ఇందుకు అందరి కృషి, సహకారం అవసరమని తెలుపుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మల్కాజిగిరి టి శ్యాంప్రకాష్, ఆర్డిఓ కీసర కేవీ ఉపేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి జి వినోద్ కుమార్, జిల్లా ఎస్టీ డెవలప్మెంట్ అధికారి ఎన్ పద్మజ, పిడిఎస్సి కార్పొరేషన్ బాబు మోజస్, జి ఎండిఐ సిడి వినయ్ కుమార్, పిడి హౌసింగ్ పివి రమణ మూర్తి, ఏసీపీలు, ఇతరులు పాల్గొన్నారు.



## మన శంకర్ వరప్రసాద్ గారు

# హాట్ కేకులా బిజినెస్ పార్ట్ పూర్తి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'మన శంకర్ వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాని అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగాస్టార్ చిరంజీవి కుమార్తె సుష్మితతో పాటు సాహు గారపాటి కూడా నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా రిలీజ్ ప్లాన్ చేయబడిన ఈ సినిమా అనౌన్స్ చేసిన నాటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. దానికి కారణం అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ అనే చెప్పాలి. ఎందుకంటే, గతంలో ఆయన చేసిన అన్ని సినిమాలు కామెడీ టైమింగ్‌తోనే వర్కౌట్ అయ్యాయి. దానికి తోడు, చివరిగా ఆయన చేసిన విక్టరీ వెంకటేష్ సినిమా, సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఏకంగా 300 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో, మెగాస్టార్ టైమింగ్‌తో పాటు అనిల్ రావిపూడి కామెడీ టైమింగ్ కూడా సింక్ అయితే, ఈ సినిమాని ఆపేవారే లేరని ప్రచారం. ఈ నేపథ్యంలో సినిమా బిజినెస్ కూడా హాట్ కేకులా పూర్తయినట్లుగా సమాచారం. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ తోనే సినిమా బడ్జెట్ అంతా కవర్ అయిపోయినట్లుగా తెలుస్తోంది.

# బాహుబలిలో కొత్త సన్నివేశాలు యాడ్



## సినిమాటో గ్రాఫర్ సెంథిల్ కుమార్

భారతీయ సినీ చరిత్రలో సరికొత్త రికార్డులు సృష్టించిన 'బాహుబలి' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకే మూవీగా 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ సినిమా షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ.. పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. బాహుబలి' రెండు భాగాల్లోని కొన్ని సన్నివేశాలను కట్ చేసి 'బాహబలి: ది ఎపిక్'ను తీసుకొస్తున్నాం. ఎమోషన్ మిస్ కాకుండా ఉండేందుకు ఒక కొత్త సన్నివేశం యాడ్ చేశాం. కొత్తగా చిత్రీకరించిన సీన్ కాదు. అప్పుడు ఎడిటింగ్‌లో తీసేసిన సీన్ ఇప్పుడు ఉపయోగపడుతోంది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టు కలర్ గ్రేడిరగ్ మార్చాం అని అన్నారు. రాజమౌళి 'ఈగ' సినిమా తర్వాత బాహుబలి ఆలోచన చెప్పారు. ఇది విజువల్ వండర్ అని అప్పుడే నాకు అర్థమైంది. ఎలాంటి విజువల్స్ ఉంటే బాగుంటుందన్న కోణంలో కొంత రీసెర్చ్ చేశా. నిర్మాత శోభు యార్లగడ్డ, రాజమౌళిని ఒప్పించి మరీ ఈ సినిమాని డిజిటల్ కెమెరాలో షూట్ చేశా. ఈ సినిమా విషయంలో నేను తీసుకున్న కీలక నిర్ణయమదే. చాలా పెద్ద ప్రాజెక్టు కావడం, ఆ టెక్నాలజీ కొత్త కావడంతో వర్కౌట్ అవుతుందో లేదోనని వాళ్లు కాస్త టెన్షన్ పడ్డారు. రాజద్రోహి పారిపోతుంటే.. ప్రభాస్, రానా పట్టుకునే సీన్‌ను తొలుత ఓ ప్రాంతంలో షూట్ చేశాం. తర్వాత షాట్ తీస్తుండగా.. చుట్టూ వేలమంది ప్రజలు కనిపించారు. కెమెరాను ఎక్కడ పెట్టినా అందులో వాళ్లే కనిపించేవారు. అంతమంది జనంలో మేం షూటింగ్ చేయలేక ఆ షెడ్యూల్ ఆపేశాం. మరుసటి రోజూ అదే పరిస్థితి. అందుకే ఈ సినిమాని బయట షూట్ చేయకుండా రామోజీ ఫిల్మ్ సిటీలో చేశాబని తెలిపారు.

NINADAM CINEMA





# ఆనాటి సీన్ ఇప్పటికీ గుర్తుంది

## బాహుబలి నిర్మాణంపై రాజమౌళి

బాహుబలి రెండు పార్టులను కలిపి ఒకే సినిమాగా తీసుకువస్తున్న క్రమంలో ఈ రీ రిలీజ్ సినిమాకు భారీ క్రేజ్ వస్తోంది. రెండు పార్టులను కలపడంతో పాటు కొన్ని కొత్త సీన్లను కూడా యాడ్ చేసినట్టు తెలుస్తోంది. ఇక మూవీని ప్రమోట్ చేయడానికి రాజమౌళి, ప్రభాస్, రానా రెడీ అయిపోయారు. ఈ ముగ్గురూ కలిసి తాజాగా ఓ ఇంటర్వ్యూలో సందడి చేశారు. బాహుబలి సమయంలోని చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్ మాట్లాడుతూ.. పదేళ్లు అవుతోంది కదా.. మీకెలా అనిపిస్తోందని అడిగాడు. తనకు ఇప్పటికీ కొన్ని సీన్లు అలాగే మైండ్ లో ఉండిపోయాయని తెలిపాడు జక్కన్న. మరీ ముఖ్యంగా కట్టప్ప బాహుబలిని చంపడానికి కత్తి పట్టుకున్న టైమ్‌లో ఇచ్చిన ఎక్స్ ప్రెషన్లు ఇప్పటికీ తన మైండ్‌లో ఉండిపోయాయన్నాడు. అలాగే భళ్లాల దేవుడి విగ్రహాన్ని పైకి లేపే సమయంలో చేతులు వణికాయంటూ ప్రభాస్ గుర్తు చేసుకున్నాడు. ఇక ప్రభాస్ సభలో తల నరికే సీన్ గురించి కూడా మాట్లాడుకున్నారు. ఆ సీన్ మూడో రోజు ప్రభాస్ తల నరుకుతాడని రానా గుర్తు చేశాడు. అవును అది ఆ సీన్ లో చాలా బాగుంటుంది అన్నాడు రాజమౌళి. అవును అది మాట్లాడుకోవడానికి బాగుంది కానీ అంటూ ప్రభాస్ అన్నాడు. అంతకు మించి ప్రోమోలో చూపించలేదు. ముగ్గురూ ఇందులో సరదాగా మాట్లాడుకున్నారు. ఈ ఇంటర్వ్యూ బ్లాస్ట్ కావడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో సందడి చేశారు. షూటింగ్ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఓ కీలక సన్నివేశం గురించి రాజమౌళి ప్రస్తావించగా.. 'ఇప్పుడు బాగానే ఉంది. కానీ, అప్పుడు..' అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. తాజాగా ప్రోమో విడుదలైంది. పూర్తి వీడియో త్వరలోనే రిలీజ్ కానుంది.

# బాబీ కొల్లి చిరు కాంబినేషన్‌లో మెగా 158



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్టలతో బిజీగా ఉన్నారు. ఆయన లైన్‌లో ఉన్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో ఒకటి దర్శకుడు బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం. చిరు జన్మదినం సందర్భంగా ఈ సినిమాను ప్రకటించడంతో మెగా ఫ్యాన్స్‌లో భారీ ఎగ్జయిట్‌మెంట్ నెలకొంది. 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం మరో సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ 'బ్లడీ బెంచ్‌మార్క్ సెట్ చేసిన బ్లేడ్' అనే ట్యాగ్‌లైన్‌తో మెగా మాస్ హిస్టీరియాను పెంచింది. రక్తంతో తడిసిన చిలుక ఆకారం, గొడ్డలి డిజైన్ చూసి ఇది రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో చిరంజీవితో పాటు మరో స్టార్ హీరో కూడా కీలక పాత్రలో నటించబోతున్నారని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ ఈ సినిమాలో భాగమవుతున్నాడని తమిళ వర్గాలు పేర్కొన్నాయి. ఇది కేవలం గెస్ట్ రోల్ కాదు, ఫుల్ లెంగ్త్ పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని టాక్. చిరు కార్తీ స్క్రీన్ షేర్ చేస్తారన్న ఈ వార్త మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.



## కుందనాల బొమ్మ

# వీడియో సాంగ్ విడుదల

బాబీ కొల్లి ఆధ్వర్యంలో, దర్శకుడు రాజేష్ జైకర్ దర్శకత్వంలో రూపొందిన 'కుందనాల బొమ్మ' వీడియో సాంగ్ ను తాజాగా విడుదల చేశారు. విరాజ్ మరియు సంస్కృతి ప్రధాన పాత్రల్లో నటించారు. ప్రకృతి సౌందర్యాన్ని, మహిళా ఆత్మసౌందర్యాన్ని చెబుతూ ఈ పాటను రూపొందించారు. శేఖర్ మాస్టర్సొం నిరంతగా వ్యవహరించినా ఈ పాటను ఆయన యూట్యూబ్ ఛానెల్ ద్వారా విడుదల చేశారు. విడుదల చేసిన అతి తక్కువ సమయంలోనే వీక్షకుల మన్ననలు పొందుతుంది ఈ సాంగ్. అలాగే సోషల్ మీడియా ట్రెండిరగ్ లో ఉంటూ ఎంతో వైరల్ గా మారింది. సింగర్ఈ దీపు ఈ పాటను ఆలపించారు. మార్క్ ప్రశాంత్ స్వరపరిచారు.

# గర్ల్‌ఫ్రెండ్‌లో గెస్ట్ రోల్‌ను తిరస్కరించిన వంగా

నేషనల్ క్రష్ రశ్మికా మందణ్ణ నటించిన హిందీ మూవీ 'థామా'వంద కోట్ల క్లబ్ లో చేరింది. మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ బ్యానర్ నుండి ఇటీవల కాలంలో వచ్చిన సూపర్ హిట్ చిత్రాల సరసన ఇది చేరకపోయినా... రశ్మిక అభిమానులు మాత్రం ఆమె పోషించిన బేతాళురాలి పాత్ర కొత్తగా ఉందని ఆనందిస్తున్నారు. ఇదిలా ఉంటే... రశ్మిక నటించిన మరో చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' నవంబర్ 7న పాన్ ఇండియా స్థాయిలో జనం ముందుకు రాబోతోంది. దీన్ని అల్లు అరవింద్ సమర్పణలో నిర్మించారు. నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ఓ కీలక పాత్రను చేయమని ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగను అడిగారట. ఈ విషయం గురించి దర్శకుడు రాహుల్ ఇటీవల మాట్లాడుతూ, 'ఈ సినిమాలో అతిథి పాత్రను మించిన ఓ కీలకమైన పాత్ర ఒకటి ఉంది. అది సందీప్ రెడ్డి వంగ చేస్తే కొత్తగా ఉంటుందనిపించింది. ఆయనలో మంచి నటుడు కూడా ఉన్నాడని నా నమ్మకం. అదే ధైర్యంతో ఆయన్ని అప్రోచ్ అయ్యాను. అయితే సందీప్ ఈ ఆఫర్ ను సున్నితంగా తిరస్కరించాడట. అతిథి పాత్రలో సరదాగా ఒకటి రెండు సీన్స్ అంటే ఓకే కానీ... నాలుగైదు సీన్స్ చేయడం కష్టమే' అని చెప్పేశాడట.

